
తెలుగు మాసపత్రిక

# కమలవాణి

# KAMALAVANI

రూ.25/-
పేజీలు : 52
సంపుటి : 27 సంచిక : 6 జూన్ 2026



● కోల్‌కతాలో 12 అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా సాధకులతో కలసి ప్రధాని మోడీ యోగాసనాలు



● భాజపా నాయకుల పోలవరం సందర్శన



● భాజపా రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ వార్షిక ప్రస్థానం



పోలవరం - మోదీ వరం
పోలవరం ప్రాజెక్ట్ సుస్థిరమైన నీటి నిల్వ
పూర్తిస్థాయి నీటిమట్టం
+45.72 మీటర్లు
(+150 అడుగులు)
2.130 TMCum
(75.20 TMCft)
నీటి నిల్వ సామర్థ్యం
నీటి మట్టం
+45.72 మీటర్లు
(+150 అడుగులు)
+50 మీ.
+45.72 మీ
+40 మీ.
+30 మీ.
+20 మీ.
+10 మీ.
0 మీ.
డ్యామ్ బెడ్ లెవెల్
0.00 మీ.
దీర్ఘకాలిక నీటి భద్రత
వ్యవసాయానికి నమ్మకమైన ఆధారం
తాగునీటి అవసరాలకు సుస్థిరమైన వనరు
పర్యావరణ సంరక్షణ
పోలవరం... నేటి నిర్మాణం, రేపటి తరాలకు నిలకడైన భరోసా !
apbjp.org
I BJP4Andhra

తెలుగు మాసపత్రిక

# కమలవాణి

KAMALAVANI

సంపుటి : 27 సంచిక : 6 జూన్ 2026

లోపలి పేజీల్లో


| | |
|---|---|
| జీవన సమతౌల్య కళను యోగా నేర్పిస్తుంది | 4 |
| విశ్వశాంతికి, సమగ్ర ఆరోగ్యానికి దిక్సూచి యోగా | 8 |
| తిరుపతి నుంచి ప్రారంభమైన వీబీ- జీ రామ్ జీ | 12 |
| భాజపా బృందం పోలవరం ప్రాజెక్టు సందర్శన | 16 |
| రైల్వే స్టేషన్లు ప్రారంభం | 20 |
| రాయలసీమకు నవశకం | 22 |
| అన్ని రంగాల్లో అపూర్వ అభివృద్ధి | 26 |
| అభివృద్ధిని అడ్డుకునే కుట్రలను తిప్పికొట్టాలి | 28 |
| రాష్ట్ర పదాధికారుల సమావేశం | 31 |
| ప్రతిగ్రామంలోనూ భాజపాకు మద్దతు పెరగాలి | 32 |
| యువతకు స్ఫూర్తి అల్లూరి సీతారామరాజు | 35 |
| నరేంద్రమోడీ నిరంతర దేశ సేవ | 38 |
| దళిత వర్గాల ఆత్మగౌరవ రక్షణే బీజేపీ ధ్యేయం | 40 |
| భాజపా రాష్ట్ర అధ్యక్షులుగా మాధవ్ వార్షిక ప్రస్థానం | 42 |
| శ్యామ ప్రసాద్ ముఖర్జీ నివాళి | 50 |
| శ్యామాప్రసాద్ ముఖర్జీ జీవితం స్ఫూర్తిదాయకం | 53 |
| క్రీడలలో యువత సృష్టిస్తున్న కొత్త చరిత్ర | 54 |


మీ వార్తలు, సంబంధిత ఫొటోలు, ఫొటోలోని వారి పేర్లు, బాధ్యతలతో సహా మెయిల్‌లో కూడా కమలవాణికి పంపించవచ్చు. మీరు పంపాల్సిన చిరునామా ఈ మెయిల్
Kamalavani 2017@ gmail.com

Published and Printed by NUKALA MADHUKAR on behalf of Bharateeya Janata Party and Printed at Kala Jyoti Process Pvt Ltd, Nidumukkala village, Tadikonda mandal,GUNTUR - 522016. A.P. Editor : VAMARAJU SREE SATYA MURTY Phone: 0866-2441135

Vulluri Gangadhar, Associate Editor,
Ch.Srinivas, Sub Editor

## సంపాదకీయం

## స్ఫూర్తివంతంగా అధ్యక్షుల వార్షిక ప్రస్థానం

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా శ్రీ పి.వి.ఎన్. మాధవ్ గారు బాధ్యతలు స్వీకరించి విజయవంతంగా ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా, ఈ పన్నెండు నెలల ప్రయాణం రాష్ట్ర పార్టీ చరిత్రలో ఒక స్ఫూర్తిదాయక ఘట్టం. 2025 జూలై 1న పగ్గాలు చేపట్టిన నాటి నుండి, ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి 'వికసిత్ భారత్ 2047' దార్శనికతను రాష్ట్రంలో అమలుచేసే దిశగా ఆయన అవిశ్రాంతంగా శ్రమిస్తున్నారు. కేవలం సంస్థాగత వ్యవహారాలకే పరిమితం కాకుండా పార్టీని సామాన్య ప్రజానీకంలోకి బలంగా తీసుకువెళ్లారు.

జాతీయవాదం, సామాజిక న్యాయం, సాంస్కృతిక వైభవం, సమగ్ర అభివృద్ధి అనే నాలుగు మూలస్తంభాలపై ఈ కార్యక్రమాలను ఆయన అద్భుతంగా తీర్చిదిద్దారు. యువతలో దేశభక్తిని రగిలించేందుకు 'అల్లూరి స్ఫూర్తి యాత్ర', 'యూత్ మారథాన్' చేపట్టారు. డాక్టర్ అంబేద్కర్, సంత్ గాడ్గే బాబా, గుర్రం జాషువా వంటి మహనీయుల జయంతులను ఘనంగా నిర్వహించి అణగారిన వర్గాల సాధికారతకు కృషి చేశారు. గిరిజనులు, సంచార జాతుల కోసం 'స్ఫూర్తి', 'సృష్టి', రైతులు మరియు మహిళల కోసం 'సహజ రైతు', 'స్వస్థ నారీ' వంటి వినూత్న కార్యక్రమాలతో ప్రతి వర్గానికి అండగా నిలిచారు. పార్టీ నిర్మాణంలో భాగంగా 'మన ఊరు – మన జెండా', 'సారథ్యం' పేరిట రాష్ట్రవ్యాప్త పర్యటనలు చేశారు. 'జనతా వారధి' ద్వారా నేరుగా ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా నిలిచారు. వందేమాతరం 150 వసంతాల వేడుకలు, అటల్-మోదీ సుపరిపాలన యాత్రల ద్వారా జాతీయ గౌరవాన్ని వాడవాడలా చాటారు. ఏకాత్మ మానవ దర్శనం సిద్ధాంతంతో విలువల ఆధారిత రాజకీయాలకు పెద్దపీట వేశారు. 'ఖాదీ సంతల' ద్వారా ఆత్మనిర్భర్ భారత్‌కు ఊతమివ్వడం, డిజిటల్ యువత కోసం సోషల్ మీడియా సమావేశాలు, సీనియర్ల అనుభవాల కోసం 'జ్యేష్ఠ కార్యకర్తల సమ్మేళనం' ఏర్పాటు చేయడం ఆయన బహుముఖ ప్రతిభకు నిదర్శనం.

ఈ 12 నెలల వ్యవధిలోనే ప్రతి వర్గాన్ని కలుపుకుపోతూ 24 ప్రభావశీల కార్యక్రమాలకు ప్రాణం పోసిన శ్రీ పి.వి.ఎన్. మాధవ్ గారి నాయకత్వం, రాష్ట్రంలో కమల వికాసానికి అత్యంత బలమైన పునాది వేసింది.



12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పశ్చిమబెంగాల్‌లోని కోల్‌కతాలో ఉన్న రెడ్ రోడ్ నుంచి జాతీయ వేడుకలను ప్రారంభించిన ప్రధాని నరేంద్రమోడీ

# జీవన సమతౌల్య కళను యోగా నేర్పిస్తుంది: ప్రధాని నరేంద్రమోడీ

- ★ **యోగా అందరినీ అనుసంధానిస్తుంది... ఐకమత్యంగా ఉంచుతుంది: పీఎం**
- ★ **జీవన విధానంగా యోగా మారినప్పుడు అది మానవాళి ఐక్యతకు పునాది అవుతుంది: పీఎం**
- ★ **శారీరక సామర్థ్యాన్ని పెంచేందుకు, ఉత్సాహంగా ఉండేందుకు యోగా సహకరిస్తుంది: పీఎం**
- ★ **మానసిక ఆరోగ్యం నుంచి శారీరక ఆరోగ్య సాధనకు మార్గాన్ని అందించే యోగా: పీఎం**

అంతర్జాతీయ 12 వ యోగా దినోత్సవం సందర్భంగా కోల్‌కతాలోని రెడ్ రోడ్ వద్ద జాతీయ వేడుకలను ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రారంభించారు. వేలాది యోగా సాధకులతో కలిసి కామన్ యోగా ప్రోటోకాల్ సెషన్‌లో శ్రీ మోదీ పాల్గొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలకు ప్రధానమంత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. ఏడాదిలో పగటి సమయం ఎక్కువగా ఉండే రోజు జూన్ 21 అని శ్రీ మోదీ తెలిపారు. అలాగే ప్రపంచంలోని వివిధ ప్రాంతాల్లో నిర్వహించే అతిపెద్ద సామూహిక వేడుకల్లో ఈ రోజు ఒకటని వివరించారు.

కోల్‌కతాలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి ప్రసంగించారు. ప్రపంచంలోని వివిధ ప్రాంతాల్లో యోగా చేస్తున్న దృశ్యాలు స్ఫూర్తిదాయకంగా ఉన్నాయన్నారు. “హిమాలయాల నుంచి హిందూ మహాసముద్రం వరకు, బెంగాల్, ఈశాన్య రాష్ట్రాల నుంచి పశ్చిమ ప్రాంతంలోని



సౌరాష్ట్ర వరకు.. యోగా స్ఫూర్తితో దేశమంతటా నూతన శక్తి ఆవిష్కృతమవుతోంది. ఆరోగ్యం, సామరస్యం పట్ల ఉన్న ఉమ్మడి నిబద్ధతతో దేశం, ప్రపంచం ఒకదానితో ఒకటి ముడిపడినట్లుగా కనిపిస్తోంది. యోగాకున్న ఐక్యతా శక్తిని ఇది ప్రతిబింబిస్తోంది” అని శ్రీ మోదీ చెప్పారు.

“స్వచ్ఛత సే స్వాగత్” కార్యక్రమం ద్వారా కోల్ కతా ప్రజలు చేపట్టిన ప్రయత్నాలను ప్రధానమంత్రి అభినందించారు. పరిశుభ్రతను కాపాడటంలో అక్కడి పౌరులు ప్రదర్శించిన అంకితభావం, శ్రమించే తత్వం, సామాజిక స్పృహ దేశ ప్రజలందరికీ స్ఫూర్తిని అందిస్తున్నాయని చెప్పారు.

## కోల్‌కతాలో యోగా దినోత్సవం

పశ్చిమబెంగాల్‌కు ఉన్న విశిష్ట ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వం కారణంగా ఇక్కడ నిర్వహిస్తున్న యోగా దినోత్సవం ప్రత్యేకతను సంతరించుకుందని శ్రీ మోదీ చెప్పారు. భగవాన్ రామకృష్ణ పరమహంస జీవించిన, ఆధ్యాత్మిక బోధన చేసిన పవిత్రభూమి బెంగాల్ అని ఆయన గుర్తు చేసుకున్నారు. ఇక్కడి నుంచే స్వామి వివేకానంద భారతదేశ ఆధ్యాత్మిక జ్ఞానాన్ని, యోగా సంప్రదాయాలను ప్రపంచానికి పరిచయం చేశారనీ చెప్పారు. యోగ తత్వశాస్త్రం, సాధనలో పురోగతికి మహర్షి అరబిందో, లాహిరీ మహాశయ ఇక్కడి నుంచే విశేష కృషి చేశారని తెలిపారు. గురుదేవులు రవీంద్రనాథ్ ఠాగూర్ బోధనలను ప్రస్తావిస్తూ ... చుట్టూ ఉన్న ప్రపంచంతో ఏర్పడే అర్థవంతమైన అనుబంధాలతోనే నిజమైన మానవ గుర్తింపు రూపుదిద్దుకుంటుందనీ, ఈ సూత్రమే యోగాలో ముఖ్యమైన అంశమనీ ప్రధానమంత్రి అన్నారు. సమస్త జీవనమే యోగా అన్న మహర్షి అరవిందుల నమ్మకాన్ని కూడా ఆయన ఉటంకించారు. వ్యక్తి జీవితంలో యోగా భాగమైనప్పుడు, అది మానవఐక్యతా పునాదిని బలోపేతం చేస్తుందని తెలియజేశారు. “యోగా శారీరక వ్యాయామం మాత్రమే కాదు. దీనిని నిర్దుష్ట వయసుల వారికే పరిమితం చేయలేం. ఇది మానవ జీవితంలోని ప్రతి దశనూ సుసంపన్నం చేసే చైతన్యానికీ, ప్రాణశక్తికీ, మానసిక ప్రకాశానికీ మూలాధారం” అని శ్రీ మోదీ స్పష్టం చేశారు. ఈ ఏడాది అంతర్జాతీయ యోగా దినోత్సవ





## కోల్‌కతాలో యోగా దినోత్సవం

ఇతివృత్తమైన “ఆరోగ్యవంతమైన ఆయుష్షు కోసం యోగా” గురించి ఆయన వివరించారు. వయసు పెరుగుతున్నప్పటికీ ఆరోగ్యంగా, చురుగ్గా, ఉత్సాహంగా ఉండే ఓ మంచి మార్గాన్ని యోగా అందిస్తుందని ఆయన చెప్పారు.

ఆరోగ్యకరమైన ఆయుర్దాయం అంటే వయసు పైబడుతున్నప్పటికీ మనిషిలో ఉన్న సామర్థ్యాలు తగ్గకుండా చూసుకోవడమేనని ప్రధానమంత్రి తెలియజెప్పారు. జీవితమంతా నిరంతర వృద్ధినీ, స్వీయ మెరుగుదలనూ కొనసాగించేలా యోగా ప్రోత్సహిస్తుందనీ ఆయన తెలియజేశారు. ఇరవై ఏళ్ల వయసులో ఉన్నప్పటికంటే.. నలభై ఏళ్ల వయసులో మరింత దృఢంగా, ముప్పై ఏళ్ల వయసులో ఉన్నదాని కంటే యాభై ఏళ్ల వయసులో మరింత ఉత్సాహంగా, యాభై ఏళ్ల వయసులో ఉన్నదానికంటే డెబ్బై ఏళ్ల వయసులో జీవన శైలి వ్యాధులను తట్టుకొనేలా మరింత దృఢంగా ఉండేందుకు కృషి చేయాలని ఆయన సూచించారు. శారీరక దారుఢ్యాన్ని పెంపొందించడానికీ, శక్తి స్థాయిలను కొనసాగించడానికీ, ఒత్తిడినీ తగ్గించడానికీ, మానసిక శ్రేయస్సును ప్రోత్సహించడానికీ యోగా సాయపడుతుందని ప్రధాని వివరించారు. అదే సమయంలో జీవనశైలి రుగ్మతలను నివారించడంలో కూడా సహకరిస్తుందనీ తెలియజేశారు. “క్రమం తప్పకుండా యోగా సాధన చేయడం ద్వారా తమ శరీరాన్నీ, మెదడునీ నిత్యం అధ్యయనంచేసే వారిగా వ్యక్తులు మారుతారు. స్వీయ అవగాహనే.. స్వీయ నిర్వహణకూ, ఆరోగ్యకరమైన జీవితానికీ మార్గాన్ని అందిస్తుందని ఆయన చెప్పారు” అని శ్రీమోదీ పేర్కొన్నారు.



# కోల్‌కతాలో యోగా దినోత్సవం



"ఆరోగ్యవంతమైన ఆయుష్షు కోసం యోగా" అనే ఇతివృత్తం అన్ని వయసుల వారికీ వర్తిస్తుందని ప్రధానమంత్రి తెలియజేశారు. ఇది ఆరోగ్యం, శ్రేయస్సు, వ్యక్తిగత ఎదుగుదల దిశగా సాగే ప్రయాణంలో జీవితకాలం పాటు మన వెంట ఉండే స్నేహితునిగా యోగాను మారుస్తుందని ఆయన అన్నారు.

ఈ సందర్భంగా భగవద్గీత బోధనల గురించి శ్రీ మోదీ వివరించారు. "సమతుల ఆహారపు అలవాట్లు, సమతౌల్యమైన వినోదమూ, సమతూకంగా ఉండే పనులూ, సమతుల్యత ఉన్న నిద్ర-మెలకువ.. దుఃఖాల నుంచి విముక్తి పొందే మార్గంగా యోగాను మారుస్తాయి" అని చెప్పారు. ఈ సమభావమే యోగాకు అత్యంత ముఖ్యమైన పునాది అనీ, పరిపూర్ణమైన జీవితానికి కూడా అవసరమైనదనీ ప్రధాని అభిప్రాయపడ్డారు. సమతౌల్యంగా ఎలా జీవించాలో యోగా నేర్పిస్తుందన్నారు. మానవులు చేయాల్సిన వాటినీ, చేయకూడని వాటినీ తెలియజేస్తూ.. ఆరోగ్యకరమైన జీవనశైలిని పెంపొందించుకోవడానికి యోగా తోడ్పడుతుందని వివరించారు.

శారీరక వ్యాయామంగా మాత్రమే పరిమితం కాకుండా మానసిక ఆరోగ్యం నుంచి శారీరక ఆరోగ్యం దిశగా నడిచే మార్గాన్ని యోగా అందిస్తుందన్నారు. "యుక్తచేష్టస్య కర్మసు" అనే గీతా వాక్యాన్ని ఉటంకిస్తూ... ఏది సరైనదో, ఏది కాదో గుర్తించే విచక్షణను పెంపొందించుకోవడానికి యోగా సహాయపడుతుందని తెలిపారు. "ఇలాంటి అవగాహన మానసిక ప్రశాంతతకు మూలాధారంగా మారుతుంది. అలాగే ప్రపంచ సామరస్యానికి మార్గాలను సుగమం చేస్తుంది. వ్యక్తిగత జీవనశైలి సాధనగా మాత్రమే పరిమితం కాకుండా.. ప్రపంచానికి మెరుగైన భవిష్యత్తును నిర్మించడానికి అవసరమైనదిగా యోగా మారింది" అని శ్రీ మోదీ అన్నారు.

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఏటా కోట్లాది ప్రజలు యోగా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని శ్రీ మోదీ అన్నారు. అలాగే, యోగాను దైనందిన జీవితంలో భాగంగా మార్చుకోవడానికి ఉమ్మడి నిబద్ధతను పునరుద్ఘాటించే అవకాశాన్ని కూడా ఈ రోజు అందిస్తుందని శ్రీ మోదీ పేర్కొన్నారు. కేవలం ఒక రోజుకో లేదా ఒక కార్యక్రమానికో యోగాను పరిమితం చేయకుండా.. తమ జీవితంలో, తమ కుటుంబంలో, భవిష్యత్తు తరాల జీవితాల్లో యోగాను శాశ్వత భాగంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు.

"యోగా 365" కార్యక్రమంలో సాధించిన పురోగతిని కూడా ప్రధానమంత్రి ప్రస్తావించారు. "దీనిలో భాగంగా నిర్వహించిన 100 రోజుల ఆన్‌లైన్ యోగా కార్యక్రమానికి ప్రజల నుంచి అపూర్వమైన ఆదరణ లభించింది. 130 దేశాల నుంచి మూడు మిలియన్లకు పైగా ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇది ప్రపంచవ్యాప్తంగా యోగాకు పెరుగుతున్న ఆమోదాన్నీ, ప్రజాదరణనూ ప్రతిబింబిస్తోంది" అని శ్రీ మోదీ తెలియజేశారు.

మరింత బలమైన, సుసంపన్నమైన, ఆత్మవిశ్వాసం నిండిన దేశానికి ఆరోగ్యకరమైన సమాజమే పునాది వేస్తుందని శ్రీ మోదీ అన్నారు. అందరి క్షేమాన్ని ఆకాంక్షిస్తూ... "సర్వే భవంతు సుఖినః సర్వే సంతు నిరామయాః" (అందరూ ఆనందంగా ఉండాలి. అందరూ ఆరోగ్యంగా ఉండాలి) ప్రార్థనా వాక్యాన్ని ఉటంకిస్తూ.. ప్రసంగాన్ని ముగించారు.

# విశ్వశాంతికి, సమగ్ర ఆరోగ్యానికి దిక్సూచి యోగా



యోగా...విశ్వ శాంతికి, సమగ్ర ఆరోగ్యానికి భారతీయ దిక్సూచిగా భాజపా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పీవీఎన్ మాధవ్ అభివర్ణించారు. విశాఖలో నిర్వహించిన యోగా దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. క్రీడా ప్రాంగణంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో యోగా గురువులు శ్రీ పైడమ్ నాయుడు ఆధ్వర్యంలో శ్రీ కనకమహాలక్ష్మీ దేవాలయం ప్రాంగణంలోను యోగాసనాలు వేశారు. భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ పరశురామ రాజు, ఆలయ ఈఓ సంపత్ వినాయక్, జీవీఎంసీ స్పోర్ట్స్ డైరెక్టర్ అప్పలరాజు, పార్టీ కార్యకర్తలు, విద్యార్థులతో కలసి యోగసాధన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా అనేది కేవలం కొన్ని శారీరక భంగిమ లకు పరిమితమైనది కాదని, అది మానవ మనుగడకు, విశ్వ శాంతికి ఒక అద్భుతమైన మార్గదర్శిగా పేర్కొన్నారు. ఇంకా ఆయన ఇలా మాట్లాడారు.

### జూన్ 21వ తేదీ ప్రాముఖ్యత - 'సమస్థితి'

జూన్ 21వ తేదీకి భౌగోళికంగా, ప్రకృతి పరంగా ఎంతో విశిష్టత ఉంది. దీనిని ఖగోళ శాస్త్రంలో 'ఈక్వినాక్స్ డే' అని పిలుస్తారు. సాధారణ రోజుల్లో పగలు లేదా రాత్రి సమయాల్లో హెచ్చుతగ్గులు ఉంటాయి. కానీ, ఈ రోజున పగలు, రాత్రి దాదాపు సమానంగా ఉంటాయి. భూమి ఒక సమస్థితిలో ఉండే అరుదైన సందర్భం ఇది. ఈ సమతుల్యతను, ఖగోళ ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకునే జూన్ 21వ తేదీని 'అంతర్జాతీయ యోగా దినోత్సవం'గా జరుపుకోవాలని నిర్ణయించడం జరిగింది.

### యోగా ఆవిర్భావం - ఒక సామూహిక సంకల్పం

భారతీయ సనాతన సంపదైన యోగాను ప్రపంచ వేదికపై నిలబెట్టాలనే సత్సంకల్పంతో, మన ప్రియతమ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారు 2014లో ఐక్యరాజ్యసమితిలో ఒక చారిత్రాత్మక తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. 196 సభ్య దేశాలున్న ఆ అత్యున్నత వేదికపై, ఒక తీర్మానానికి దాదాపు అన్ని దేశాలు వెంటనే మద్దతు తెలిపి సంతకాలు చేయడం అత్యంత అరుదైన విషయం. ప్రపంచమంతా యోగాను స్వాగతించింది. ఫలితంగా, 2015 నుండి ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని



మనం అత్యంత ఘనంగా జరుపుకుంటున్నాం. ప్రపంచమంతా యోగమ యం కావాలి, సృష్టిలోని చైతన్యమంతా సర్వత్రా ప్రసరించాలి అన్నదే దీని ముఖ్య ఉద్దేశం. అంద రూ ఒకే సమయంలో ఆసనాలు వేసి, ఓంకారం జపిస్తూ సామూహిక సంకల్పం తీసుకుంటే ఉత్ప న్నమయ్యే సానుకూల శక్తి అపారమైనది.

### ప్రకృతి విపత్తులు - కర్మ సిద్ధాంతం అనుసంధానం

సృష్టిలో ప్రతి అణువూ ఒకదానితో మరొకటి సూక్ష్మంగా అనుసంధానమై ఉంటుంది. ప్రపంచంలో ఒకచోట ఏదైనా వినాశనం జరిగితే, దాని ప్రభావం కేవలం ఆ ప్రాంతానికే పరిమితం కాదు. ఉదాహరణకు, ఆర్కిటిక్ ప్రాంతంలో మంచు కరిగితే, ఆఫ్రికా దేశాల్లో వరదలు, సునామీలు వచ్చే ప్రమాదం ఉంటుంది. రెండవ ప్రపంచ యుద్ధంలో అమెరికా... హిరోషిమా, నాగసాకిలపై అణుబాంబులు వేసినప్పుడు, ఆ రేడియో ధార్మికత ప్రభావం కేవలం 100 కిలోమీటర్లకే పరిమితం కాలేదు. కాలక్రమేణా వేల కిలోమీటర్ల దూరంలో ఉన్న అలాస్కా ప్రాంతంలోని జీవజాలం, పక్షులు, చెట్లపై కూడా ఆ దుష్ప్రభావం పడి అంగవైకల్యం సంభవించింది. మనం ఒకచోట ప్రకృతికి హాని చేస్తే, దాని పరిణామం మరో చోట తప్పక కనిపిస్తుంది. ఇదే మన సనాతన ధర్మం చెప్పిన 'కర్మ సిద్ధాంతం'. ప్రకృతిపై ఆధిపత్యం చెలాయించాలని చూస్తే అది వినాశనానికే దారితీస్తుంది.




## ఆరోగ్యానికి దిక్సూచి

### చైనాలో 'స్మాష్ ద స్పారో' - ఒక చారిత్రక గుణపాఠం

ప్రకృతిలో మానవుని జోక్యం మితిమీరితే జరిగే నష్టానికి చైనా చరిత్ర ఒక ప్రత్యక్ష ఉదాహరణ. చైనాలో మావో జెడాంగ్ అధికారంలోకి వచ్చిన తర్వాత, కీటకాలు, పిచ్చుకలు తమ ఆహారాన్ని, పంటలను నాశనం చేస్తున్నాయని భావించాడు. వాటిని అంతం చేయడానికి 'ఫైవ్ పెస్ట్ ఇరాడికేషన్ ప్రోగ్రాం' ప్రారంభించి, ముఖ్యంగా 'స్మాష్ ద స్పారో' పేరుతో 8 ఏళ్ల పాటు పెద్ద ఉద్యమం చేశాడు. ప్రజలందరూ విద్యార్థులు, ఉద్యోగులు అనే తేడా లేకుండా కరెంటు వైర్లు, బ్యాట్లు ఉపయోగించి పిచ్చుకలను మూకుమ్మడిగా చంపేశారు. దీని పర్యవసానంగా చైనాలో 12 సంవత్సరాల పాటు తీవ్రమైన కరువు ఏర్పడింది. పంటలను నాశనం చేసే హానికరమైన కీటకాలను తినే పిచ్చుకలు లేకపోవడంతో, ఆ కీటకాలు విపరీతంగా పెరిగి వ్యవసాయాన్ని పూర్తిగా నాశనం చేశాయి. ఈ అవగాహనా లోపం వల్ల ఏర్పడిన ఆహార కొరతతో సుమారు 8 కోట్ల మంది ప్రాణాలు కోల్పోయారు. ఒక చిన్న సీతాకోకచిలుకను అంతం చేసినా, జీవవైవిధ్యంలో సమతుల్యత దెబ్బతిని భవిష్యత్తు ప్రశ్నార్థకమవుతుంది.



### అష్టాంగ యోగాలు - మనస్సును అదుపులో ఉంచుకోవడం

ప్రపంచంలోని 84 లక్షల జీవరాశులలో ప్రతిదీ తన కర్తవ్యాన్ని అత్యంత క్రమశిక్షణతో నిర్వర్తిస్తుంది. చీమలు, పాములు, దోమలు అన్నీ సృష్టి ధర్మాన్ని పాటిస్తాయి. కానీ, గందరగోళంలో జీవించే ఏకైక జీవి మానవుడు మాత్రమే. తన అహంకారాన్ని విడనాడి, ఈ విశాల ప్రకృతిలో తానొక నీటిబొట్టు లాంటి వాడినని మనిషి గ్రహించాలి. ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీలో చెప్పినట్లు,

"మనస్సు ఒకఅందమైన సేవకుడు, కానీ అత్యం త ప్రమాదకరమైన యజమాని". బుద్ధిని అదుపులో పెట్టుకోవడానికి పతంజలి మహర్షి 'అష్టాంగ యోగ'ను అందించారు. అందులోని 8 అంగాలు:

యమ, నియమ (క్రమశిక్షణ, నిత్య నియమాలు), ఆసన (శారీరక భంగిమలు), ప్రాణాయామ (శ్వాస మీద ధ్యాస), ప్రత్యాహార (ఇంద్రియ నిగ్రహం), ధారణ, ధ్యాన, సమాధి (ఏకాగ్రత, ఆత్మదర్శనం), ఉదయం నిద్రలేచినప్పటి నుండి రాత్రి పడుకునే వరకు ప్రతి పని పట్ల ఏకాగ్రత కలిగి ఉండటమే నిజమైన యోగ.



## అద్వైత సిద్ధాంతం - భారతీయ తత్వం

శంకర భగవత్పాదులు బోధించిన అద్వైత సిద్ధాంతం సారాంశం ఒక్కటే: "నువ్వు, నేను వేరు కాదు, మనందరం ఒకటే."

'భారత్' అనే పదంలో 'భా' అంటే జ్ఞానం లేదా ప్రకాశం, 'రతి' అంటే అనురక్తి. జ్ఞానం పట్ల అనురక్తి కలిగిన సమాజమే భారత్. అలాగే 'హిందూ' అనేది మతం కాదు, ఒక జీవన విధానం. 'హిం' అంటే చీకటి, 'దు' అంటే పార ద్రోలేది. అజ్ఞానం అనే చీకటిని దూరం చేసే ఆలోచనా సమూహమే హిందుత్వం.

విశ్వశాంతికి మన ధర్మం ఐదు నియమాలను

# ఆరోగ్యానికి దిక్సూచి

బోధించింది:

అహింస: ఎవరినీ హింసించకూడదు (అహింసో పరమో ధర్మః).

శాంతి: మనస్సులో, లోకంలో ప్రశాంతతను కోరుకోవడం.

శౌచం: అంతర్గత, బాహ్య శుభ్రతను పాటించడం.

ఆస్తేయం: ఆలోచనల్లో పవిత్రతను కాపాడుకోవడం.

మనో నిగ్రహం: మనస్సును ఎల్లప్పుడూ అదుపులో ఉంచుకోవడం.

భారతదేశం ప్రపంచానికి ఇచ్చిన రెండు గొప్ప బహుమతులు సున్నా (0), అనంతం. బాహ్య ప్రపంచంలో, ప్రకృతి ముందు నీ స్థానం 'సున్నా' అనే వినయం ఉండాలి. అదే సమయంలో, మనస్సులో "నేను దేన్నైనా సాధించగలను" అనే 'అనంతమైన' ఆత్మవిశ్వాసం ఉండాలి. ఈ రెంటి నీ సమన్వయం చేసుకున్న వ్యక్తిని ప్రపంచంలో ఎవరూ ఓడించలేరు. అటువంటి గొప్ప ఆలోచనలను పెంపొందించే యోగాభ్యాసాన్ని నిత్య జీవితంలో భాగం చేసుకుందాం.

❖❖❖





యోగాంధ్ర









# తిరుపతి నుంచి ప్రారంభమైన వీబీ- జీ రామ్ జీ



కేంద్ర మంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ "నమః వెంకటేశాయః", "గోవిందా, గోవిందా" నినాదాలతో ప్రారంభిస్తూ.. ఈ పవిత్ర భూమి నుంచి వికసిత్ భారత్ జీ-రామ్ జీ పథకాన్ని అమలు కావడం పేదలు, కార్మికులపై భగవంతుడి ఆశీస్సుల అందినట్లే అన్నారు. దేశంలో ఏ పేద కూలీ కూడా పనిలేకుండా ఉండకూడదని, ప్రతి చేతికిపని, ప్రతి వ్యక్తికి ఆహారం లభించాలని ఆయన ప్రార్థించారు. ఈ సంకల్పాన్ని క్షేత్రస్థాయిలో సాకారం చేస్తున్నందుకు ప్రధాని శ్రీ నరేంద్ర మోదీకి, చౌహాన్ ధన్యవాదాలు తెలిపారు.

### ఎంజీ-నరేగా కు మించి వీబీ జీ-రామ్ జీ..

యూపీఏ ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన ఎంఎన్ఆర్ఈజీఏ కేవలం 100 రోజుల ఉపాధికి మాత్రమే హామీ ఇచ్చిందని.. నేడు 'వికసిత్ భారత్-జీ రామ్ జీ' పథకం 125 రోజుల పనికి హామీ ఇస్తుందని తెలిపారు. ఇది కేవలం పనిదినాల పెరుగుదల మాత్రమే కాదని, ఆలోచనా విధానంలో మార్పు అని, ఎవరూ పనిలేకుండా మిగిలిపోకూడదనేదే లక్ష్యమని అన్నారు. ఈ కొత్త పథకం అమలులోకి వచ్చిన మొదటి రోజే దేశవ్యాప్తంగా లక్షలాది మంది కార్మికులు పని పొందారని, ఎంఎన్ఆర్ఈజీఏ కు మరింత మెరుగైన రీతిలో 'వికసిత్ భారత్-జీ రామ్ జీ'గా అమలు చేస్తున్నామని ఆయన ప్రకటించారు.

### రూ.1.51 లక్షల కోట్ల కేటాయింపు

కేంద్ర మంత్రి శ్రీ చౌహాన్, ఈ పథక ఆర్థిక అంశాలను వివరిస్తూ.. వికసిత్ భారత్-జీ రామ్ జీ పథకంలో మొదటి సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వ వాటా రూ.95,000 కోట్లకు పైగా ఉంటుందని, రాష్ట్రాల 40% వాటాతో కలిపి వార్షిక వ్యయం సుమారు రూ.1.51 లక్షల కోట్లకు చేరుకుంటుందని తెలిపారు. రాబోయే ఐదేళ్లలో ఈ పథకం కింద మొత్తం రూ.7.5 లక్షల కోట్ల వ్యయాన్ని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఈ నిధులు దేశవ్యాప్తంగా 2.86 లక్షల పంచాయతీలకు చేరుతుంది, దీని ద్వారా ఒక్కో పంచాయతీకి ఏడాదికి సగటున రూ.2 కోట్లకు పైగా లభిస్తుందని, ఇది గ్రామాలలో ఉపాధిని పెంచడంతో పాటు శాశ్వత ఆస్తులను సృష్టిస్తుందని అన్నారు.

### ఉద్యోగానికి చట్టపరమైన హామీ

వికసిత్ భారత్-జీ రామ్ జీ పథకం కూలీల హక్కులకు చట్టబద్ధతను కల్పిస్తుందని కేంద్ర మంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ పేర్కొన్నారు. పని కోరిన ఏ కార్మికుడికైనా 15 రోజుల్లోగా ఉపాధి కల్పించడం తప్పనిసరి. నిర్దేశించిన సమయంలోగా పని కల్పించని పక్షంలో, ఆ కార్మికుడికి నిరుద్యోగ భృతి చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. కార్మికుల కష్టాన్ని ఇకపై ఎవరూ దోపిడీ చేయలేరని, దీర్ఘకాలంగా ఉన్న వేతనాల ఆలస్య సమస్యను పరిష్కరించేందుకు, ఈ పథకం కింద కార్మికులకు ఆలస్యమైన వేతనాలను వడ్డీతో సహా చెల్లిస్తారని వెల్లడించా



రు. దీనివల్ల కార్మికులు తమ శ్రమకు పూర్తి విలువ పొందుతారని, పేదల సేవే దైవారాధనగా భావించే 'మోదీ మంత్రం' క్షేత్రస్థాయిలో ప్రతిబింబిస్తుందని ఆయన తెలిపారు.

### వ్యవస్థ బలోపేతం

ఈ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు పరిపాలనా వ్యయాన్ని 6 శాతం నుంచి 9 శాతానికి పెంచినట్లు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. దీని కింద, గ్రామ ఉపాధి సహాయకులు, మేట్లు, ఇతర క్షేత్రస్థాయి సిబ్బంది జీతభత్యాల కోసం రూ.13, 000 కోట్లకు పైగా కేటాయించినట్లు తెలిపారు. గ్రామాల్లో కూలీలను, అభివృద్ధి పనులను పర్య వేక్షించే సిబ్బందికి సమయానికి పూర్తి వేతనం అందడం ఎంతో ముఖ్యమన్నారు. అప్పుడే వారు తప్పుదోవ పట్టకుండా ఉంటారని, వ్యవస్థ బలంగా ఉంటుందని అన్నారు. ఈ విధంగా.. ఈ పథకం కార్మికులను, పరిపాలనా వ్యవస్థను బలోపేతం చేస్తుందని పేర్కొన్నారు.

### నిర్ణయం గ్రామానిదే

ఏ గ్రామంలో ఏ పని చేయాలో ఢిల్లీ నుంచో, అమ రావతి నుంచో నిర్ణయించరని శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ స్పష్టం చేశారు. పనులను నిర్ణయించే అధి కారం గ్రామ పంచాయతీ, గ్రామ సభకే ఉంటుంద న్నారు. అంగన్‌వాడీ నిర్మించాలా, పాఠశాల, ఆసు



పత్రి, రోడ్డు, వ్యవసాయ రహదారి, రైతు ఉత్పత్తిదా రుల కార్యాలయం కోసం నిర్మాణం, చెరువు, జాక్ డ్యామ్, ఆనకట్ట లేదా ప్రకృతి వైపరీత్యాల నుంచి రక్షించే గోడ వంటివి నిర్మించుకోవాలా? వద్దా? అనేది గ్రామస్థులే స్వయంగా నిర్ణయించుకుం టారని అన్నారు. ఈ నిర్ణయాలన్నీ గ్రామంలోనే కొలువుదీరిన గ్రామసభ ద్వారా తీసుకుంటారని, గ్రామ నిర్ణయం గ్రామంలోనే తీసుకుంటారని, ఇదే జీ-రామ్ జీ యోజన ఆత్మ అని అన్నారు.

### ఆంధ్రప్రదేశ్‌కు రూ.7,707 కోట్ల ప్రత్యేక కేటాయింపు



ప్రగతిని వేగవంతం చేసేందుకు, రాష్ట్రాలు తమ పంచాయతీలను ఏ, బి, సి కేటగిరీలుగా విభజిం చి, అభివృద్ధిలో వెనుకబడిన వాటికి మరింత నిధులు కేటాయించాలని కేంద్ర మంత్రి శ్రీ చౌహాన్ సూచించారు. దీనివల్ల అంతర్గత, వెనుకబడిన ప్రాంతాల్లోని గ్రామాల్లో అభివృద్ధి వేగవంతమ వుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ విషయానికి వస్తే, వికసిత్ భారత్-జీ రామ్ జీ యోజన కింద కేవలం తొమ్మిది నెలల్లోనే కేంద్రం రూ.7,707 కోట్ల ప్రత్యే క గ్రాంటును అందిస్తోందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ వాటాతో కలిపి ఈ ప్యాకేజీ ఆంధ్రప్రదే శ్‌ను దేశంలోనే అగ్రగామి రాష్ట్రాల సరసన నిలుపు తుందని, గ్రామాల్లో ఉపాధి, అభివృద్ధికి గణనీయ మైన ప్రోత్సాహాన్ని అందిస్తుందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణాభివృద్ధికి ఒక ఆదర్శంగా నిలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

### కొత్త వేతన ధరలు

ఏ రాష్ట్రంలోనూ ఇకపై వేతనాలు రూ.300 కంటే తక్కువ ఉండవని శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఈ రేటును రూ.31 2 నుంచి రూ.315 మధ్య నిర్ణయించారు, తద్వారా కూలీలు తమ శ్రమకు పూర్తి విలువను పొందుతా రని తెలిపారు.

# గ్రామాలు, గ్రామీణ జీవన ప్రమాణాల్లో విప్లవాత్మక మార్పులు : చంద్రబాబు



ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు మాట్లాడు తూ.. వికాసిత్ భారత్–జీ రామ్ జీ యోజన గ్రామాలలో, గ్రామీణ జీవన ప్రమాణాలలో పరివర్తన తీసుకువచ్చే కార్యక్రమమని అభివర్ణించారు. గతంలో రాయలసీమ నుంచి ప్రారంభమైన ఎంఎన్ఆర్ఈజీఏ దేశానికి ఒక నమూనాని ఇచ్చిందని, ఇప్పుడు అదే ప్రాతిపదికన, మరింత శక్తివంతమైన రూపంలో వీబీ–జీ రామ్ జీ యోజనను ప్రారంభించామని, ఇది స్వర్ణాంధ్రప్రదేశ్, అభివృద్ధి చెందిన భారత్ దిశగా ఒక పెద్ద ముందడుగని అన్నారు. 125 రోజుల ఉపాధి హామీతో పాటు, వ్యవసాయ రోడ్లు, చెరువులు, డ్రైనేజీ వంటి పనులు, భూమిలేని కార్మికులకు సామాజిక భద్రత కల్పించడం ద్వారా గ్రామీణ జీవన ప్రమాణాలు నేరుగా మెరుగుపడతాయని అన్నారు.

**డిజిటల్ పర్యవేక్షణ మోసాలను అడ్డుకట్ట ,**

ఈ కొత్త పథకంలో డిజిటల్ మాస్టర్ రోల్, ఆధార్ ఆధారిత చెల్లింపులు, రియల్ టైమ్ పర్యవేక్షణ, జియో–ట్యాగింగ్ వంటి సాంకేతిక పరిజ్ఞానంతో పనులను పర్యవేక్షిస్తుందని శ్రీ చంద్రబాబు నాయుడు అన్నారు. దీనివల్ల, పని చేయకుండా కాగితాల మీద లెక్కలు చూపించే పాత పద్ధతికి స్వస్తి కలుగుతుందని, నిధులు సరైన చోట ఖర్చు అవుతుందని తెలిపారు. ఇటీవలి సంవత్సరాలలో శ్రీ పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రంలో జరిగిన గ్రామ సభలు, సీసీ రోడ్లు, గోశాలలు, నీటి ట్యాంకులు, పంపు పాండ్ లు, గిరిజన ప్రాంతాల్లో నిర్మించిన రహదారులను ప్రస్తావిస్తూ, ఈ అనుభవాల ఆధారంగా వీబీ–జీ రామ్ జీ పథకాన్ని సాధ్యమైనంత ఉత్తమంగా అమలు చేయడం ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు.

**ఉద్యానవన కేంద్రం కోసం భారీ పెట్టుబడి**

రాయలసీమ ప్రాంతాన్ని ఉద్యానవన కేంద్రంగా తీర్చిదిద్దాలన్న తన దార్శనికతను ముఖ్యమంత్రి పంచుకున్నారు. నీటిపారుదల ప్రాజెక్టులు, రోడ్డు అనుసంధానం, గిడ్డంగులు, మౌలిక సదుపాయాల ద్వారా దేశంలో పండ్లు, ఉద్యానవన పంటలకు రాయలసీమను ఒక ప్రధాన కేంద్రంగా మార్చేందుకు, పూర్వోదయ కార్యక్రమం కింద సుమారు రూ.40,000 కోట్ల ప్రభుత్వ పెట్టుబడులు, సుమారు రూ.60,000 కోట్ల ప్రైవేట్ పెట్టుబడిని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ దార్శనికతను స్వర్ణాంధ్రప్రదేశ్ దిశగా ఒక నిర్ణయాత్మక అడుగుగా అభివర్ణిస్తూ, గ్రామీణ ఉపాధి, ఉద్యానవనం, పారిశ్రామిక పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు అన్నీ కలిసి ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో దోహదపడతాయని వెల్లడించారు.

అమరావతి, పోలవరం పరిశ్రమల పెట్టుబడులతో స్వర్ణాంధ్రప్రదేశ్

అమరావతిని దేవతల రాజధానిగా అభివర్ణిస్తూ, కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాజధాని ప్రాజెక్ట్, పోలవరం, విశాఖపట్నం స్టీల్ ప్లాంట్, డేటా సెంటర్, ఫైటర్ జెట్ ప్రాజెక్ట్ వంటి ప్రాజెక్టుల ద్వారా ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ ఇమేజ్ మళ్లీ ఉన్నత స్థాయికి తీసుకెళ్లినట్లు ముఖ్యమంత్రి చెప్పారు. సరైన నాయకుడు, సరైన ప్రదేశం, సరైన సమయం ఇదే. నరేంద్ర మోదీ నాయకత్వంలో 2047 నాటికి భారతదేశాన్ని నంబర్‌వన్ దేశంగా తీర్చిదిద్దాలనే దార్శనికతతో స్వర్ణాంధ్రప్రదేశ్ దిశగా పనులు వేగంగా పురోగమిస్తున్నాయని అన్నారు.

**ప్రధానమంత్రి ఆవాస్ యోజన, గ్రామీణ రహదారుల శాఖకు భారీగా నిధులు**

కేంద్ర మంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన–గ్రామీణ్, ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన– కింద ఆంధ్రప్రదేశ్‌లోని పేద కుటుంబాలు, గ్రామాలకు భారీ ప్రోత్సాహకాలను ప్రకటించారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద ఆంధ్రప్రదేశ్‌కు 74,212 కొత్త పక్కా ఇళ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. దీంతో అర్హులైన ప్రతీ పేద కుటుంబం మంచి గృహవసతిని పొందుతారని అన్నారు. ఇంకా పక్కా రోడ్ల సౌకర్యం లేని గ్రామాల ఆందోళనలను కూడా ఆయన ప్రస్తావించారు. అటువంటి ప్రాంతాలలో 146 కొత్త రోడ్లు, 19 వంతెనల నిర్మాణానికి

మొత్తం రూ.422 కోట్లకు పైగా నిధులు మంజూరు చేసినట్లు కేంద్ర మంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. వేదికపై నుంచి ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రికి ఈ ఆమోద పత్రాలను అందజేస్తూ, గ్రామాలు అభివృద్ధి చెందేకొద్దీ భారతదేశం మారుతుందని, ఆంధ్రప్రదేశ్ సమగ్ర గ్రామీణాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎటువంటి లోటు రానివ్వదని శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ హామీ ఇచ్చారు.

**తోతాపురి మామిడి రైతులకు ఉపశమనం**

ఆంధ్రప్రదేశ్‌లోని తోతాపురి మామిడి రైతుల సమస్యలను ప్రస్తావిస్తూ.. మామిడి ధరలు పడిపోవడం వల్ల రైతులు భారీ నష్టాలను ఎదుర్కొంటున్నారని, అందువల్ల రైతులకు సరసమైన ధర

# కేంద్రం మద్దతుతో ఆంధ్రప్రదేశ్ బలోపేతం

ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ, "శివరాజ్ జీ, మీ 49 ఏళ్ల ప్రజా జీవితం ప్రజా సేవకు, రైతుల పట్ల, గ్రామీణ భారతదేశం పట్ల మీకున్న అంకితభావానికి ప్రతీక. మీరు ఆరు సార్లు పార్లమెంట్ సభ్యునిగా, నాలుగుసార్లు మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రిగా దేశానికి సేవ చేసి స్ఫూర్తిదాయకమైన ఆదర్శాన్ని నెలకొల్పారు. ఎమర్జెన్సీ సమయంలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడానికి మీరు చేసిన పోరాటం, మీరు జైలుపాలవడం మా అందరికీ స్ఫూర్తిదాయకం. మీ మార్గదర్శకత్వం, ప్రధానమంత్రి నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణాభివృద్ధికి రూ.12,845 కోట్ల మంజూరైంది. మీ సహకారంతో రాష్ట్రంలో పంచాయతీ రాజ్ వ్యవస్థ బలోపేతం కాగా, గిరిజన ప్రాంతాల్లో మొక్కల పెంపకంతో సహా అనేక ముఖ్యమైన అభివృద్ధి ప్రాజెక్టులు పురోగమించాయి. ఆర్జీఎస్ఏ జాతీయ ర్యాంకింగ్స్‌లో ఆంధ్రప్రదేశ్ 24వ స్థానం నుంచి మొదటి స్థానానికి చేరుకుంది" అని అన్నారు. వీబీ-జీ రామ్ జీ జాతీయ ప్రారంభోత్సవానికి ఆంధ్రప్రదేశ్‌ను ఎంచుకోవడం ద్వారా, రాష్ట్రంలోని ప్రతి పౌరుడి గౌరవాన్ని పెంచారని అన్నారు.



లభించేలా, కూలీలకు మంచి వేతనాలు అందేలా కేంద్ర ప్రభుత్వం మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ కింద తోతాపురి మామిడిని పెద్ద మొత్తంలో కొనుగోలు చేయాలని నిర్ణయించిందని తెలిపారు. దీనితో పాటు, మామిడి తోటల ఉత్పాదకతను పెంచడానికి, మార్కెట్లో మెరుగైన రకాలను అందుబాటులోకి తీసుకురావడానికి, ఐసీఏఆర్ శాస్త్రవేత్తల బృందం రాష్ట్ర ప్రభుత్వ బృందంతో కలిసి గ్రాఫ్టింగ్, రకాల మార్పిడి పద్ధతులపై పనిచేస్తుందని ఆయన తెలియజేశారు.

**పర్యావరణాన్ని పరిరక్షించడానికి ప్రతిజ్ఞ**

పర్యావరణాన్ని పరిరక్షించడానికి ప్రతిజ్ఞ చేయాలని ప్రజలకు శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ పిలుపునిచ్చారు. తాను స్వయంగా ప్రతిరోజూ చెట్లు నాటుతానని, ప్రజలు కూడా తమ పుట్టినరోజున కనీసం ఒక చెట్టునైనా నాటాలని కోరారు. అభివృద్ధి చెందిన గ్రామం, అభివృద్ధి చెందిన ఆంధ్రప్రదేశ్, అభివృద్ధి చెందిన భారతదేశం కోసం వేదికపై నుంచి ప్రజల చేత సామూహిక ప్రతిజ్ఞ చేయించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్ పెమ్మసాని మాట్లాడుతూ.. వీబీ జీ-రామ్ జీ యోజన కింద పనిదినాలను 100 నుంచి 125కు పెంచడమే కాకుండా, పని లభించని పక్షంలో నిరుద్యోగ భృతికి కూడా నిబంధన ఉందని అన్నారు. దీనివల్ల ప్రతి కార్మికుడికి పని లభిస్తుందని ఆయన తెలిపారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి కమలేష్ పాశ్వాన్ మాట్లాడుతూ, వీబీజీ రామ్ జీ యోజన అభివృద్ధి చెందిన భారతదేశానికి పునాది అవుతుందని అన్నారు. ఈ పథకం కింద 300కు పైగా రకాల పనులు ఉంటాయని, ఇవి గ్రామీణ భారతదేశాన్ని సాధికారత కల్పించి, సుసంపన్నం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి రోహిత్ కన్సల్, సంయుక్త కార్యదర్శి రోహిణి ఆర్. భజిభకరే కూడా పాల్గొన్నారు.

కార్యక్రమం ప్రారంభంలో, ముఖ్యమంత్రి శ్రీ నాయుడు కేంద్ర మంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ ఫామ్ పాండ్ కార్యాచరణ స్థలానికి చేరుకుని పూజ, శంకుస్థాపన చేసి, మొక్కలు నాటారు. అనంతరం "మ్యాజిక్ డ్రెయిన్" ప్రదర్శనను వీక్షించి, ఆంధ్రప్రదేశ్ సాధించిన విజయాలు, చేపట్టిన కార్యక్రమాల ప్రదర్శనను సందర్శించారు.



# భాజపా బృందం పోలవరం ప్రాజెక్టు సందర్శన



## రాజమండ్రి నుంచి పోలవరం ప్రాజెక్టు వరకు బిజెపి అగ్రనేతల భారీ ర్యాలీ

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ఆధ్వర్యంలో బిజెపి అగ్ర నేతలు పోలవరం యాత్రను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టారు. రాజమండ్రిలోని ఎంపీ పురందేశ్వరి ఇంటి నుంచి అల్పాహారం స్వీకరించిన అనంతరం ఈ యాత్ర ప్రారంభమైంది. ఇందులో పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు, వేలాది మంది కార్యకర్తలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. 'పోలవరం మోడీ వరం' అనే నినాదంతో భారీ ర్యాలీగా తరలివెళ్లిన ఈ బృందం ఆనకట్ట నిర్మాణ పనుల్ని ఆసాంతం క్షేత్రస్థాయిలో పరిశీలించింది. ప్రాజెక్టు పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటన సందర్భంగా మాధవ్, కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, మంత్రి సత్యకుమార్ యాదవ్, సోమువీర్రాజు కీలక ప్రసంగాలు చేశారు.

### కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ ప్రసంగం :

కేంద్రమంత్రి శ్రీభూపతిరాజు శ్రీనివాసవర్మ మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టును నేరుగా సందర్శించడం తనకెంతో అత్యంత సంతృప్తిని ఇచ్చిందని ఉద్ఘాటించారు. ఈ బృహత్తర ప్రాజెక్టుతో భారతీయ జనతా పార్టీకి విడదీయరాని ఎంతో సుదీర్ఘమైన అనుబంధం ఉందనే వాస్తవాన్ని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. దశాబ్దాలుగా నలుగుతున్న ఈ ప్రాజెక్టు విషయంలో కేంద్ర ప్రభుత్వం కేవలం మాటలకే పరిమితం కాలేదన్నారు. అడిగిన వెంటనే పెద్ద ఎత్తున వేల కోట్ల నిధులు అందిస్తూ పోలవరాన్ని శరవేగంగా పూర్తి చేయాలని నిరంతరం విశేషంగా కృషి చేస్తోందని ఆయన వివరించారు. ఈ కలను సాకారం చేయడంపై దేశ ప్రధాని నరేంద్ర మోడీకి, భారతీయ జనతా పార్టీకి ఎంతో ప్రగాఢమైన చిత్తశుద్ధి ఉందనే విషయాన్ని ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. కేవలం నీటిపారుదల ప్రాజెక్టుగానే కాకుండా పోలవరం పరిసర ప్రాంతాల్లో పర్యాటక రంగాన్ని అద్భుతంగా అభివృద్ధి చేసేందుకు కేంద్రం తరపున అన్ని విధాలా ప్రయత్నిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రాజెక్టు చుట్టుపక్కల ఆహ్లాదకరమైన ప్రకృతి సౌందర్యం ఉందని, దాన్ని పర్యాటకులకు అనువుగా మారుస్తామని తెలిపారు. ఈ ప్రాజెక్టు పనులు పూర్తి అయితే కేవలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మాత్రమే కాకుండా ఇరుగుపొరుగున ఉన్న ఇతర రాష్ట్రాలకు కూడా ఎంతో లబ్ధి చేకూరుతుందని ఆయన విశ్లేషించారు. రాజమహేంద్రవరం వాజ్ పేయి కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం భారీ ర్యాలీగా బయలుదేరి ప్రాజెక్టు వద్దకు చేరుకున్నామని ఆయన తెలిపారు. ఈ యాత్రలో అడుగడుగునా బిజెపి శ్రేణులు ఎంతో ఉత్సాహంగా పాల్గొనడం తనకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని చెప్పారు. రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, రాజమహేంద్రవరం ఎంపి దగ్గుబాటి పురందేశ్వరి, బిజెపి శాసనమండలి పక్ష నేత సోమువీర్రాజు తదితర ముఖ్య నాయకులు అందరితో కలిసి పనులు పరిశీలించడం ఒక గొప్ప అనుభూతిగా



ఆయన అభివర్ణించారు. ఏళ్లుగా సాగుతున్న ఈ నిర్మాణంలో ఇప్పుడు మళ్ళీ వేగం పుంజుకుందని ఆయన అన్నారు. అన్ని అడ్డంకులను అధిగమించి ఎట్టి పరిస్థితుల్లోనూ రైతుల కలలను సాకారం చేసే దిశగా నరేంద్ర మోడీ సర్కారు పారదర్శకంగా పనిచేస్తోంది. రాబోయే కాలంలో ఈ ప్రాజెక్టు ద్వారా లక్షలాది ఎకరాలకు సాగునీరు అందుబాటులోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తంచేశారు. కేంద్ర ప్రభుత్వం అడుగడుగునా అండగా నిలుస్తూ నిధుల కొరత ఏమాత్రం లేకుండా చూసుకుంటోందని రైతాంగానికి ఆయన పూర్తిస్థాయిలో భరోసా ఇచ్చారు.




## బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ప్రసంగం:

ఈ పర్యటన సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపివిఎన్ మాధవ్ మాట్లాడుతూ... పోలవరం ప్రాజెక్టుతో బిజెపికి ఎంతో భావోద్వేగ బంధం ముడిపడి ఉందన్నారు. జనసంఘ్ కాలం నుంచి పోలవరం సాధనే లక్ష్యంగా పార్టీ ఎలుగెత్తి పోరాడిందని గుర్తుచేశారు. 1967లో తన తండ్రి కూడా పోలవరం కోసం సుదీర్ఘ పాదయాత్ర చేశారని ఆయన తెలిపారు. 2014 విభజన చట్టంలో ముంపు మండలాలను ఏపీలో కలుపుతూ ప్రత్యేక ఆర్డినెన్స్ తెచ్చి నరేంద్ర మోడీ ప్రభుత్వం పోలవరానికి ప్రాణం పోసిందని కొనియాడారు. గత వైసిపి ప్రభుత్వంలో కనీస అవగాహన లేని మంత్రుల కారణంగా ప్రాజెక్టు నిర్మాణం తీవ్ర జాప్యం జరిగిందని ఆయన విమర్శించారు. అంబటి రాంబాబు, అనిల్ కుమార్ యాదవ్ లాంటి వారు ఈ ప్రాజెక్టును అపహాస్యం చేశారన్నారు. ఎన్డీఏ అధికారంలోకి రాగానే శరవేగంగా పనులు జరుగుతున్నాయని, ప్రస్తుతం మొదటి దశలో 80 శాతం పనులు పూర్తయ్యాయని స్పష్టం చేశారు. పాపికొండలు, పట్టిసీమ, గండి పోచమ్మ ఆలయం పరిసరాల్లో సుమారు 500 ఎకరాలను పర్యాటక రంగం కోసం కేటాయించి గొప్పగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.
గండిపోచమ్మ ఆశీర్వాదంతో ప్రాజెక్టు పనులు వేగంగా పూర్తవుతున్నాయని, అక్కడ స్థానికంగా ఉండే గిరిజనుల మనోభావాలను తాము పూర్తిగా పరిరక్షిస్తామని మాధవ్ స్పష్టం చేశారు. కుడి, ఎడమ ప్రధాన కాలువల పనులు ముగింపు దశకు చేరుకున్నాయని, గోదావరి జలాలు త్వరలోనే అనకాపల్లికి చేరుకుంటాయని ఆయన ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. రాబోయే పది రోజుల్లోనే ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి నీరు వెళ్లనుందన్నారు. మన స్థానిక పులస చేపను సైతం సంరక్షించే బాధ్యత తీసుకుంటామని ఆయన మాటిచ్చారు. మోడీ పన్నెండేళ్ల సుపరిపాలనలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు కళ్ళకు కట్టినట్లు చూపించడానికే ఈ యాత్ర చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. డెలిగేషన్ అంతా క్షేత్రస్థాయిలో తిరిగి అన్ని విషయాలు అధ్యయనం చేస్తోందన్నారు.



## మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రసంగం:

మంత్రి సత్యకుమార్ యాదవ్ తన ప్రసంగంలో మాట్లాడుతూ... ఆరు దశాబ్దాల పాటు కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ పోలవరాన్ని కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం వాడుకుందని తీవ్రంగా విమర్శించారు. విభజన సమయంలో వెంకయ్యనాయుడు, సుష్మా స్వరాజ్ లాంటి బిజెపి పెద్దల ఒత్తిడి వల్లే పోలవరానికి జాతీయ ప్రాజెక్టుహోదా దక్కిందని ఆయన గుర్తుచేశారు. గత ప్రభుత్వాలు కేవలం 568 కోట్లు మాత్రమే ఖర్చు చేస్తే, నరేంద్ర మోడీ సర్కారు ఏకంగా 20,700 కోట్లు కేటాయించిందని



ఆయన గణాంకాలతో సహా వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పనులు మళ్ళీ వేగం పుంజుకున్నాయని, కేంద్రం అదనంగా 12,000 కోట్లు మంజూరు చేసిందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టు వల్ల కేవలం కోస్తా జిల్లాలకే పరిమితం కాకుండా రాయలసీమకు కూడా ఎంతో మేలు జరుగుతుందని వివరించారు. కృష్ణా డెల్టాకు గోదావరి నీరు మళ్లించడం ద్వారా శ్రీశైలంలోని 80 టీఎంసీల నీటిని రాయలసీమకు వాడుకునే అవకాశం ఏర్పడుతుందని తద్వారా ఆ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని ఆయన విశ్లేషించారు. వైసిపి ప్రభుత్వ రీటెండరింగ్ పిచ్చిచర్యలవల్ల డయాఫ్రమ్ వాల్ కొట్టుకుపోయి 2600 కోట్ల నష్టం వాటిల్లిందని ఆయన మండిపడ్డారు. త్వరలోనే ఎనిమిది దశాబ్దాల ప్రజల కల నెరవేరుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో 30,000 కోట్లకు గానూ పూర్తి నిధులు ఇవ్వడానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలపడం మోడీ గారి అకుంఠిత దీక్షకు నిదర్శనమన్నారు. ఆంధ్రప్రదేశ్ త్వరలోనే ప్రపంచానికి హార్టికల్చర్ హబ్ గా మారబోతోందని సత్యకుమార్ యాదవ్ ధీమా వ్యక్తంచేశారు.



## సోమువీర్రాజు ప్రసంగం:

బిజెపి శాసనమండలి పక్ష నేత సోమువీర్రాజు ప్రసంగిస్తూ... సహజంగా పోలవరం యాత్ర ప్రతిసారీ కొవ్వూరు వైపు నుంచి మొదలవుతుందని కానీ ఈసారి ప్రత్యేకంగా రాజమండ్రి వైపు ఎడమ గట్టు నుంచి ప్రారంభించామని తెలిపారు. పురుషోత్తపట్నం, ఎలిఫెంట్ కొండ, రామదుర్గం, రాములవారి పావ, టన్నెల్ లాంటి ఇప్పటివరకు ఎవరూ చూడని అద్భుతమైన ప్రదేశాలను ఈ యాత్ర ద్వారా అధికారికంగా వెలుగులోకి తెస్తున్నామని ఆయన వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్మాణం పూర్తి చేసిన తర్వాత పోలవరం అథారిటీ దీని నిర్వహణ చూసుకుంటుందని పేర్కొన్నారు. పోలవరం అథారిటీ దృష్టికి ఈ ప్రాంతాల విశిష్టతను తీసుకెళ్లాలనే ప్రధాన లక్ష్యంతోనే వివిధ జిల్లాల నుంచి కార్యకర్తలను భారీగా రప్పించి ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. జాతీయ స్థాయి ప్రాజెక్టు అయినందున కేంద్ర ప్రభుత్వ సంస్థలకు అనేక ముఖ్యమైన అంశాలను నివేదించాల్సిన అవసరం ఉందని ఆయన తన ప్రసంగంలో నొక్కి చెప్పారు.



# పోలవరం ప్రాజెక్టు సందర్శన









# రాయనపాడు, మంగళగిరి, కంభం రైల్వే స్టేషన్లు ప్రారంభం

## అమృతభారత్ పథకం కింద అభివృద్ధి చేసిన 75 రైల్వే స్టేషన్లు ప్రారంభించిన ప్రధాని మోడీ







ప్రధాని శ్రీ నరేంద్రమోడీ అమృతభారత్ పథకం కింద అభివృద్ధిచేసిన రాయనపాడు, మంగళగిరి, కంభం రైల్వేస్టేషన్లను వర్చువల్‌గా ప్రారంభించారు. రూ. 35 కోట్లతో రాయనపాడు, రూ. 12. 56 కోట్లతో మంగళగిరి, రూ. 11. 76 కోట్లతో కంభం రైల్వేస్టేషన్లను ఆధునీకరించారు. అమృత్ భారత్ పథకంలో భాగంగా 20 రాష్ట్రాల్లో ఆధునీకరించిన మొత్తం 75 రైల్వేస్టేషన్లను ప్రధాని ప్రారంభించగా అందులో రాయనపాడు, మంగళగిరి, కంభం రైల్వే స్టేషన్లు ఏపీలో ఉన్నాయి. ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాయనపాడు రైల్వేస్టేషన్ను మంత్రి సత్యకుమార్, ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్, మంగళగిరి రైల్వేస్టేషన్ను కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని , మంత్రి లోకేష్, ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు, కంభం రైల్వేస్టేషన్‌ను ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యేలు ముత్తముల అశోక్‌రెడ్డి, ఉగ్రనరసింహారెడ్డి తదితరులు హాజరయ్యారు.

### రూ.35 కోట్లతో రాయవనపాడు స్టేషన్ అభివృద్ధి

రాయనపాడు రైల్వేస్టేషన్‌ను రూ. 35 కోట్ల నిధులతో అత్యాధునికంగా అభివృద్ధి చేశారు. ప్రయాణికుల కోసం ఆధునిక వెయిటింగ్ హాల్ నిర్మించారు. ఏసీ, లగ్జరీ, ఏసీ లాంజ్‌తో పాటు అధునాతన వసతులు కల్పించారు. టికెట్ కౌంటర్, తాగునీటి వసతి అందుబాటులోకి తెచ్చారు. రూ. 13. 33 కోట్లతో ఫుల్లీ కవర్డ్ ప్లాట్ఫాంతో పాటు పార్కింగ్ ఏరియాను ఏర్పాటు చేశారు. సుమారు 670 మీటర్ల పొడవు, 8 మీటర్ల వెడల్పుతో ఉన్న ప్లాట్‌ఫాం 1ను ఆధునికీకరించారు. గ్రీనరీ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. లిఫ్టు సౌకర్యం కూడా ఉంది. దివ్యాంగుల సౌకర్యార్థం టాక్టైల్ పాత్, మరుగుదొడ్లు నిర్మించారు.



# భారత్‌లో తొలి హైడ్రోజన్ పవర్డ్ రైలు ప్రారంభం



దేశంలోనే మొట్టమొదటి హైడ్రోజన్ పవర్డ్ రైలును ప్రధాని శ్రీమోదీ హర్యానాలో జెండా ఊపి ప్రారంభించారు. ఈ రైలు హర్యాలోని జింద్, సోనిపట్ మధ్య (89 కి.మీ) నడవనుంది. పర్యావరణ పరిరక్షణకు, పచ్చదనాన్ని కాపాడుకోవడానికి రైల్వే వ్యవస్థలో ఇది ఒక చరిత్రాత్మక ముందడుగు అని ఈ సందర్భంగా ప్రధాని మోదీ అన్నారు. స్వదేశీ పరిజ్ఞానంతో దీన్ని తయారు చేయడం దేశ గర్వకారణమని వెల్లడించారు. అధునాతన రైల్వే ఇంజినీరింగ్‌లో దేశ సామర్థ్యాలకు ఇది నిదర్శమని కొనియాడారు. ఇదిబొగ్గు, డీజిల్ అవసరం లేకుండా కేవలం హైడ్రోజన్ ఫ్యూయల్ సెల్ టెక్నాలజీతో నడుస్తుంది. ఇది రైలును ముందుకు నడపటానికి హైడ్రోజన్‌ను విద్యుత్తుగా మారుస్తుంది. ఈ ప్రక్రియలో ఉప ఉత్పత్తిగా కేవలం నీటి ఆవిరి మాత్రమే వెలువడుతుంది. దీనివల్ల రైలు నడుస్తున్నప్పుడు కార్బన్ ఉద్గారాలు సున్నా గా ఉంటాయి. పర్యావరణహితంగా 'నమో గ్రీన్‌రైలు' పేరుతో నడిచే ఈ రైలుకు 10 కోచ్‌లు, 3200 హెచ్‌పీ ఇంజిన్ ఉన్నాయి. ఈ రైలు సుమారు గంటకు 110 కి.మీ వేగంతో ప్రయాణిస్తుంది. ఈ రైలులో దాదాపు 2600 మంది ప్రయాణికులు ప్రయాణం చేయవచ్చు. ఈ రైలును చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ నిర్మించింది. దీంతో హైడ్రోజన్ ఆధారిత రైళ్లను నడుపుతున్న ప్రపంచంలో అతికొద్ది దేశాల సరసన భారత్ నిలిచింది. ప్రపంచంలో మొట్టమొదటి హైడ్రోజన్ రైలు జర్మనీలో నడిపారు. ఆ తరువాత జపాన్, చైనా, యూఎస్‌లలో కూడా హైడ్రోజన్ రైళ్లను ప్రారంభించారు.

రూ.6.38 కోట్లతో ప్లాట్ఫాం 1పై 340 మీటర్ల పొడవున కొత్త షెల్టర్ నిర్మించారు. ప్రయాణికుల టాయిలెట్ల కోసం రూ.5.77 కోట్లతో ఆధునిక మాడ్యులర్ టాయిలెట్లు, ప్రయాణం సులభతరం చేసేందుకు అధునాతన డిస్ప్లే బోర్డులు ఏర్పాటు చేశారు. రూ.5.77 కోట్లతో ఫుట్ ఓవర్ బ్రిడ్జిపై రెండు ఆధునిక లిఫ్టులు, ప్లాట్‌ఫాం 1, 2, 3ల్లో ఒక్కో లిఫ్టు ఏర్పాటు చేశారు. స్టేషన్ ప్రవేశంలో కొండపల్లి బొమ్మల ప్రత్యేకతను తెలిపే పెయింటింగ్స్ ఆకట్టుకుంటాయి.

## అధునాతనంగా మంగళగిరి రైల్వేస్టేషన్

అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద దక్షిణ కోస్ట్ రైల్వే, గుంటూరు డివిజన్ పరిధిలోని మంగళగిరి రైల్వేస్టేషన్‌ను రూ.12.56 కోట్లతో ఆధునికీకరించారు. పాత స్టేషన్ భవనానికి కొత్త రూపును ఇవ్వడంతోపాటు ప్రయాణీకుల రద్దీని దృష్టిలో ఉంచుకుని.. రెండో ప్రవేశ మార్గాన్ని (పడమర వైపు) నిర్మించారు. బుకింగ్ కౌంటర్లు, డిజిటల్ సూచీలు, అత్యాధునిక వెయిటింగ్ హాళ్లు, వీఐపీ లాంజ్ వంటి సదుపాయాలను అందుబాటులోకి తీసుకువచ్చారు. స్టేషన్ ముఖద్వారాన్ని ఆకర్షణీయంగా ల్యాండ్ స్కేపింగ్తో తీర్చిదిద్దారు. ఫ్లాట్‌ఫారాలను ఆధునికీకరించి, మరుగుదొడ్లు, లిఫ్ట్, బల్లలు, స్పష్టమైన సైన్ బోర్డులను ఏర్పాటు చేశారు. మంగళగిరి సంస్కృతికి అద్దం పట్టే విధంగా అద్భుతమైన పెయింటింగ్స్, వివిధ కళాకృతులను తీర్చిదిద్దారు. 1, 4 ప్లాట్‌ఫాంలపై కొత్త షెల్టర్లను ఏర్పాటు చేశారు. దివ్యాంగులకోసం ప్రత్యేకంగా రెండు లిఫ్టులు, ర్యాంపులు, నడిచే మార్గాలను నిర్మించారు. విశాలమైన పార్కింగ్ ప్రదేశంతోపాటు స్టేషన్ ఆవరణ మొత్తాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. రాజధాని ప్రాంతానికి అత్యంత సమీపంలో వున్న ఎన్ఎస్జీ-4 కేటగిరీ స్టేషన్‌గా మంగళగిరి ఎంతో కీలకమైంది.

## కంభం రైల్వేష్టషన్

అమృత్ భారత్ కింద రూ.11.76కోట్లతో కంభం రైల్వే స్టేషన్‌ను ప్రారంభించారు. రైల్వేస్టేషన్ రెండు ప్లాట్ఫాంలకు విస్తరించారు. వాటిపై పూర్తిస్థాయిలో షెల్టర్లు(కవర్ ఓవర్ ప్లాట్ఫాంలు) నిర్మించారు. రెండు ప్లాట్ఫాంలపై లిఫ్టులు ఏర్పాటు చేశారు. కొత్తగా వెయిటింగ్ హాల్, దివ్యాంగుల కోసం ర్యాంపులు, మరుగుదొడ్లు, ప్రయాణికులు కూర్చునేందుకు బల్లలు, మంచి నీటి కుళాయిలు, పార్కింగ్ షెడ్లు, ప్లాట్ఫాంలపై ఫ్లోరింగ్, విశాలమైన స్టేషన్ ముందు భాగంలో సిమెంటు కాంక్రీటు వేసి అందంగా తీర్చిదిద్దారు. పలు రంగుల విద్యుద్దీపాలు ఏర్పాటు చేశారు. ఉమ్మడి జిల్లా ఖ్యాతి, రైతులను గుర్తుచేసేలా స్టేషన్ ముందుభాగంలో జోడెద్దుల ప్రతిమలను ఉంచారు. అందమైన రంగులతో తీర్చిదిద్దారు. పలు రకాల మొక్కలు నాటారు. స్టేషన్ వచ్చే అప్రోచ్ రోడ్లను కొత్తగా వేశారు.

# రాయలసీమకు నవశకం: సిఎం చంద్రబాబు







రాయలసీమ చరిత్రలో నేడు ఒక సువర్ణాధ్యాయం ప్రారంభమైందని, దశాబ్దాలుగా ఈ ప్రాంత ప్రజలు కన్న కల సాకారమైందని ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఉద్ఘాటించారు. జిందాల్ స్టీల్ ప్లాంట్ రాకతో ఆంధ్రప్రదేశ్ కేవలం వ్యవసాయ రంగంలోనే కాకుండా, పారిశ్రామికంగా, ప్రత్యేకించి ఉక్కు ఉత్పత్తి రాష్ట్రంగా దేశపటంలో సగర్వంగా నిలబడబోతోందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. కడప జిల్లా జమ్మలమడుగు మండలం సున్నపురాళ్లపల్లెలో స్టీల్‌ప్లాంట్ నిర్మాణ పనులను లాంఛనంగా ప్రారంభించిన ఆయన, రాయలసీమ రూపురేఖలు ఇకపై మారబోతున్నాయని స్పష్టం చేశారు. ఇక్కడి అపారమైన ఖనిజ సంపదను ఇక్కడే సంపద సృష్టికి, యువత ఉపాధికల్పనకు వినియోగిస్తామని ప్రకటించారు.

## ప్రభుత్వ చిత్తశుద్ధి

గత ప్రభుత్వ హయాంలో స్టీల్ ప్లాంట్ పేరుతో జగన్‌మోహన్ రెడ్డి చేసిన మోస పూరిత శంకుస్థాపనలను చంద్రబాబు తీవ్రంగా తప్పుబట్టారు. 2019 డిసెంబరులో, మళ్లీ 20 23లో కేవలం ఎన్నికల లబ్ధి కోసం రెండుసార్లు భూమి పూజలు చేసి, కనీసం ఒక్క తట్ట మట్టి కూడా పోయలేదని, ఒక చిన్న భవనం కూడా నిర్మించలేదని విమర్శించారు. కానీ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అన్ని అడ్డంకులను తొలగించి, ప్లాంట్ నిర్మాణానికి అత్యంత వేగంగా 1100 ఎకరాల భూమిని కేటాయిం చామని తెలిపారు.

## పెట్టుబడుల ప్రవాహం

ఈ ప్రాజెక్టు కింద రెండు దశల్లో రూ.4,5 00 కోట్లు, ఆ తర్వాత రూ.11,850 కోట్లు, ఇక సోలార్ ఎనర్జీ రంగంలో ఏకంగా రూ.20,350 కోట్లు... ఇలా మొత్తం కలుపుకుని రూ.36,700 కోట్లు ఈ ప్రాంతంలో ఖర్చు చేయబోతున్నామని ముఖ్యమంత్రి వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ పరిశ్రమల ద్వారా సుమారు 11.50 లక్షల కోట్ల పెట్టుబడులు రాగా, అందులో సగటున రూ.4,58,288 కోట్ల పెట్టుబడులు కేవలం రాయలసీమకే సాధించగలిగామని సగర్వంగా ప్రకటించారు. దీని ద్వారా రాష్ట్రంలో 9 లక్షల మందికి ఉద్యోగాలు రానుండగా, కేవలం రాయలసీమ వాసులకే 3.50 లక్షల ఉద్యోగాలు దక్కుతాయని, ఇకపై ఉపాధి కోసం బతుకుతెరువు వెతుక్కుంటూ బెంగళూరు, చెన్నై, హైదరాబాద్‌లకు వలస పోయే దుస్థితి రాయలసీమ బిడ్డలకు ఉండదని ఆయన భరోసా ఇచ్చారు.

## ఉక్కు సీమగా రాయలసీమ

నిర్ణీత గడువుకు ప్రాజెక్టు పూర్తి "ఇకపై విశాఖ మాత్ర మే కాదు, నా రాయలసీమ కూడా ఉక్కు సీమగా తయారవుతుంది" అని చంద్రబాబు అన్నారు. గ్రీన్ ఎనర్జీతో గ్రీన్‌స్టీల్ తయారుచేసే దేశంలోనే తొలి ప్లాంటుగా ఇది చరిత్ర సృష్టించబోతోందని, ఇందుకోసం గండికోట జలాశయం నుంచి 15 కిలోమీటర్ల పైప్‌లైన్ వేసి రెండు టీఎంసీల నీటి ని కేటాయించామని చెప్పారు. రాయలసీమలో ఉన్న అపారమైన ఐరన్ ఓర్‌ను జిందాల్ సంస్థ ఆధునిక పద్ధతుల్లో స్టీల్‌గా మారుస్తుందని తెలి పారు. చివరగా ముఖ్యమంత్రి ఒక చారిత్రక ప్రకటన చేస్తూ... "24 నెలల్లో ప్లాంట్ పనులు పూర్తిచేయించే బాధ్యత నాది. మీరంతా ఈ రో జు డేట్ రాసి పెట్టుకోండి. 2028 జూలై 3న మళ్లీ వచ్చి ప్లాంట్‌ను నేనే స్వయంగా ప్రారంభి స్తాను. ఈ బాధ్యతను నేను, సజ్జన్ జిందాల్ ఉమ్మడిగా తీసుకుంటున్నాం" అని తన దార్శనికతను, పట్టుదలను చాటిచెప్పారు.

# జేఎస్‌డబ్ల్యూతో సరికొత్త విప్లవం - కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ



కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మార్గదర్శకత్వం, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దార్శనికత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చైతన్యవంతమైన నాయకత్వాల అద్భుత కలయికతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతోందని కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ సహాయ మంత్రి శ్రీ భూపతిరాజు శ్రీనివాసవర్మ ఉద్ఘాటించారు. జమ్మలమడుగులో జేఎస్‌డబ్ల్యూ స్టీల్ ప్లాంట్ పనుల ప్రారంభోత్సవ సభలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగిస్తూ, ఈ రోజు రాయలసీమ భవిష్యత్తు సరికొత్త మలుపు తిరుగుతోందని, ఒకప్పటి కరువు ప్రాంతం నేడు దేశంలోనే అతి పెద్ద పారిశ్రామిక హబ్‌గా, సిరుల సీమగా అవతరించబోతోందని అన్నారు. ఎన్నో దశాబ్దాలుగా సరైన ఉపాధి అవకాశాలు లేక, జీవనోపాధి కోసం ఇతర రాష్ట్రాలకు వలసల పాలైన రాయలసీమ ప్రజల గుండెకోతను ఈ ఉక్కు కర్మాగారం శాశ్వతంగా దూరం చేయబోతోందని, ఉపన్యాసాలకే పరిమితమైన అభివృద్ధి నినాదం నేడు నిర్మాణ పనుల రూపంలో వాస్తవరూపం దాల్చిందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు.

కుటుంబ స్వార్థం కోసం రాష్ట్రాన్ని బలిచేసిన గత పాలకులు కడప జిల్లా అభివృద్ధి పట్ల గత వైసీపీ పాలకుల వ్యవహారశైలిపై కేంద్ర మంత్రి తీవ్ర విమర్శలు గుప్పించారు. దశాబ్దాలుగా ఈ జిల్లాను తమ సొంత అడ్డాగా, కంచుకోటగా చెప్పుకున్న నాయకులు, ముఖ్యమంత్రులుగా పనిచేసిన వై.ఎస్. కుటుంబీకులు, రాయలసీమ ప్రజల అమాయకత్వాన్ని కేవలం తమ రాజకీయ స్వార్థం కోసమే వాడుకున్నారని ధ్వజమెత్తారు. స్టీల్ ఫ్యాక్టరీ పేరుతో అనేకసార్లు శిలాఫలకాలు వేసి, భూదందాలకు పాల్పడి ప్రజలను దారుణంగా మోసం చేశారని మండిపడ్డారు. రాయలసీమ ప్రజల్లో ఆర్థిక చైతన్యం వస్తే, వారు తమ కుటుంబానికి ఎప్పటికీ బానిసలుగా మిగలరనే దురుద్దేశ్యంతోనే, ఉద్దేశపూర్వకంగా ఈ ప్రాంతాన్ని వెనుకబాటుతనంలో ఉంచారని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. కానీ, నేడు అదే అడ్డాలో నిజమైన స్టీల్ ప్లాంట్ నిర్మాణ పనులు ప్రారంభం కావడం చెంపపెట్టు లాంటి పరిణామమని ఆయన కొనియాడారు.

ఉక్కు ఉత్పత్తితోనే దేశ ప్రగతి ముడి పడి ఉంది. దేశంలో స్టీల్ ఉత్పత్తి ఎక్కువగా ఉంటుందో, ఆ దేశ జీడీపీ అంత వేగంగా వృద్ధి చెందుతుందన్న ప్రధాని మోదీ మాటలను మంత్రి గుర్తు చేశారు. 2030 నాటికి దేశంలో ఏటా 300 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి సాధించాలన్నదే కేంద్రప్రభుత్వ లక్ష్యమని, ప్రస్తుతం దేశంలో ఉత్పత్తవుతున్న 170 మిలియన్ టన్నుల ఉక్కులో జేఎస్‌డబ్ల్యూ వాటాయే 25 శాతం ఉండటం గర్వకారణమన్నారు. పోలవరం ప్రాజెక్టును 2026 నాటికి పూర్తి చేసేలా కేంద్రం నిధులు సమకూరుస్తోందని, కేవలం రెండేళ్ల వ్యవధిలోనే రాష్ట్రానికి సుమారు 20 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు రావడం ఏపీ స్వర్ణయుగానికి నిదర్శనమని అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను 11,400 కోట్ల ప్యాకేజీతో ఆదుకోవడంతో పాటు, నక్కపల్లి, భావనపాడులో కొత్త ప్లాంట్లకు సన్నాహాలు చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.



# పెట్టుబడుల ధామంగా రాయలసీమ - మాధవ్



ఒకప్పుడు నిర్లక్ష్యానికి, పాలకుల వంచనకు గురైన రాయలసీమ ప్రాంతం, నేడు ఎన్డీఏ పక్షాలైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అత్యుత్తమ సమన్వయంతో పారిశ్రామిక ప్రగతిలో శరవేగంగా దూసుకుపోతోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీపి.వి.ఎన్. మాధవ్ అభివర్ణించారు. కడపలో జేఎస్‌డబ్ల్యూ స్టీల్ ప్లాంట్ శంకుస్థాపన సభలో ఆయన మాట్లాడుతూ, ఒకనాడు రాయలసీమ వెనుకబాటుతనానికి చిరునామాగా ఉండేదని, కానీ నేడు పారిశ్రామిక విప్లవానికి కేంద్ర బిందువుగా మారిందని విశ్లేషించారు. గతంలో కడప ఉక్కు పరిశ్రమ పేరుతో కొందరు స్వార్థ రాజకీయ నాయకులు ఇక్కడి ఖనిజ సంపదను దోచుకునే కుట్రలుచేశారని, కార్పొరేట్ సంస్థల ముసుగులో కేవలం గుడారాలు వేసి ఈ ప్రాంత యువత ఆశలతో చౌకబారు రాజకీయాలు చేశారని ఆయన గుర్తు చేశారు. కానీ, నేడు ఆ చీకటి రోజులు ముగిశాయని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుచూపుతో, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆశీస్సులతో రాయలసీమ గర్భంలో దాగి ఉన్న నిజమైన పారిశ్రామిక 'బంగారాన్ని' వెలికితీస్తున్నారని ప్రశంసించారు.

## పెట్టుబడుల వెల్లువ

ఇటీవల కాలంలో రాయలసీ మ పరిధిలో జరుగుతున్న భారీ పెట్టుబడుల ప్రవాహాన్ని మాధవ్ సవివరంగా ప్రజల ముందుంచారు. స్వయంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కర్నూలులో పర్యటించి డ్రోన్ పార్కుకు, తద్వారా రాబోతున్న 20 వేల కోట్ల రూపాయల పెట్టుబడులకు శ్రీకారం చుట్టారని గుర్తుచేశారు. అదేవిధంగా చిత్తూరు, పుట్టపర్తి తదితర ప్రాంతాల్లో అత్యాధునిక ఫైటర్ జెట్స్ తయారీ సంస్థల ఏర్పాటు, ఎక్కా, రాయల్ ఎన్‌ఫీల్డ్ లాంటి పరిశ్రమల ద్వారా సుమారు లక్ష కోట్ల రూపాయల భారీ పెట్టుబడులు రాయలసీమకు క్యా కట్టాయని ఆయన హర్షం వ్యక్తం చేశారు. కేవలం స్టీల్ ప్లాంట్ మాత్రమే కాకుండా, విజయనగరంలో అతిపెద్ద ఇండస్ట్రియల్ పార్క్, భారీ సోలార్, గ్రీన్ ఎనర్జీ ప్లాంట్లు రాబోతున్నాయని, జేఎస్‌డబ్ల్యూ గ్రూప్ ఆధ్వర్యంలో 350 ఎకరాల్లో అద్భుతమైన టూరిజం ప్రాజెక్టును కూడా తీసుకురావాలని ముఖ్యమంత్రి అడుగులు వేస్తున్నారని ఆయన వివరించారు.

ఇది డబుల్ ఇంజిన్ కాదు.. బుల్లెట్ ట్రైన్ వేగం చారిత్రక వాస్తవాలను ప్రస్తావిస్తూ, గతంలో మెకాన్, సెయిల్ వంటి సంస్థలు కడప స్టీల్ ప్లాంట్ ఆర్థికంగా సాధ్యం కాదని నివేదికలు ఇచ్చినప్పటికీ, అసాధ్యాలను సుసాధ్యం చేయగలిగే దార్శనికత ఉన్న ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబుల కృషితోనే నేడు ఈ ప్లాంట్ సాకారమైందని స్పష్టం చేశారు. స్థానికంగా ముడి ఇనుము నిల్వలు లేకపోయినా, స్క్రాప్‌ను ఉపయోగించి గ్రీన్ స్టీల్‌ను ఉత్పత్తి చేయబోవడం గొప్ప పారిశ్రామిక విధానమన్నారు. "ఇది కేవలం డబుల్ ఇంజిన్ సర్కార్ కాదు, డబుల్ ఇంజిన్లతో దూసుకుపోతున్న బుల్లెట్ ట్రైన్" అని ఆయన అభివర్ణించారు. గూగుల్, అదానీ, జేఎస్‌డబ్ల్యూ వంటి గ్లోబల్ దిగ్గజాలు రాష్ట్రం వైపు చూడటమే ఈ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని, పీఎం గతిశక్తి పథకం కింద రాష్ట్రంలో మౌలిక సదుపాయాల కల్పన కనీవినీ ఎరుగని రీతిలో జరుగుతోందని మాధవ్ ఉద్ఘాటించారు.



# ప్రగతి శంఖారావం - ఆదినారాయణ రెడ్డి






ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో, ముఖ్యంగా రాయలసీమ ముఖచిత్రంలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ మహా ఘట్టానికి నేడు జమ్మలమడుగులోని భానుకొండల వద్ద అంకురార్పణ జరిగిందని ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యులు శ్రీ ఆదినారాయణ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. జేఎస్‌డబ్ల్యూ రాయలసీమ స్టీల్ కార్పొరేషన్ ఏర్పాటుతో గత పుష్కర కాలంగా ఈ ప్రాంత ప్రజలు కంటున్న ఉక్కు కర్మాగారం కల ఎట్టకేలకు సాకారమైందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర విభజన జరిగిన నాటి నుండి సుమారు 12 సంవత్సరాలుగా కడప ఉక్కు ఫ్యాక్టరీ కోసం ఈ ప్రాంత ప్రజలు ఎన్నో ఆశలతో ఎదురుచూస్తున్నారని, ఈ రోజు ఆ స్వప్నం వాస్తవరూపం దాల్చడం పట్ల ఆయన భావోద్వేగానికి గురయ్యారు. ఈ మహత్కార్యానికి శ్రీకారం చుట్టిన దార్శనికుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, జిందాల్ గ్రూపుకు రాయలసీమ ప్రజల తరఫున ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రతిపక్షంపై విమర్శలు

ప్రభుత్వాల పనితీరును విశ్లేషిస్తూ ఆదినారాయణ రెడ్డి ఆసక్తికరమైన క్రికెట్ అనాలజీని ఉపయోగించారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ 60 నెలల పాలన, కేవలం 60 ఓవర్లలో ఘోరంగా ఆల్ అవుట్ అయిన మ్యాచ్ లాంటిదని ఆయన ఎద్దేవా చేశారు. దానికి పూర్తి భిన్నంగా, కేంద్రంలో నరేంద్రమోదీ అండతో రాష్ట్రంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కేవలం 24 నెలల కాలంలోనే అద్భుతమైన ప్రగతి సాధించి, ఆల్ టైమ్ హైస్కోరు సాధించిందని ఉద్ఘాటించారు. మూడు రాజధానులంటూ రాష్ట్రాన్ని గందరగోళానికి గురిచేసి, సొంత బాబాయ్ హత్యకేసులో రాజకీయ డ్రామాలు ఆడుతున్న జగన్మోహన్ రెడ్డి తీరును ఆయన తీవ్రంగా ఎండగట్టారు. మరోవైపు ముఖ్యమంత్రి చంద్రబాబు వయసును సైతం లెక్కచేయకుండా యోగా చేస్తూ, నిరంతరం శ్రమిస్తూ రాష్ట్రాన్ని ప్రగతిపథంలో పరుగులు పెట్టిస్తున్నారని, పెంచిన పింఛన్లు, జలజీవన్ మిషన్, ఎన్టీఆర్ హౌసింగ్ వంటి పథ కాలతో ఏపీ దేశానికే ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు.

స్థానిక సమస్యల పరిష్కారంపై ముఖ్యమంత్రికి కీలక విజ్ఞప్తులు సభాముఖంగా జమ్మలమడుగు, కడప జిల్లాల స్థానికసమస్యలను ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి ముఖ్యమంత్రి దృష్టికి అత్యంత స్పష్టంగా తీసుకెళ్లారు:

గండికోట ప్రాజెక్టు ముంపు బాధితులకు అందాల్సిన పరిహారం బకాయిలను వెంటనే విడుదల చేసి వారిని ఆదుకోవాలని కోరారు.

ప్రొద్దుటూరు, మైదుకూరు, ఆళ్లగడ్డ నియోజకవర్గాలకు సాగునీరు అందించే అత్యంత కీలకమైన రాజోలి ఆనకట్ట నిర్మాణాన్ని వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టు కోసం తమ విలువైన భూములు కోల్పోయిన నిర్వాసితుల్లో మిగిలి ఉన్న సుమారు 250 మందికి తక్షణమే ఉద్యోగావకాశాలు కల్పించా లని డిమాండ్ చేశారు.

బనగానపల్లె నియోజకవర్గంలో 25 వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు కేవలం 250 కోట్ల రూపాయలు మంజూరు చేయాలని కోరారు.

800 మంది విద్యార్థినులు చదువుకుంటున్న పూలే బాలికల పాఠశాల భవన నిర్మాణానికి గత ప్రభుత్వం రద్దు చేసిన నిధులను పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు.

జిందాల్ ప్లాంట్ నుండి జాతీయ రహదారి 67 కు అనుసంధానం చేస్తూ కేవలం 3 కిలోమీటర్ల మేర కొత్త రోడ్డు నిర్మిస్తే కృష్ణపట్నం, బళ్లారి ప్రాంతాలకు కనెక్టివిటీ పెరుగుతుందని సూచించారు.

చివరగా జేఎస్‌డబ్ల్యూ చైర్మన్ సజ్జన్ జిందాల్‌ను ఉద్దేశించి, "మీ సిస్టమ్ ఇక్కడ ఆపరేషన్‌లో ఉంటే, మా రాయలసీమ ప్రజల కోఆపరేషన్ మీకు ఎల్లప్పుడూ కొండంత అండగా ఉంటుంది" అని భరోసా ఇస్తూ తన ప్రసంగాన్ని ముగించారు.

# మోడీ నాయకత్వంలో అన్ని రంగాల్లో అపూర్వ అభివృద్ధి

## విజయవాడ పర్యటనలో : కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి




ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ సుదీర్ఘ నాయకత్వంలో, గత పన్నెండేళ్లుగా భారతదేశం అన్ని రంగాల్లో మునుపెన్నడూ లేని విధంగా అపూర్వమైన, చారిత్రాత్మకమైన అభివృద్ధిని సాధించిందని కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, ప్రజా పంపిణీ శాఖల మంత్రి శ్రీ ప్రహ్లాద్ జోషి ఉద్ఘాటించారు. తన రెండు రోజుల విజయవాడ పర్యటనలో భాగంగా, నగరంలో ఏర్పాటు చేసిన పలు ప్రతిష్టాత్మక కార్యక్రమాలలో ఆయన చురుకుగా పాల్గొన్నారు. భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఆధ్వర్యంలో విజయవాడ నగరంలో ఘనంగా నిర్వహించిన విశిష్ట వ్యక్తులు, మేధావుల సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి స్ఫూర్తిదాయకమైన ప్రసంగం చేశారు. ఈ మేధావుల సమావేశంలో కేంద్రమంత్రి ప్రసంగిస్తూ, ప్రపంచ వేదికలపై నేడు భారతదేశ గౌరవం గణనీయంగా పెరిగిందని స్పష్టం చేశారు. ఒకప్పుడు సాధారణ దేశంగా పరిగణించబడిన భారత్, నేడు 'జి-7' వంటి అత్యున్నత అంతర్జాతీయ శిఖరాగ్ర సమావేశాల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాక కోసం ప్రపంచ అగ్రగామి నేతలు సైతం ఆసక్తిగా ఎదురుచూసే అద్భుత స్థాయికి ఎదిగిందని ఆయన గర్వంగా పేర్కొన్నారు.

భారత ఆర్థిక వ్యవస్థ నేడు యావత్ ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా అగ్రస్థానంలో నిలిచిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'డిజిటల్ ఇండియా', 'మేక్ ఇన్ ఇండియా', 'ఆత్మనిర్భర్ భారత్' వంటి అద్భుతమైన కార్యక్రమాల ద్వారా దేశం పూర్తి స్వావలంబన దిశగా వేగంగా అడుగులు వేస్తోందని ఆయన వివరించారు. ముఖ్యంగా, ప్రపంచంలోనే అతి తక్కువ ధరకు ఇంటర్నెట్ డేటా అందిస్తున్న దేశంగా భారత్ చరిత్ర సృష్టించిందని, ఆన్‌లైన్ డిజిటల్ లావాదేవీల విషయంలో ప్రపంచానికే ఆదర్శవంతమైన నమూనాగా మారిందని ప్రశంసించారు. ఒకప్పుడు రక్షణ పరికరాల కోసం ఇతర దేశాలపై ఆధారపడిన దేశం, నేడు రక్షణ రంగంలో స్వయం సమృద్ధి సాధించి ఏకంగా రూ.38 వేల కోట్లకు పైగా విలువైన డిఫెన్స్ సామగ్రిని ఎగుమతి చేస్తోందన్నారు. ప్రధాని మోదీకి 32 దేశాలు తమ అత్యున్నత పౌర పురస్కారాలను ప్రదానం చేయగా, 19 దేశాల పార్లమెంట్లలో ప్రసంగించే అరుదైన అవకాశం లభించిందని, ఇది ప్రతి భారతీయుడికి దక్కుతున్న అఖండ గౌరవమని కొనియాడారు.

### పర్యటన, స్థానికులతో మమేకం

తన పర్యటనలో భాగంగా, కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి తొలుత విజయవాడ నగర నడిబొడ్డున ఉన్న మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి పార్క్ ను సందర్శించారు. వాజపేయి విగ్రహానికి పూలమాలలువేసి, అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పార్క్‌లో ఉదయం పూట వ్యాయామం చేస్తున్న వాకర్లతో కలిసి నడుస్తూ, సాధారణ ప్రజలతో మమేకమయ్యారు. దేశవ్యాప్తంగా రైల్వే లైన్ల 100 శాతం విద్యుదీకరణ, ఎలక్ట్రానిక్స్ వస్తువుల తయారీ, మౌలిక సదుపాయాల కల్పనలో కేంద్ర ప్రభుత్వం సాధించిన విజయాలను వారితో పంచుకున్నారు.





ఆ తర్వాత ఆయన ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ కనకదుర్గమ్మ వారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు దేవస్థానం చైర్మన్ శ్రీ బొర్రా రాధాకృష్ణ (గాంధీ), ఈవో శ్రీ శీనా నాయక్ తదితరులు ఆలయ సాంప్రదాయ మర్యాదలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. వేద పండితులు ఆయనకు వేద ఆశీర్వచనం అందించారు. అనంతరం కనకదుర్గమ్మ వారిని తన కీర్తనలతో కొలిచే ప్రముఖ సంగీత విద్వాంసురాలు శ్రీమతి లత నివాసానికి స్వయంగావెళ్లి, మంత్రి ఆమెను ఆత్మీయంగా అభినందించారు.

## అమరావతి అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉంది

ఆంధ్రప్రదేశ్ నూతన రాజధాని అమరావతి అభివృద్ధి పట్ల కేంద్ర ప్రభుత్వానికి ఉన్న పూర్తిస్థాయి నిబద్ధతను శ్రీ జోషి పునరుద్ఘాటించారు. రాజధాని నిర్మాణ ప్రాథమిక అవసరాల కోసం ఏకంగా రూ. 15 వేల కోట్లు కేటాయించామని, అలాగే హడ్కో ద్వారా మరో రూ. 11 వేల కోట్ల భారీ ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నట్లు వివరించారు. అమరావతి నగరాన్ని దేశంలోని ఇతర ప్రధాన నగరాలతో అనుసంధానించేందుకు రైల్వే ప్రాజెక్టులకు కేంద్రం నిధులను మంజూరు చేసిందన్నారు.

అనంతరం ఆయన రాయనపాడు శాటిలైట్ రైల్వే స్టేషన్‌ను సందర్శించి, రూ. 35 కోట్లతో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించారు. గొల్లపూడి వద్ద ఉన్న పశ్చిమ బైపాస్ నిర్మాణ పనులను పరిశీలించి, నేషనల్ హైవే అథారిటీ అధికారుల ద్వారా వివరాలు తెలుసుకున్నారు.

## కేంద్రం అండతోనే ఏపీ అభివృద్ధి: పీవీఎన్ మాధవ్

ఈ సమ్మేళనంలో  బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పీవీఎన్ మాధవ్ ప్రసంగిస్తూ, రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఒక పెద్ద దిక్కులా మారి విశేషమైన ఆర్థిక, మౌలిక సహకారం అందించిందని గుర్తుచేశారు. అమరావతి రాజధాని నిర్మాణం, మచిలీపట్నం పోర్టు అభివృద్ధి, వేలాది కిలోమీటర్ల జాతీయ రహదారులు, అంతర్జాతీయ విమానాశ్రయాలు, బెంజిసర్కిల్ ఫ్లైఓవర్, దుర్గగుడి ఫ్లైఓవర్ నిర్మాణాలు కేంద్ర మద్దతువల్లే సాధ్యమయ్యాయని వివరించారు. రాష్ట్రంలో ఎయిమ్స్, 11 ఈఎస్ఐ ఆసుపత్రులు, 17 కొత్త మెడికల్ కళాశాలలు ఏర్పాటయ్యాయని ఆయన తెలిపారు. రైల్వే అభివృద్ధి గురించి ప్రస్తావిస్తూ, రాష్ట్రవ్యాప్తంగా రూ. 17 వేల కోట్ల భారీ వ్యయంతో రైల్వే మౌలిక సదుపాయాల అభివృద్ధి జరుగుతోందని, 178 రైల్వే స్టేషన్లను అమృత్ భారత్ పథకం కింద ఆధునీకరిస్తున్నామని స్పష్టం చేశారు. 2047 నాటికి 'వికసిత భారత్' లక్ష్య సాధనలో ప్రతి ఒక్క పౌరుడు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ఈ విస్తృత కార్యక్రమాల్లో విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే శ్రీ సుజనా చౌదరి, కైకలూరు ఎమ్మెల్యే శ్రీ కామినేని శ్రీనివాస్, రాజ్యసభసభ్యులు శ్రీ పాకా సత్యనారాయణ, బీజేపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు శ్రీ అడ్డూరి శ్రీరామ్, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు మట్టా ప్రసాద్, నాగోతు రమేష్ నాయుడు, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు పనతల సురేష్, మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ బాషా, రాష్ట్ర కార్యదర్శి బొడ్డు నాగలక్ష్మి, ప్రముఖ వ్యాపారవేత్తలు, రైల్వే ఉన్నతాధికారులు, దేవస్థాన ప్రతినిధులు పాల్గొన్నారు.



# ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని అడ్డుకునే కుట్రలను తిప్పికొట్టాలి

## అధికార ప్రతినిధులు, మీడియా ప్యానలిస్టుల వర్క్‌షాప్‌లో మాధవ్



- ✸ దళితవాదం ముసుగులో హిందూ దేవతల దూషణ
- ✸ భావ ప్రకటన స్వేచ్ఛ పేరుతో ఉగ్రవాదులకు మద్దతు
- ✸ దేశద్రోహ శక్తులపై ఉక్కు పాదం మోపుతాం
- '✸ డబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్' లా దూసుకుపోతున్న ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి.
- ✸ పోలవరం ప్రాజెక్టు, విశాఖ రైల్వే జోన్, కడప స్టీల్ ప్లాంట్ సాకారం చేసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు.
- ✸ గ్రీన్ ఎనర్జీ, పారిశ్రామిక కారిడార్లతో ఆంధ్రప్రదేశ్ కు లక్షల కోట్ల పెట్టుబడులు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శరవేగంగా అడుగులు వేస్తుంటే, రాష్ట్రంలో ఒక విధమైన గందరగోళ పరిస్థితిని సృష్టించి అభివృద్ధిని అడ్డుకునేందుకు కొన్ని విద్రోహ శక్తులు కుట్రలు పన్నుతున్నాయని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పీవీఎన్ మాధవ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దళితవాదం, మతమార్పిడుల ముసుగులో హిందూ దేవీ దేవతలను కించపరిచేలా మాట్లాడే శక్తులను, అలాగే ఉగ్రవాదులకు, మావోయిస్టులకు మద్దతు పలికే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని ఆయన స్పష్టం చేశారు. విజయవాడలో భాజపా అధికార ప్రతినిధులు, మీడియా ప్యానలిస్టుల వర్క్ షాప్‌లో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ, సామాజిక పరిణామాలపై, కూటమి ప్రభుత్వం సాధిస్తున్న ప్రగతిపై సమగ్రమైన విశ్లేషణ చేశారు.

### దళితవాదం ముసుగులో హిందూ ధర్మంపై దాడులు

రాష్ట్రంలో దళిత క్రిస్టియన్ రిజర్వేషన్లకు సంబంధించిన వేదికలను ఏర్పాటు చేసి, దళితవాదం అనే ముసుగు వేసుకుని హిందూ దేవతలను అత్యంత నీచంగా దూషిస్తున్నారని మాధవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సభ్యసమాజం సిగ్గుపడే విధంగా రాజకీయ నాయకులను సైతం బూతులు తిడుతూ, సమాజంలో వేర్పాటువాదాన్ని, వైషమ్యాలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి చెప్పిన "విల్ క్రష్ ద క్రషింగ్ మైండ్ సెట్" అనే స్ఫూర్తితో ఇటువంటి విచ్ఛిన్నకర శక్తులను ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ నాయకత్వం కచ్చితంగా అణచివేస్తుందని ఆయన హెచ్చరించారు. మతం మారితే అద్భుతాలు జరిగిపోతాయని నమ్మించి మోసం చేస్తున్న శక్తులను, మిషనరీలను, పోప్‌ను ఎందుకు నిలదీ



యడం లేదని ఆయన ప్రశ్నించారు.

### నిజమైన స్వేచ్ఛకు కేరాఫ్ అడ్రస్ హిందూ ధర్మమే

భారతదేశంలో బహుజనులకు, దళితులకు ఉన్న హక్కులు ఏ ఇస్లామిక్ లేదా మతతత్వ దేశాలలోనూ లేవని మాధవ్ స్పష్టంచేశారు. పాకిస్తాన్, బంగ్లాదేశ్ వంటి మత ఆధారిత రాజ్యాలలో దళితులకు, మైనారిటీలకు ఎలాంటి హక్కులు లేవని, రిజర్వేషన్లు అసలే అమలు కావని ఆయన గుర్తుచేశారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ హిందూ ధర్మంలోని కొన్ని లోపాలను విమర్శించినప్పటికీ, ఇస్లాం లేదా క్రైస్తవం వైపు వెళ్లకుండా శాంతి, అహింసలను ప్రబోధించే బౌద్ధ ధర్మాన్ని (బుద్ధం శరణం గచ్ఛామి) స్వీకరించారని ఆయన వివరించారు.

డాక్టర్ అంబేద్కర్, వీర సావర్కర్ మధ్య జరిగిన సంభాషణలను, లేఖలను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. హిందూధర్మంలో మాత్రమే తన దేవుడిని తాను విమర్శించే అధికారం, దేవుడు ఉన్నాడు లేదు అని స్వేచ్ఛగా ప్రశ్నించే వాక్ స్వాతంత్ర్యం ఉన్నాయని సావర్కర్ అంబేద్కర్‌కు రాసిన లేఖను ఆయన గుర్తుచేశారు. ఇతర మతాలు కట్టుబాట్లతో స్వేచ్ఛను హరిస్తాయని, విమర్శిస్తే వెలివేస్తాయని ఆయన వివరించారు. ప్రపంచంలో దాడులకు గురైన యూదులు, పార్సీలు, యజిడీలు, ఆఫ్ఘనీలకు ఆశ్రయం ఇచ్చి, వారి మతాచారాలను స్వేచ్ఛగా ఆచరించే అవకాశం కల్పించింది కేవలం



భారతదేశం, ఇక్కడి సనాతన ధర్మం మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు.

### మావోయిస్టులకు, ఉగ్రవాదులకు మద్దతిస్తే అరెస్టులే

భావప్రకటన స్వేచ్ఛ పేరుతో ఇష్టానుసారంగా మాట్లాడుతూ ఉగ్రవాదులకు, మావోయిస్టులకు మద్దతుగా నిలిచే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మాధవ్ హెచ్చరించారు. కమ్యూనిస్టులు, మావోయిస్టులు భారతదేశాన్ని చైనా రిపబ్లిక్‌లో భాగం చేయాలనే దురుద్దేశంతో 'రెడ్ కారిడార్' కుట్రలకు తెరతీశారని ఆరోపించారు. చైనాలో మావో జెడాంగ్ హయాంలో కోట్లాది మందిని ఊచకోత కోశారని, కోవిడ్ సమయంలో నిజాలు రాసే స్వేచ్ఛ కూడా అక్కడ లేదని, కానీ భారతదేశంలో ప్రధానిని సైతం ఇష్టమొచ్చినట్లు తిట్టే స్వేచ్ఛ ఉందని ఆయన విమర్శించారు.

ప్రధాని నరేంద్ర మోడీ తనపై వచ్చే విమర్శలను దీవెనలుగా భావించి, తన విజన్‌ను మరింత బలోపేతం చేసుకున్నారని, కానీ విమర్శ పేరుతో దేశద్రోహానికి పాల్పడితే (ఉదాహరణకు నక్సలిజాన్ని అంతం చేసే 'ఆపరేషన్ కగార్' ను వ్యతిరేకించడం, అఫ్జల్ గురుకు మద్దతు తెలపడం) సహించబోమని స్పష్టంచేశారు. యూట్యూబ్ ఛానెళ్లు, సోషల్ మీడియా వ్యూస్ కోసం దేశ వ్యతిరేక శక్తులకు వంతపాడే వ్యక్తులపై దేశద్రోహం కేసులు నమోదుచేసి, వారిని ఎక్కడున్నా అరెస్ట్‌చేసి తీరుతామని ఆయన కఠినంగా హెచ్చరించారు.



### డబుల్ ఇంజిన్ కాదు.. ఇది బుల్లెట్ ట్రైన్ సర్కార్!

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో అభివృద్ధిలో నూతన అధ్యాయాన్ని లిఖిస్తోందని మాధవ్ హర్షం వ్యక్తం చేశారు. దేశానికి వస్తున్న మొత్తం పెట్టుబడుల్లో 25 శాతం కేవలం ఆంధ్రప్రదేశ్ కే వస్తున్నాయని, ఇది డబుల్ ఇంజిన్ సర్కార్ మాత్రమే కాదని, 'డబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్' అని ఆయన అభివర్ణించారు. రాజధాని లేక అల్లాడుతున్న ఆంధ్రులకు అమరావతి నిర్మాణంతో ఒక శాశ్వత చిరునామా ఏర్పడుతోందని చెప్పారు. ఉత్తరాంధ్ర,



కోస్టల్ ఆంధ్రా, రాయలసీమ అనే తేడా లేకుండా అన్ని ప్రాంతాలకు బ్యాలెన్స్డ్ డెవలప్మెంట్ అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

### గ్రీన్ ఎనర్జీ - పారిశ్రామిక విప్లవం

భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా గ్రీన్ ఎనర్జీ రంగంలో ఆంధ్రప్రదేశ్ ప్రపంచానికే ఆదర్శంగా నిలవబోతోందని మాధవ్ చెప్పారు. ప్రత్యామ్నాయ ఇంధన వనరుల కోసం మన రాష్ట్రంలోనే రూ. 2 లక్షల కోట్లతో గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్టులకు అంకురార్పణ జరిగింది. గుజరాత్ తరహాలో సోలార్ ఎనర్జీని సమర్థవంతంగా వినియోగించుకునేలా రాష్ట్రంలో మూడు గ్రీన్ కారిడార్ల నిర్మాణం జరుగుతోంది. విశాఖపట్నంలో రాబోతున్న 6 గిగావాట్ల గూగుల్ డేటా సెంటర్‌కు సైతం గ్రీన్ ఎనర్జీని సరఫరా చేయనున్నారు.

కడపలో జేఎస్‌డబ్ల్యూ ఆధ్వర్యంలో ఎలాంటి కోల్ వాడకుండా, కేవలం గాలిలోని కార్బన్, హైడ్రోజన్, సోలార్ పవర్ వినియోగించి 'గ్రీన్ స్టీల్' తయారు చేసే వినూత్న వ్యవస్థ నిర్మాణం జరుగుతోంది. రాయలసీమ గుండా వెళ్లే ఆర్థిక కారిడార్ల వల్ల భవిష్యత్తులో డిఫెన్స్ రంగ వస్తువులు, ఫైటర్ జెట్లు సైతం పుట్టపర్తి నుంచి తయారై ఎగిరే అవకాశాలు వస్తున్నాయని వివరించారు. అర్సెలర్ మిట్టల్, నిప్పాన్ వంటి ప్రపంచ దిగ్గజ స్టీల్ కంపెనీలు ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నాయని తెలిపారు.

### విభజన హామీల అమలు - పోలవరం సాకారం

ఆంధ్రుల జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసేందుకు కేంద్రం రూ. 30 వేల కోట్లకు పైగా ఆర్థిక సహాయం అందించిందని మాధవ్ తెలిపారు. ప్రాజెక్టు ఎత్తును నిర్దేశిత 47 మీటర్ల మేర నిర్మించి, గ్రావిటీ ద్వారా అటు ఉత్తరాంధ్రకు, ఇటు రాయలసీమకు నీరందించే బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకుందని స్పష్టం చేశారు. నిర్వాసితుల పునరావాసం నూరు శాతం పూర్తవుతుందని హామీ ఇచ్చారు. రాష్ట్ర విభజన చట్టంలో "అసాధ్యం" అని పేర్కొన్న విశాఖ రైల్వే జోన్, కడప స్టీల్ ప్లాంట్లను సాధ్యం చేసిన ఘనత ప్రధాని మోడీకి, సీఎం చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని ఆయన కొనియాడారు. విశాఖపట్నం కేంద్రంగా సౌత్ కోస్టల్ రైల్వే జోన్ కల సాకారమైందన్నారు. గత ప్రభుత్వం కడప ఓబులాపురం మైనింగ్ పేరుతో నాణ్యమైన ఐరన్ ఓర్‌ను విదేశాలకు తరలించి రాయలసీమకు ద్రోహం చేసిందని, కానీ నేడు జేఎస్‌డబ్ల్యూ స్టీల్ ప్లాంట్ ద్వారా నిజమైన పెట్టుబడులు, ఉద్యోగాలు రాబోతున్నాయని ఆయన వివరించారు. సుమారు 14 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు ఇప్పటికే గ్రౌండ్ అయ్యాయని, మరో 9 లక్షల కోట్లు పైప్‌లైన్‌లో ఉన్నాయని మాధవ్ వెల్లడించారు. ఇంతటి భారీ సా–ధయిలో అభివృద్ధి జరుగుతుంటే, దాన్ని ఓర్వలేని ప్రతిపక్షాలు, విద్రోహ శక్తులు కుట్రలు పన్నుతున్నాయని, ప్రజల దృష్టిని మళ్లించి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నాయని ఆయన విమర్శించారు. ఇటువంటి దేశద్రోహ, అభివృద్ధి నిరోధక ఆలోచనలను రాష్ట్ర ప్రజలందరూ ఏకమై తిప్పికొట్టాలని, ఆ విచ్ఛిన్నకర శక్తులను తరిమికొట్టాలని పిలుపునిస్తూ పీవీఎన్ మాధవ్ తన ప్రసంగాన్ని ముగించారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు, సంస్కృత అకాడమీ చైర్మన్ శ్రీ ఆర్డి విల్సన్, భాజపా ప్రధాన కార్యదర్శులు దయాకర్‌రెడ్డ, నాగోతు రమేష్‌నాయుడు, మట్టా ప్రసాద్, లక్ష్మీప్రసన్న, భాజపా రాష్ట్ర ప్రధాన అధికార ప్రతినిధి శ్రీ జయప్రకాష్, అధికార ప్రతినిధులు రాష్ట్ర మీడియా కన్వీనర్ శ్రీ కిలారు దిలీప్ తదితరులు పాల్గొన్నారు.



నర్సాపురం - బెంగళూరు రైలును ప్రారంభిస్తున్న మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ

## తిరుపతిలో భాజపా

# రాష్ట్ర పదాధికారుల సమావేశం




భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పదాధికారులు, జిల్లా అధ్యక్షులు, జిల్లా ఇన్‌ఛార్జిల సమావేశం తిరుపతిలో జరిగింది. ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేసి ఆంధ్రప్రదేశ్‌లో పార్టీని మరింత బలోపేతం చేయాలని నాయకులు దిశానిర్దేశం చేశారు. భాజపా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పీవీఎన్ మాధవ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పార్టీ జాతీయ సహ సంఘటనా ప్రధాన కార్యదర్శి శ్రీ శివ ప్రకాష్‌జీ, రాష్ట్ర సంఘట నా ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. మధుకర్‌జీ, పార్లమెంట్ సభ్యులు శ్రీ పాకా వెంకట సత్యనారాయణ, శ్రీ సీఎం రమేష్, ఎమ్మెల్సీ శ్రీ సోము వీర్రాజుతో పాటు పలువురు సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. బూత్ స్థాయి నుండి పార్టీని మరింత పటిష్టం చేయడం, అలాగే మండలస్థాయి కమిటీల ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయడం ద్వారా సంస్థాగతంగా బలోపేతం కావడం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించి, వాటిని ప్రతి గడపకూ చేర్చడం. గ్రామ స్థాయి విస్తరణలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 14 వేల గ్రామాల్లో కమలం జెండా రెపరెపలాడేలా ప్రతి కార్యకర్త అంకితభావంతో, నిరంతరం పనిచేయాలని సూచించడం. ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా త్వరలో కార్యకర్తలకు ప్రత్యేక వర్క్‌షాప్‌లు నిర్వహించడం. పార్టీ సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు ఒక ప్రత్యేక వెబ్‌సైట్‌ను కూడా రూపొందించడం. జూలై 6వ తేదీన భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ గారి 125వ జయంతి ఉత్సవాలను రాష్ట్రవ్యాప్తంగా అత్యంత ఘనంగా నిర్వహించాలని తీర్మానించారు.





# ప్రతిగ్రామంలోనూ భాజపాకు మద్దతు పెరగాలి

## 'మన ఊరు - మన జెండా' రాష్ట్రస్థాయి వర్క్‌షాప్‌లో పీవీఎన్ మాధవ్ దిశానిర్దేశం

ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా అవతరించిన భారతీయ జనతా పార్టీ ఆశయాలను, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతి గ్రామానికి తీసుకెళ్లాలని రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పీవీఎన్ మాధవ్ పిలుపునిచ్చారు. 'మన ఊరు – మన జెండా' కార్యక్రమానికి సంబంధించిన రాష్ట్రస్థాయి వర్క్‌షాప్‌లో ఆయన కీలకమైన ప్రారంభోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశంలోని 21 రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న బీజేపీ, తన వినూత్న కార్యక్రమాలతో ప్రపంచం విస్తుపోయేలా చేస్తోందని అన్నారు. ఇతర ప్రాంతీయ, జాతీయ పార్టీలు సైతం బీజేపీ సంస్థాగత నిర్మాణాన్ని, పనితీరును చూసి నేర్చుకుంటున్నాయని, మన బద్ధ వ్యతిరేకులు సైతం మన విధానాలను అనుసరించే స్థాయికి పార్టీ ఎదిగిందని ఆయన సగర్వంగా పేర్కొన్నారు.

సంస్థాగత నిర్మాణంలో బూత్ స్థాయి కమిటీల ప్రాముఖ్యతను మాధవ్ నొక్కి చెప్పారు. శక్తి కేంద్రాలు, పన్నా ప్రముఖ్ వ్యవస్థల ద్వారానే పార్టీ క్షేత్రస్థాయిలో బలోపేతం అవుతుందన్నారు. ఇందుకు అస్సాం ముఖ్యమంత్రి హేమంత బిస్వ శర్మ కృషిని ఆయన ఉదాహరణగా వివరించారు. కాంగ్రెస్ నుంచి బీజేపీలో చేరిన ఆయన, పార్టీ సిద్ధాంతాలను అర్థం చేసుకుని, ఈశాన్య రాష్ట్రాల్లో పార్టీని అధికారంలోకి తీసుకు రావడంలో కీలకపాత్ర పోషించారన్నారు. ముఖ్యమంత్రి అయిన తర్వాత కూడా స్వయంగా సంస్థాగత నిర్మాణంపై దృష్టి పెట్టారని, గుజరాత్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో పర్యటించి అక్కడ పార్టీ పనిచేస్తున్న తీరును అధ్యయనం చేశారని తెలిపారు. డబ్బు, మందబలంతో కాకుండా.. బూత్ స్థాయి వ్యవస్థను పక్కా ప్రణాళికతో నిర్మించారు. ఆఫీసులో ఒకగది కేటాయించుకుని, ఎమ్మెల్యేలకు బాధ్యతలు అప్పగించి, మన్ కీ బాత్ కార్యక్రమాన్ని ప్రతి బూత్‌లో విజయవంతంగా అమలు చేశారని కొనియాడారు. కేవలం ఒకపిలుపుతో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ సభకు సుమారు రెండున్నర లక్షల మంది కార్యకర్తలు సొంత ఖర్చులతో తరలివచ్చేలా అస్సాంలో పార్టీనిర్మాణం జరిగిందని, అదే క్రమశిక్షణను ఇక్కడ కూడా సాధించాలన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం ఎన్డీయే కూటమి ప్రభుత్వం నడుస్తున్నప్పటికీ, బీజేపీ తన స్వంతంగా సంస్థాగత విస్తరణపై ప్రత్యేకదృష్టి సారించాల్సిన అవసరం ఉందని మాధవ్ స్పష్టం చేశారు. రాష్ట్రంలోని మొత్తం 14,000 గ్రామా



ల్లో బీజేపీ జెండా రెపరెపలాడాలని ఆకాంక్షించారు. అతిపేద కుటుంబంలోపుట్టి, ఎన్నో సవాళ్లను ఎదుర్కొని దేశప్రధాని స్థాయికి ఎదిగిన నరేంద్ర మోడీ జీవితం, ఆయన కఠోర పరిశ్రమ, క్రమశిక్షణ అందరికీ ఆదర్శప్రాయమన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ ప్రచారక్ గా, సంఘటనా మంత్రిగా, గుజరాత్ ముఖ్యమంత్రిగా పని చేసిన అనుభవంతో మోడీ అద్భుతమైన పాలన అందిస్తున్నారన్నారు. 2001లో గోద్రా ఘటన తర్వాత ఆయనను దోషిగా నిలబెట్టే ప్రయత్నం జరిగినా, పత్రికలు 'మౌత్ కీ సౌదా గర్' అని దూషించినా..వాటన్నింటినీ దాటుకుని గుజరాత్‌ను ప్రగతిపథంలో నడిపి దేశానికే ఆదర్శంగా నిలిపారని గుర్తుచేశారు. ఆ ట్రాక్ రికార్డుతోనే 2014లో పార్టీని ఒంటరిగా 282 సీట్లతో అధికారంలోకి తెచ్చారన్నారు.



## 'మన ఊరు - మన జెండా'

ప్రధాని అయిన వెంటనే తాను ఈ దేశానికి 'ప్రధాన సేవకుడిని' అని ప్రకటించుకున్న మోడీ, గ్రామాల సమగ్ర వికాసమే లక్ష్యంగా అడుగులు వేశారన్నారు. సామాన్యుల కష్టాలు తెలిసిన వ్యక్తిగా స్వచ్ఛ భారత్ ద్వారా ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మించడాన్ని మొదటి ప్రాధాన్యతగా తీసుకున్నారన్నారు. ఫైనాన్షియల్ ఇంక్లూజన్ కింద దేశంలో 60 కోట్ల మందికి అకౌంట్లు లేని పరిస్థితిని మార్చేందుకు 'జనధన్ యోజన' తెచ్చారన్నారు. ఇది పదేళ్ల ప్రక్రియ అని బ్యాంకర్లు చెప్పినా, కేవలం సింగిల్ పేజీ అప్లికేషన్, వేలిముద్ర ఆధారంగా ఆరు నెలల్లోనే కోట్ల ఖాతాలు తెరిపించిన ఘనత మోడీదన్నారు. ఉజ్వల గ్యాస్, జల్ జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ కుళాయి, పీఎం గరీబ్ కళ్యాణ్ ద్వారా ఉచిత బియ్యం, అత్యంత చవకైన భీమా పథకాలు, సుకన్య సమృద్ధి యోజన, ఇంద్రధనుష్ వ్యాక్సినేషన్.. ఇలా గర్భంలో ఉన్న శిశువు నుంచి వృద్ధాప్యం వరకు మనిషికి అవసరమైన ప్రతి దశలోనూ ప్రభుత్వం అండగా నిలిచే వ్యవస్థను మోడీ నిర్మించారని వివరించారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కేంద్రం పెద్దపీట వేస్తోందని మాధవ్ తెలిపారు. గ్రామంలో అడుగుపెట్టగానే కనిపించే సీసీ రోడ్లు, కాలువలు, వీధిదీపాలు, అంగన్వాడీ కేంద్రాలు, రైతు భరోసా కేంద్రాలు, పాఠశాలలు, స్మశాన వాటికలు, చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలు.. ఇవన్నీ ప్రధానంగా కేంద్ర ప్రభుత్వ నిధులతోనే నిర్మితమవుతున్నాయని స్పష్టం చేశారు. 14, 15వ ఆర్థిక సంఘం నిధులను నేరుగా పంచాయతీలకు అందించే వ్యవస్థను తీసుకువచ్చారన్నారు. జనధన్, ఆధార్, మొబైల్ (జీూవీ ట్రినిటీ) అనుసంధానం చేసి, డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ ఫర్ ద్వారా అవినీతికి తావులేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకే నగదు జమ చేస్తున్నారన్నారు. ఢిల్లీ నుంచి విడుదలైన నిధులు నేరుగా గ్రామాలకు చేరుతున్నాయని, ఈ వాస్తవాలను ధైర్యంగా ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ప్రతి బీజేపీ కార్యకర్తపై ఉందన్నారు.

'మన ఊరు - మన జెండా' అనేది కేవలం జెండా దిమ్మెలు కట్టే కార్యక్రమం కాదని, పార్టీ సిద్ధాంతాలను ప్రతి గడపకూ చేర్చడమని మాధవ్ ఉద్ఘాటించారు. బీజేపి జెండా, కమలం





గుర్తు వెనుక ఉన్న లోతైన అర్థాన్ని ఆయన విశ్లేషించారు. బురద (అజ్ఞానం) నుంచి వికసించే కమలం సమాజ వికాసానికి ప్రతీక అన్నారు. 'భారత్' అనే పదంలోనే 'భా' అంటే జ్ఞానం అని, 'రతి' అంటే దానిపట్ల అనురక్తి అని వివరిస్తూ.. జ్ఞానాన్ని అన్వేషించే జాతి మనదన్నారు. కమలంలోని ఐదు రేకులు పార్టీ నమ్మే 'పంచ నిష్ఠల'కు (జాతీయ సమైక్యత, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ, సర్వ ధర్మ సమభావన, అంత్యోదయ, విలువల కూడిన రాజకీయం) ప్రతిరూపాలన్నారు. బీజేపీ రాజకీయం దేశ నిర్మాణం కోసమేనని, "దేశం ముందు, పార్టీ తర్వాత, వ్యక్తి చివర" అనేదే మన విధానమని స్పష్టం చేశారు.

## 'మన ఊరు - మన జెండా'

బీజేపీ జెండాలోని కాషాయ రంగు సమర్పణకు, త్యాగానికి, సనాతన ధర్మానికి ప్రతీక అని, ఆకుపచ్చ రంగు సస్యశ్యామలమైన ప్రగతికి, లోక కళ్యాణానికి నిదర్శనమని మాధవ్ పేర్కొన్నారు. భారతీయ జనసంఘ్ కాలం నాటి దీపం గుర్తు వెనుక ఉన్న అజ్ఞానాన్ని పారద్రోలే ఆశయమే, నేటి కమలం గుర్తులోనూ ఉందని ఆయన గుర్తుచేశారు. అటువంటి పవిత్రమైన, ఉన్నతమైన సిద్ధాంతాలు, నిష్ఠలతో కూడిన మన జెండాను ప్రతిగ్రామంలో సగర్వంగా, అత్యంత పవిత్రంగా ఎగురవేయాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామాల్లోకి వెళ్లి ప్రజలందరినీ ఆత్మీయంగా పలకరించి, పార్టీ చేసిన అభివృద్ధిని వివరించి యువతను, మహిళలను, పెద్దలను పెద్దఎత్తున పార్టీలోకి ఆహ్వానించాలని, తద్వారా రాష్ట్రంలో పార్టీని మరింత బలోపేతం చేయాలని పీవీఎన్ మాధవ్ కార్యకర్తలకు ఉద్బోధించారు.



# యువతకు స్ఫూర్తి అల్లూరి సీతారామరాజు

## పాండ్రంగిలో విప్లవ వీరుల ఉద్యానవన నిర్మాణ ఆవశ్యకత

### అల్లూరి సీతారామరాజు జయంతి సభలో మాధవ్ వెల్లడి



"వందేమాతరం" అనే అద్భుతమైన నినాదంతోనే మన దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని, అల్లూరి సీతారామరాజు వంటి ఎందరో మహావీరులు ఇదే నినాదంతో తమ ప్రాణాలను సైతం దేశం కోసం బలిదానం చేశారని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పివిఎన్ మాధవ్ పేర్కొన్నారు. ఈ నినాదాన్ని పదే పదే గట్టిగా ఉచ్ఛరించడం ద్వారా ప్రతి భారతీయుడిలో, ముఖ్యంగా అల్లూరి వారసులైన పాండ్రంగి గ్రామస్తులలో దేశభక్తి ఉప్పొంగాలని ఆయన పిలుపునిచ్చారు. దేశం కోసం నిలబడిన ఆనాటి ఆతరం విప్లవ కారుల నుండి, నేటి ఈతరం యువత వరకు అందరికీ ఈ "వందేమాతరం" ఒక తారకమంత్రం కావాలని, అది భవిష్యత్తుకు మార్గనిర్దేశం చేసే సమర గీతం కావాలని ఆయన ఆకాంక్షించారు. విప్లవాగ్ని అల్లూరి సీతారామరాజు జన్మించిన పాండ్రంగి గ్రామంలో అడుగుపెట్టడం, ఆ పరిసర ప్రాంతాల్లో జన్మించడం ప్రతి ఒక్కరి పూర్వజన్మ సుకృతంగా ఆయన అభివర్ణించారు. అల్లూరి 129వ జయంతి సందర్భంగా పద్మనాభ మండలంలోని పాండ్రంగిలో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, జిల్లా కలెక్టరు ఎం.అభిషేక్ కిశోర్‌తో కలిసి వేడుకల్లో పాల్గొని ప్రసంగించారు. . తొలుత అల్లూరి పార్కులోని సీతారామరాజు విగ్రహానికి, అల్లూరి జనన గృహంలోని ఆయన మాతృమూర్తి సూర్యనారాయణమ్మ, సీతారామరాజుల విగ్రహాలకు గంటా, మాధవ్‌లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విప్లవ వీరుల ఉద్యానవనానికి భూమి పూజ చేశారు. అనంతరం మాధవ్ ఇలా ప్రసంగించారు.......

**గ్రామస్తుల చొరవ - భారతాంబ జాతర**

పాండ్రంగి గ్రామం దేశంలోనే అత్యంత ప్రసిద్ధి గాంచిన చారిత్రక ప్రాంతంగా వెలుగొందాలి. అక్కడికి వచ్చేవారు కేవలం ఏదో ఒక విగ్రహాన్ని చూసి వెళ్లిపోవడం కాకుండా, ఆ నేల మట్టి నుండి గొప్ప స్ఫూర్తిని పొందాలి. తమ జీవితాన్ని మాతృభూమి కోసం అంకితం చేసేంతటి స్ఫూర్తి ఆ వాతావరణంలో కలగాలి. అయితే, ప్రస్తుతం ఆయన తిరిగిన ప్రాంతాలన్నీ కూడా ఎలాంటి ఆదరణకు నోచుకోకుండా అనాథలుగా మిగిలి పోవడం అత్యంత బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు లేదా ప్రభుత్వ పెద్దలు ఎప్పుడో ఒకసారి వచ్చి మొక్కుబడిగా వేడుకలు చేసి వెళ్లడం కాకుండా, అల్లూరిని తమ సొంత బిడ్డగా భావించి, గ్రామస్తులే స్వచ్ఛందంగా పండుగ వాతావరణం నెలకొల్పాలని ఆయన సూచించారు. గొప్ప ఉద్దేశ్యంతోనే "భారతాంబ జాతర" అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

**చరిత్ర విస్మరణ - అల్లూరి వీర గాథ**

అల్లూరి సీతారామరాజు విద్యాభ్యాసం చేసిన





విశాఖపట్నంలోని కళాశాలలో కనీసం ఆయన చిత్రపటం కానీ, విగ్రహం కానీ లేకపోవడం చరిత్రపట్ల మనకున్న నిర్లక్ష్యానికి అద్దం పడుతోందని ఆయన విమర్శించారు. అల్లూరి నడయాడిన నర్సీపట్నం ప్రాంతాలవారికి కూడా ఆయన గొప్పదనం పూర్తిస్థాయిలో తెలియక పోవడం దురదృష్టకరం. ఈ పరిస్థితిని మార్చడానికే "అల్లూరి స్ఫూర్తి యాత్ర"ప్రారంభించామన్నారు.

## మన్యం విప్లవ పరంపర:

ఆగష్టు 22, 1922 వ తేదీ చరిత్రలో లిఖించదగ్గ రోజు. ఆ రోజున అల్లూరి సీతారామరాజు చింతపల్లి రక్షకభట నిలయంపై (పోలీస్ స్టేషన్) దాడి చేసి, అందులోని ఆయుధాలను, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకుని, తాను ఏమేమి తీసుకువెళుతున్నానో ఒక పద్దుల పుస్తకంలో స్వయంగా సంతకం చేసి మరీ వెళ్లారు. అదే విధంగా వరుసగా మూడు రోజుల్లో చింతపల్లి, కేడీ పేట, రాజవొమ్మంగి రక్షకభట నిలయాలపై ఎవరికీ ప్రాణహాని కలిగించకుండా దాడులు చేసి ఆయుధాలు సేకరించారు. అదే గొప్ప మన్య విప్లవానికి నాంది. 1924 మే 7వ తేదీన మంప సమీపంలోని ఒక నీటి మడుగులో స్నానం చేస్తుండగా అస్సాం సాయుధ దళాలు ఆయన్ని పట్టుకున్నాయి. చేతిలో ఎలాంటి ఆయుధాలు లేని సమయంలో ఆయన్ని ఒక నులక మంచానికి కట్టి, కొయ్యూరు తీసుకువెళ్లి ఒక చింతచెట్టుకు కట్టేసి అత్యంత పాశవికంగా కాల్చి చంపారు. అల్లూరి మృతదేహాన్ని చూస్తే వందల మంది కొత్త అల్లూరిలు పుట్టుకొస్తారనే భయంతో, రాత్రికి రాత్రే కేడీ పేట వద్ద వరాహ నదీ తీరంలో ఆయన దేహాన్ని అత్యంత రహస్యంగా దహనం చేశారు. ఆయన రక్తం చిందిన నేల నేటికీ సరైన ఆదరణకు నోచుకోలేదు, పైగా ఆయనను కట్టి చంపిన ఆ చింతచెట్టును కూడా కొంతమంది ఆకతాయిలు నరికేయడం చరిత్రపట్ల వారికి ఉన్న అవగాహనారాహిత్యాన్ని సూచిస్తోంది.

## భారతాంబ దేవాలయం - విప్లవ వీరుల ఉద్యానవనం

ఉత్తరాంధ్రలోని మూడు జిల్లాలకు కూడలిగా మారుతున్న భోగాపురం సమీపంలో ఒక అద్భుతమైన ఉద్యానవనాన్ని (పార్క్) నిర్మించాలని సంకల్పించాం. దాదాపు ఏడున్నర ఎకరాల సువిశాల ప్రాంగణంలో దేశంలో ఎక్కడా లేని విధంగా ఒక గొప్ప "భారతమాత దేవాలయాన్ని" నిర్మించారు. రాజకీయాలకు అతీతంగా స్థానిక శాసనసభ్యుల సహకారంతో ఈ నిర్మాణం జరుగుతుంది. అమ్మల గన్న అమ్మ అయిన ఆ భారతాంబ ప్రాంగణంలో దేశం కోసం ఉరికొయ్యలను ముద్దాడిన ఎందరో మహావీరుల విగ్రహాలను నెలకొల్పాలని ప్రణాళికలు రచించాం. మధ్యలో 25 అడుగుల ఎత్తైన అల్లూరి సీతారామరాజు కాంస్య విగ్రహాన్ని, ఒక అందమైన జలయంత్రాన్ని (ఫౌంటెన్) ఏర్పాటు చేయనున్నాం. సున్నపు గారతో చేసిన విగ్రహాలకు బదులుగా, శాశ్వతంగా నిలిచిపోయే కాంస్య విగ్రహాలను మాత్రమే ఇక్కడ ప్రతిష్ఠించనున్నాం.

## విస్మరించబడిన జాతీయ వీరుల త్యాగాలు

స్వాతంత్ర్యం అనేది ఆకాశం నుండి ఊడిపడలేదని, ఎందరో విప్లవ వీరుల రక్తతర్పణాల ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న ఈ స్వేచ్ఛ అని ఆయన స్పష్టం చేశారు. ఈ ఉద్యానవనంలో ఎందరో వీరుల చరిత్రలను కళ్ళకు కట్టేలా ప్రదర్శించనున్నారు. అల్లూరితో పాటు పోరాడి అరెస్టై, అండమాన్ లోని కాలాపానీ కారాగారంలో అత్యంత కఠిన కారాగార శిక్ష అనుభవించి, తిరిగి వచ్చిన మల్లుదొర 1952లో తొలి చట్టసభ ప్రతినిధిగా (ఎంపీ) గెలిచిన మహనీయుడుగా



పేర్కొన్నారు. అలాగే బటుకేశ్వర్ దత్, భగత్ సింగ్ 24 ఏళ్ల వయసులో, చెవిటి దొరల పాలన చేస్తున్న ఆంగ్లేయుల కళ్లు తెరిపించడానికి, చట్ట సభలో (పార్లమెంట్) అత్యంత ధైర్యంగా బాంబు లు వేసి ఉరికంబం ఎక్కిన వీరులుగా తెలిపారు. కేవలం పద్దెనిమిదేళ్ల వయసులో బసంత్ కుమార్ బిస్వాస్, భారతదేశ పరిపాలకుడైన (వైస్రాయ్) లార్డ్ హార్డింగ్ పై బాంబు దాడి చేసి పంతొమ్మిదేళ్లకు ఉరికొయ్యను ముద్దాడిన బాలుడు. రాస్ బిహారీ బోస్, సుభాష్ చంద్రబోస్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న భారతీయులను ఏకం చేసి ఐదు లక్షల మందితో జాతీయ సైన్యాన్ని (ఆజాద్ హింద్ ఫౌజ్) నిర్మించి ఆంగ్లేయుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన యోధులుగా వివరించారు. భారతదేశానికి స్వాతంత్ర్యం రాకముందే 1943 లోనే పోర్ట్ బ్లెయిర్ లో మువ్వన్నెల జెండాను ఎగరేసిన ఘనత వీరిదని శ్లాఘించారు. 1919 లో జలియన్ వాలా బాగ్ వద్ద జరిగిన పాశవిక మారణకాండలో, వేలాది మంది భారతీయులను కాల్చి చంపిన సంఘటనను కళ్లారా చూసిన ఉద్ధమ్ సింగ్, ఆ నేల మట్టిని చేతిలోకి తీసుకుని ప్రతిజ్ఞ చేశాడు. సరిగ్గా రెండు దశాబ్దాల తర్వాత 1940లో లండన్ నగరానికి వెళ్లి, ఆ మారణకాండకు కారణమైన డయ్యర్‌ను కాల్చి చంపి తనపగ తీర్చుకున్నాడని ఉద్వేగంగా పేర్కొన్నారు. చాఫేకర్ సోదరులు, రామ్‌ప్రసాద్ బిస్మిల్, అష్ఫాకుల్లా ఖాన్, చంద్రశేఖర్ ఆజాద్, కోడి



కత్తి కుమరన్ వంటి అసంఖ్యాక వీరుల గాథలను ఆయన పూసగుచ్చినట్లు వివరించారు.

కొంతమంది వ్యక్తులు, ఒకే కుటుంబం మాత్రమే స్వాతంత్ర్యం తెచ్చారనే భ్రమలను తొలిగించి, ఇలాంటి వేలాది మంది విప్లవ వీరుల చరిత్రను వెలికితీస్తున్న ప్రస్తుత జాతీయ నాయకత్వాన్ని ఆయన కొనియాడారు. అవకాశం ఉంటే ప్రధానమంత్రి గారిని సైతం ఈ ఉద్యానవన ప్రారంభోత్సవానికి ఆహ్వానిస్తామన్నారు. ఈ విప్లవ వీరుల గాథలను వివరించేందుకు దక్షిణ మండల సాంస్కృతిక సంఘం, సంస్కార భారతి ఆధ్వర్యంలో 60 మంది కళాకారులతో రూపొందించిన ఒక అద్భుతమైన నాటకాన్ని తిలకించాలని ఆయన కోరారు. చివరగా, రాజకీయాలకు, కులమతాలకు అతీతంగా ఈ జాతీయ భావజాలాన్ని ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు దేశం కోసం చేసిన త్యాగాలను భావితరాలకు తెలియజేసేలా ఆయన జన్మస్థలమైన పాండ్రంగిలో అల్లూరి మ్యూజియం, విప్లవ వీరుల ఉద్యానవనం ఏర్పాటు చేస్తామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ప్రకటించారు. పాండ్రంగిని ప్రతి ఒక్కరూ సందర్శించి స్ఫూర్తి పొందేలా మ్యూజియాన్ని తీర్చిదిద్దుతామన్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి అల్లూరి పేరు పెట్టడం కూటమి ప్రభుత్వం నిబద్ధతకు నిదర్శనమన్నారు. అల్లూరి జనన గృహాన్ని స్మారక మ్యూజియం గా మారుస్తామన్నారు. సభ చివరలో జిల్లా కలెక్టరు ఎం.అభిషేక్ కిశోర్ మాట్లాడుతూ, ఈ ప్రాంతాన్ని చారిత్రాత్మక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడానికి స్థానిక శాసనసభ్యులు, పెద్దలు తీసుకుంటున్న చొరవను ప్రశంసించారు. ముఖ్య మంత్రి ఆదేశాల మేరకు, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ద్వారా సుమారు రెండున్నర కోట్ల రూపాయల నిధులను మంజూరు చేశామని తెలిపారు. త్వరలోనే టెండర్ల ప్రక్రియను పూర్తిచేసి, వచ్చే సంవత్సరం జూలై 4వ తేదీ నాటికి ఈ ఉద్యానవన నిర్మాణ పనులను పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకు వస్తామని, ఇందుకు ప్రభుత్వ యంత్రాంగం తరపున పూర్తి సహకారం అందిస్తామని ఆయన హామీఇచ్చారు.



# నరేంద్ర మోడీ నాయకత్వ పటిమ - నిరంతర దేశ సేవ




## విజయవాడలో యువమోర్చా రాష్ట్రస్థాయి సమావేశం

యువమోర్చా రాష్ట్ర స్థాయి పదాధికారులు, జిల్లా అధ్యక్షుల సమావేశం విజయవాడలో జూన్ 14 న జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ విచ్చేయగా, యువమోర్చా రాష్ట్ర అధ్యక్షులు సునీల్ రెడ్డి సభకు అధ్యక్షత వహించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న యువతను జాతీయ భావాల వైపు మళ్లించడం, కేంద్ర ప్రభుత్వ సంక్షే మ పథకాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యంగా నాయకులు ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్య అతిథి, భాజపా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పీవీఎన్ మాధవ్ తన ప్రసంగాన్ని ప్రారంభిస్తూ వేదికపై ఉన్న యువజన విభాగ పర్యవేక్షకులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ అశోక్ రాజు, రాష్ట్ర సంఘటనా మంత్రి శ్రీ మధుకర్ జీ, పూర్వ అధ్యక్షులు మిట్టా వంశీ, రాష్ట్రప్రధాన కార్యదర్శులు హరికృష్ణ, ఆదిత్య, అజేష్ యాదవ్ లతో పాటు వివిధ జిల్లాల నుంచి వచ్చిన పదాధికారులకు, జిల్లా అధ్యక్షులకు హృదయపూర్వక నమస్కారాలు తెలియజేశారు. మాధవ్ తనప్రసంగంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అసాధారణ నాయకత్వ పటిమను కొనియాడారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారి అసాధారణ నాయకత్వ స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. మోడీ క్రమశిక్షణ, నిరంతర కృషి, పట్టుదల ప్రపంచంలోనే ఆయనను అగ్రగామి నాయకుడిగా నిలిపాయని, అది ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని ప్రశంసించారు. దేశంలోనే అత్యధిక కాలం, అంటే సుమారు 4,399 రోజులు ప్రధానమంత్రిగా సేవలందిస్తూ ఆయన సరికొత్త రికార్డు సృష్టించారని గుర్తుచేశారు.

తన పాతికేళ్ల రాజకీయ జీవితంలో ఒక్క అవినీతి మచ్చ లేకుండా, ఒక్క రోజు కూడా సెలవు తీసుకోకుండా దేశం కోసం శ్రమిస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. యువత నైపుణ్యాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ బృహత్తర పథకాలను మాధవ్ సోదాహరణంగా వివరించారు.

ప్రధానమంత్రి నైపుణ్య వికాసయోజన ద్వారా సుమారు రూ.3.5 లక్షల కోట్ల నిధులతో దేశ వ్యాప్తంగా యువతకు ఉపాధి నైపుణ్యాల్లో అత్యుత్తమ శిక్షణ అందిస్తున్నారన్నారు. దీనదయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ నైపుణ్యయోజన పథకం ద్వారా గ్రామీ ణ ప్రాంతాల నిరుద్యోగులకు వృత్తిపరమైన నైపు ణ్యాలు నేర్పించి ఉపాధి కల్పించడంగా వివరించారు. ముద్ర రుణ పథకం ద్వారా ఎటువంటి హామీ అవసరం లేకుండా శిశు, కిషోర్, తరుణ్ అంచెల్లో యువతకు రూ.10 లక్షల వరకు ఆర్థిక సహాయం అందుతుందని చెప్పారు. నూతన అంకురసంస్థల ప్రణాళిక అమలుద్వారా వ్యాపా రాలు, స్టార్టప్‌లు స్థాపించే యువతకు ప్రోత్సాహ కంగా రూ.50 లక్షల వరకు భారీ ఆర్థిక తోడ్పా టు అందిస్తున్నారని తెలిపారు.



ప్రతి జిల్లాలో ఎంపిక చేసిన ఒక యువకుడు, మహిళ, ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల ప్రతినిధులకు వ్యాపార నిధులు గా రూ.కోటి వరకు మంజూరు చేసి స్వయం ఉపాధిని ప్రోత్సహిస్తున్నట్లు వివరించారు. అగ్నివీర్ వ్యవస్థ ద్వారా 17 నుంచి 21 ఏళ్ల లోపు యువతకు సాయుధ దళాల్లో 4 ఏళ్ల పాటు సైనిక శిక్షణ ఇచ్చే ఈ విధానం ద్వారా ఇప్పటికే 2 లక్షల మంది అగ్నివీరులు సిద్ధమయ్యారని తెలి పారు. ప్రధానమంత్రి వృత్తిశిక్షణా కార్యక్రమం ద్వారా ఉన్నత చదువులు చదివినా ఆచరణాత్మక జ్ఞానం లేని విద్యార్థుల కోసం రూ.30,000 కోట్లతో 2 కోట్ల మందికి ప్రాయోగిక వృత్తి శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు.

ప్రధానమంత్రి పిలుపుని చ్చిన "అమ్మ పేరిట ఒక మొక్క" కార్యక్రమాన్ని ప్రతి సభలోనూ పవిత్ర సాంప్రదాయంగా చేపట్టాలని సూచించారు.

తాటి చెట్ల ఉద్యమం: తీరప్రాంతం, ప్రకృతి సమతుల్యతను కాపాడేందుకు శ్రీకాకుళం నుండి నెల్లూరు జిల్లా తడ వరకు 10 లక్షల తాటి చెట్లను నాటే బృహత్ ఉద్యమాన్ని చేపట్టనున్నట్లు సంచలన ప్రకటించారు. శ్యాంప్రసాద్ ముఖర్జీ, పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ వంటి మహనీయుల త్యాగాలను యువత స్మరించుకోవాలని మాధవ్ సూచించారు.

గోవా విముక్తి, కాశ్మీర్ విలీనం, అయోధ్యలో భవ్య రామమందిర నిర్మాణం వంటివి దేశ ఆత్మకు సంబంధించిన అంశాలని ఆయన గుర్తుచేశారు. సర్దార్ వల్లభభాయ్ పటేల్ 184 మీటర్ల ఎత్తైన ఐక్యతావిగ్రహం అఖండతకు ప్రతీక అన్నారు. 1940లో లండన్‌లో మరణించిన స్వతంత్ర సమరయోధుడు శ్యాంజీ కృష్ణ వర్మ అస్థికలను, మోడీ స్వయంగా స్వీడన్ వెళ్లి తెచ్చి గుజరాత్‌లోని మెహసానా నదిలో కలిపిన విషయాన్ని వివరించారు. 2047 నాటికి భారతదేశాన్ని ప్రపంచంలోనే అత్యున్నత 'వికసిత భారతం'గా మార్చడమే సంకల్పం కావాలన్నారు.

కేంద్ర సహకారంతో ఆంధ్రప్రదేశ్‌కు వచ్చిన సుమారు రూ.14 లక్షల కోట్ల పెట్టుబడులపై యువత అధ్యయనం చేయాలని కోరారు.




రైల్వే జోన్: విశాఖపట్నం కేంద్రంగా దక్షిణ తీర రైలు రవాణా మండలం ఏర్పాటు కావడం ఒక అరుదైన విజయం. 47 మీటర్ల ఎత్తుతో నిర్మిస్తున్న పోలవరం జాతీయ జలాశయానికి కేంద్రం 100 శాతం నిధులు అందిస్తున్న తీరును ప్రజలకు వివరించాలి. అమరావతి రాజధాని నిర్మాణంలో కేంద్రం పాత్రతో పాటు కృష్ణపట్నం వద్ద రూ.1.5 లక్షల కోట్లతో 1500 కంపెనీలతో రాబోతున్న 'కృషి సిటీ', విశాఖ ఐటీ సంస్థలు, కొప్పర్తి పారిశ్రామిక కేంద్రాల ప్రగతిని ప్రజలకు తెలియజేయాలని సూచించారు.

రాజకీయాల్లో 25 ఏళ్ల లోపు యువతులు చురుగ్గా పాల్గొని సమాజ సేవకు ముందుకు రావాలని మాధవ్ పిలుపునిచ్చారు. ప్రతిపక్షాలు కృత్రిమ మేధస్సు సదస్సుపేరిట చేసిన కుట్రలను సామాజిక మాధ్యమాల్లో యువజన విభాగం తిప్పికొట్టిన తీరును ఆయన అభినందించారు. ఆకర్షణీయమైన శీర్షికలతో దేశ వ్యతిరేక శక్తులపై గళం విప్పాలన్నారు. అలాగే, ఈ నెల 15వ తేదీ నుండి ప్రారంభం కానున్న 'ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం'లో కార్యకర్తలు క్రియాశీలకంగా వ్యవహరించాలని కోరారు. ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలోని 150 కుటుంబాలను వ్యక్తిగతంగా కలిసి, 18 ఏళ్లు నిండిన నవఓటర్లను నమోదు చేయించడంతో పాటు, మరణించిన ,దొంగ ఓట్లను తొలగించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం సాధించిన విజయాలపై బస్టాండ్లు, రైల్వే స్టేషన్ల లో వస్తు ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని సూచిస్తూ, "భారత్ మాతా కీ జై" నినాదంతో సభను ముగించారు.

## కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి: సునీల్ రెడ్డి

సమావేశంలో తొలుత సునీల్ రెడ్డి ప్రసంగిస్తూ, రాబోయే కాలంలో పార్టీ పరంగా చేపట్టవలసిన కార్యాచరణను వివరించారు. భవిష్యత్తులో ఆంధ్ర రాష్ట్ర యువతను జాతీయ విలువల వైపు ఆకర్షించేలా ప్రత్యేక ప్రణాళికలు సిద్ధంచేస్తున్నట్లు ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన అంకుర సంస్థల ప్రోత్సాహక పథకం, స్వయం ఉపాధి పెంపుదల పథకాల ద్వారా ఇప్పటికే లక్షలాది మంది లబ్ధి పొందుతున్నారని వివరించారు. ఈ సంక్షేమ పథకాలను గ్రామీణ స్థాయిలో ప్రతి ఒక్కరికీ అర్థమయ్యేలా వివరించాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందని ఆయన ఉద్ఘాటించారు. గతంలో నిర్వహించిన వివేకానంద జయంతి పరుగు పందెం, మత్తుపదార్థాలకు వ్యతిరేకంగా చేసిన యాత్రలు, పర్యావరణ దినోత్సవ వేడుకల విజయాలను ఈ సందర్భంగా గుర్తుచేశారు.

# దళిత వర్గాల ఆత్మగౌరవ రక్షణే బీజేపీ ధ్యేయం



## ఎస్సీ మోర్చా రాష్ట్ర పదాధికారుల సమావేశంలో పీవీఎన్ మాధవ్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దళిత సమాజంలో సామాజిక, ఆర్థిక సాధికారత తీసుకురావడమే లక్ష్యంగా ఎస్సీ మోర్చా శక్తివంచన లేకుండా పనిచేస్తోందని నాయకులు స్పష్టం చేశారు. విజయవాడ వేదికగా జరిగిన బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర పదాధికారుల, జిల్లా అధ్యక్షుల సమీక్షా సమావేశం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పీవీఎన్ మాధవ్ విచ్చేయగా, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పనతల సురేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా దళిత వర్గాల అభ్యున్నతి, మతమార్పిడి శక్తుల కుట్రల తిప్పి కొట్టడం, భవిష్యత్ కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించారు.

### దళితులకు చేరువైన బీజేపీ: పనతల సురేష్

సమావేశంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు పనతల సురేష్ మాట్లాడుతూ, పీవీఎన్ మాధవ్ రాష్ట్ర అధ్యక్షుడిగా విజయవంతంగా ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ఎస్సీ మోర్చా తరపున హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఆయన అద్భుతమైన సారథ్యంలో దళిత సమాజంలోని అన్ని ఉపకులాలకు పార్టీ సిద్ధాంతాలను చేరవేస్తున్నామని హర్షం వ్యక్తంచేశారు.

### అంత్యోదయ లక్ష్యం:

ప్రధాని నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన 'అంత్యోదయ' దార్శనికతతో, సమాజంలో అట్టడుగున ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందేలా 'సబ్కా సాత్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్' నినాదంతో పనిచేస్తున్నా మన్నారు. దళితులలో సరికొత్త ఆత్మవిశ్వాసాన్ని నింపడానికి మాధవ్ గారు ఎల్లప్పుడూ వెన్ను తట్టి ప్రోత్సహిస్తున్నారని కొనియాడారు. గత ఏడాది కాలంలో ఎస్సీ మోర్చా ద్వారా ఎన్నో ప్రతిష్ఠాత్మక కార్యక్రమాలు దిగ్విజయంగా చేపట్టామన్నారు. మహాకవి గుర్రం జాషువా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడంతో పాటు, మహిళా దినోత్సవం సందర్భంగా దాదాపు 10 వేల మంది దళిత మహిళా మున్సిపల్ కార్మికు లను సత్కరించి వారి సేవలను గుర్తించామన్నా రు. ఇతర రాజకీయ పార్టీల వలె దళితులను



కేవలం ఓటుబ్యాంకుగా వాడుకోకుండా, అంబేద్కర్ ఆశయాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్తున్న నిజమైన వారసులు బీజేపీ కార్యకర్తలేనని నిరూపించామన్నారు. ఈ ప్రయాణంలో తమకు మార్గనిర్దేశం చేస్తున్న రాష్ట్ర సంఘటనా మంత్రి మధుకర్, రాష్ట్ర ఇన్చార్జ్ నిర్మలా కిషోర్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

### ఎస్సీమోర్చా వినూత్న కార్యక్రమాలు: పీవీఎన్ మాధవ్

అనంతరం ముఖ్య అతిథి పీవీఎన్ మాధవ్ ప్రసంగిస్తూ, ఎస్సీ మోర్చా చేస్తున్న నిరంతర కార్యక్రమాల వల్ల దళితులు బీజేపీకి ఎంతో దగ్గరవుతున్నారని ప్రశంసించారు. దేశ నిర్మాణంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, బాబూ జగ్జీవన్ రామ్ చేసిన సేవలను ఈ సందర్భంగా ఆయన స్మరించుకున్నారు. ఎమర్జెన్సీ కాలంలో నియంతృత్వానికి వ్యతిరేకంగా పోరాడి, మొరార్జీ దేశాయ్ ప్రభుత్వంలో ఉప ప్రధానిగా దేశానికి జగ్జీవన్ రామ్ అందించిన సేవలను కొనియాడారు. రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో సుమారు 800 ప్రాంతాల్లో సంత్ రవిదాస్ జయంతి వేడుకలను అద్భుతంగా నిర్వహించడాన్ని ఆయన అభినందించారు. సమసమాజ స్థాపన కోసం పరితపించిన రవిదాస్ సందేశాన్ని నేటి తరానికి బలంగా తీసుకెళ్లడానికి, త్వరలోనే రాష్ట్రంలోని నాలుగు ప్రధాన ప్రాంతాలలో సంత్ రవిదాస్ ఆలయాలను నిర్మిస్తామని సంచలన ప్రకటన చేశారు. అంతరించిపోతున్న సాంప్రదాయ డప్పు కళను బతికించేందుకు ఎస్సీ మోర్చా చేసిన కృషి అభినందనీయమన్నారు. డప్పు కళను కేవలం చావు మేళానికే పరిమితం చేసే కుట్రలను తిప్పికొడుతూ, 10 వేల డప్పు కళాకారుల సంఘాలను గుర్తించి, దాదాపు 54 వేల మంది కళాకారులకు పెన్షన్‌అందేలా చేసిన ఘనత ఎస్సీ మోర్చాదేనని కొనియాడారు. విజయవాడలో నిర్వహించిన భారీ ఎగ్జిబిషన్, స్మృతివనం కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయన్నారు.




ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం నడుస్తున్న రాజకీయాలపై పీవీఎన్ మాధవ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. రాజకీయ పక్షాలు దళితులను కేవలం రాజకీయ పావులుగా వాడుకుంటూ, మతం కులాల పేరిట సమాజంలో తీవ్ర విభజన తెస్తున్నాయని ధ్వజమెత్తారు.

విదేశీనిధుల సహాయంతో రాష్ట్రాన్ని మత మార్పిడి ప్రయోగశాలగా మార్చే కుట్రలను ఎస్సీ మోర్చా తీవ్రంగా ఖండించాలన్నారు. దళిత క్రైస్తవులకు ఎస్సీ రిజర్వేషన్లు కావాలంటూ హిందూ దేవీదేవతలను దూషించే శక్తులను గట్టిగా నిలదీయాలని పిలుపునిచ్చారు. “మతం మారితే విశక్ష పోతుందని ప్రచారం చేసిన బిషప్‌లను ప్రశ్నించండి.. విశక్ష పోయినప్పుడు మళ్ళీ ఎస్సీ రిజర్వేషన్లు ఎందుకు అడుగుతున్నారో నిలదీయండి” అని స్పష్టం చేశారు.

### అంబేద్కర్ మార్గం

మతం మారితే దళితుల హక్కులు పూర్తిగా కాలరాయబడతాయని అంబే ద్కర్ ఆనాడే హెచ్చరించారని గుర్తుచేశారు. అందుకే ఆయన ఇస్లాం, క్రైస్తవ మతాలను తిరస్కరించి, అహింసా మార్గమైన బౌద్ధాన్ని స్వీకరించారన్నారు. జోగేంద్రనాథ్ మండల్ జీవితం ఒక పాఠంగా పేర్కొన్నారు. పాకిస్తాన్ మొదటి న్యాయశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన దళిత నేత జోగేంద్రనాథ్ మండల్, అక్కడ దళితులకు రక్షణ, హక్కులు లేకపోవడాన్ని చూసి తీవ్ర నిరాశతో తిరిగి భారత దేశానికి వచ్చేయడాన్ని గుర్తుచేశారు. కేవలం భారతీయ తత్వం, హిందూ ధర్మం మాత్రమే దళితుల హక్కులను, స్వేచ్ఛను కాపాడుతుందని స్పష్టం చేశారు.

### భవిష్యత్ కార్యాచరణ - వికసిత భారత్ లక్ష్యం

రాబోయే రోజుల్లో ప్రతి బీజేపీ కార్యకర్త దళిత వాడల్లో పర్యటించి, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని మాధవ్ దిశానిర్దేశం చేశారు. రాజమండ్రి, కడప వంటి ప్రాంతాల్లో ఎస్సీ మోర్చా ప్రదర్శించిన తెగువ, నిర్వహించిన భారీ కార్యక్రమాలు రాష్ట్రంలో రాబోయే రాజకీయ మార్పునకు సంకేతాలని అభివర్ణించారు. అంబేద్కర్ కలలుగన్న సమసమాజ స్థాపన సాకారం కావాలంటే కేవలం రాజకీయాల కోసమే కాకుండా, సామాజిక మార్పు కోసం ప్రతి ఒక్కరూ సైనికుడిలా శ్రమించాలని పిలుపునిచ్చారు. భవ్యమైన, వికసిత భారతదేశ నిర్మాణం కోసం, ధర్మ రక్షణకై కలిసికట్టుగా పోరాడుదామని పిలుపునిస్తూ “భారత్ మాతా కీ జై” నినాదాలతో సమావేశాన్ని ముగించారు.

# భాజపా రాష్ట్ర అధ్యక్షులుగా

# శ్రీ మాధవ్ వార్షిక ప్రస్థానం



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా శ్రీ పి.వి.ఎన్. మాధవ్ బాధ్యతలు స్వీకరించి ఒక సంవత్సరం పూర్తయింది. 2025 జూలై ఒకటిన బాధ్యతలు స్వీకరించాక నేటి వరకు ఈ పన్నెండు నెలల కాలంలో ఆయన చేసిన విశేష కృషితో రాష్ట్రవ్యాప్తంగా పార్టీ నూతన ఉత్తేజాన్ని సంతరించుకుంది. కేవలం సంస్థాగత వ్యవహారాలకే పరిమితం కాకుండా, పార్టీని సామాన్య ప్రజానీకంలోకి బలంగా తీసుకువెళ్లేందుకు ఆయన ఎన్నో వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. వికసిత్ భారత్ 2047 లక్ష్య సాధనకు అనుగుణంగా ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి దార్శనికతను రాష్ట్రంలో అమలు చేసే దిశగా అడుగులు వేశారు. జాతీయవాదం, సామాజిక న్యాయం, సాంస్కృతిక వైభవం, సమగ్ర అభివృద్ధి అనే నాలుగు మూలస్తంభాలపై ఈ కార్యక్రమాలను అద్భుతంగా తీర్చిదిద్దారు. యువతలో దేశభక్తిని రగిలించేందుకు అల్లూరి స్ఫూర్తి యాత్ర, యూత్ మారథాన్ వంటి స్ఫూర్తిదాయక కార్యక్రమాలు నిర్వహించారు. అణగారిన వర్గాల సాధికారత లక్ష్యంగా డాక్టర్ అంబేద్కర్, సంత్ గాడ్గే బాబా, గుర్రం జాషువా వంటి మహనీయుల జయంతులను ఘనంగా జరిపారు. సంచార జాతులు, చేతివృత్తులవారు, గిరిజనుల సంక్షేమం కోసం 'స్ఫూర్తి', 'సృష్టి', జనజాతీయ గౌరవ దివస్ వంటి వేదికలను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. మహిళా సాధికారత, రైతుల శ్రేయస్సు కోసం స్వస్థ నారీ, సహజ రైతు సదస్సు వంటి కార్యక్రమాలతో వారికి అండగా నిలిచారు. సాంప్రదాయ వృత్తులను గౌరవిస్తూ 'సంజీవిని స్వరం', 'సాంస్కృతిక వైభవం' ద్వారా ఆయా సామాజిక వర్గాలకు ఆత్మీయ భరోసా కల్పించారు. పార్టీ సంస్థాగత బలోపేతం కోసం 'మన ఊరు – మన జెండా', 'సారథ్యం' పేరిట రాష్ట్రవ్యాప్త పర్యటనలు నిర్వహించి కార్యకర్తలను సమన్వయం చేశారు. మన్ కీ బాత్ ద్వారా జాతీయ చైతన్యాన్ని, పండిట్ దీన్దయాల్ శిక్షణా శిబిరాలద్వారా కార్యకర్తలకు సైద్ధాంతిక పునాదిని అందించారు. వందే మాతరం 150 వసంతాల వేడుకలు, అటల్–మోడి సుపరిపాలనయాత్రల ద్వారా జాతీయ గౌరవాన్ని, పాలనా దార్శనికతను వాడవాడలా చాటారు. ఏకాత్మ మానవ దర్శనం సిద్ధాంతాన్ని పునఃస్మరిస్తూ విలువల ఆధారిత రాజకీయాలకు రాష్ట్రంలో పెద్దపీట వేశారు. 'జనతా వారధి' ద్వారా నేరుగా ప్రజల సమస్యలను ఆలకించి, ప్రభుత్వ యంత్రాంగం ద్వారా వాటి పరిష్కారానికి వారధిగా నిలిచారు. ఖాదీ సంతల ద్వారా స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహిస్తూ, ఆత్మనిర్భర్ భారత్ నిర్మాణానికి స్థానికంగా బలమైన చేయూతను అందించారు. సోషల్ మీడియా సమావేశాల ద్వారా డిజిటల్ యుగంలో యువతను, క్రియేటర్లను కేంద్ర బడ్జెట్, జాతీయ విధానాల వైపు ఆకర్షితులను చేశారు. సీనియర్ కార్యకర్తల సేవలను గుర్తిస్తూ జ్యేష్ఠ కార్యకర్తల సమ్మేళనం నిర్వహించి, వారి అనుభవాలను నేటి తరానికి మార్గదర్శకంగా నిలిపారు. ఇలా ప్రతివర్గాన్ని, ప్రతి ప్రాంతాన్ని కలుపుకుపోతూ ఈ ఒక్క సంవత్సరంలోనే ఎన్నో చారిత్రాత్మక కార్యక్రమాలకు శ్రీ పి.వి.ఎన్. మాధవ్ ప్రాణం పోశారు. ఆ 12 నెలల వ్యవధిలో పార్టీ క్షేత్రస్థాయిలో సాధించిన 24 ప్రభావశీల కార్యక్రమాల సంక్షిప్త సమాహారం.



## సారథ్యం

రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే శ్రీ పి.వి.ఎన్. మాధవ్ కార్యకర్తల్లో ఉత్సాహం నింపేందుకు "సారథ్యం" పేరిట రాష్ట్రవ్యాప్త ప్రేరణాత్మక పర్యటన చేపట్టారు. 2025 జూలై 27న కడపలో ప్రారంభమైన ఈ ఏడు దశల పర్యటన రాష్ట్రంలోని అన్ని జిల్లాలను విజయవంతంగా కవర్ చేస్తూ ముందుకు సాగింది. ప్రతి జిల్లాలో ఆర్ఎస్ఎస్ శాఖల సందర్శన, చాయ్ పే చర్చ, జిల్లా కార్యవర్గ సమావేశాలు, శౌర్య పురస్కార గ్రహీతల సత్కారం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. పార్టీ సంస్థాగత బలోపేతానికి, రాజకీయ చైతన్యానికి దిశానిర్దేశం చేసిన ఈ యాత్రకు క్షేత్రస్థాయిలో ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. జాతీయ అధ్యక్షులు శ్రీ జె.పి. నడ్డా 2025 సెప్టెంబరు 14న విశాఖపట్నంలో హాజరైన భారీ బహిరంగ సభతో ఈ చారిత్రాత్మక యాత్ర అంగరంగ వైభవంగా ముగిసింది.




## స్ఫూర్తి

సంచార, సెమీ-సంచార (డీఎన్టీ) జాతుల సమస్యల పరిష్కారం, సాధికారత లక్ష్యంగా బిజెపి ఆంధ్రప్రదేశ్ "స్ఫూర్తి" అనే ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టింది. డీఎన్టీ వర్గాల మేధావులు, నాయకులతో విజయవాడలో 2025 ఆగస్టు 3న నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో వారి ఆకాంక్షలపై లోతైన చర్చలు జరిపారు. అనంతరం ఆగస్టు 30న జరిగిన భారీ మహాసమ్మేళనంలో శ్రీ పి.వి.ఎన్. మాధవ్‌తో పాటు జాతీయ నాయకులు డాక్టర్ కె. లక్ష్మణ్, శ్రీ శివప్రకాష్ జీ పాల్గొన్నారు. దాసరి, గంగిరెద్దుల, వడ్డెర, పూసల తదితర అనేక అణగారిన వర్గాల ప్రజలు వేలాదిగా తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేశారు. డీఎన్టీ జాతుల సాంస్కృతిక వారసత్వాన్ని గౌరవించడంతో పాటు, వారి సమగ్ర అభివృద్ధికి బిజెపి అండగా ఉంటుందని ఈ సభ స్పష్టం చేసింది.

## సృష్టి

సంప్రదాయ చేతివృత్తుల కళాకారుల సంక్షేమం కోసం పీఎం విశ్వకర్మ యోజన స్ఫూర్తితో "సృష్టి" అనే అద్భుతమైన కార్యక్రమాన్ని ప్రారంభించారు. చేతివృత్తుల ప్రతినిధులతో శ్రీ పి.వి.ఎన్. మాధవ్ స్వయంగా సంప్రదింపులు జరిపి వారి సమస్యలను తెలుసుకుని దీనికి రూపకల్పన చేశారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా అమరావతి లో "సృష్టి - విశ్వకర్మ యజ్ఞోత్సవం" పేరిట సెప్టెంబరు 17న నిర్వహించిన భారీ సభ చేతి వృత్తుల వారికి కొత్త దిశను చూపింది. శతాబ్దాలుగా వస్తున్న సంప్రదాయ వృత్తులను కాపాడుకుంటూ, కళాకారులకు స్వావలంబన కల్పించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశం. ప్రజల నుంచి, మీడియా నుంచి ఈ చొరవకు విశేషమైన ప్రశంసలు దక్కాయి. ఇది వృత్తికారుల పట్ల పార్టీకి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం.



## గుర్రం జాషువా జయంతి

సామాజిక అసమానతలపై తనకలాన్ని ఆయుధంగా మలచుకున్న కవిసామ్రాట్ గుర్రం జాషువా జయంతిని పార్టీ అన్ని జిల్లాల్లో ఘనంగా నిర్వహించింది. కుల, మత వివక్ష లేని సమాజాన్ని ఆకాంక్షిస్తూ జాషువా అందించిన సాహిత్యం, ఆయన దేశభక్తిని అట్టడుగు వర్గాలకు పరిచయం చేశారు. జాషువా సిద్ధాంతాలను వక్రీకరిస్తున్న శక్తులకు సరైన సమాధానం చెబుతూ, దళిత మేధావులు, కవులు, కళాకారులను ఈ వేడుకల్లో భాగస్వాములను చేశారు. రాష్ట్ర అధ్యక్షులు మాధవ్‌తో పాటు కేంద్ర, రాష్ట్ర మంత్రులు, సాహితీవేత్తలు పాల్గొని జాషువాకు ఘనంగా నివాళులర్పించారు. అణగారిన వర్గాల సాధికారతకు కృషి చేస్తూనే, సరికొత్త సామాజిక వర్గాలకు పార్టీని మరింత చేరువ చేయడంలో ఈ వేడుకలు సఫలమయ్యాయి.





## ఖాదీ సంత

మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని ఆత్మనిర్భర్ భారత్ స్ఫూర్తితో రాష్ట్రంలోని ప్రధాన నగరాల్లో 'ఖాదీ సంత'లను అక్టోబరు 2, 3 తేదీల్లో అద్భుతంగా నిర్వహించారు. స్వదేశీ ఉత్పత్తులు, ఖాదీ, చేనేత, హస్తకళలను ప్రోత్సహించడం, స్థానిక కళాకారులకు ఉపాధి కల్పించడం ఈ సంతల ముఖ్య ఉద్దేశ్యం. ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రి శ్రీ శ్రీనివాసవర్మ, శ్రీ మాధవ్, క్రీడాకారిణి పి.వి. సింధు ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. కళాకారులు తమ ఉత్పత్తులను విక్రయించుకోవడంతో పాటు వివిధ ప్రభుత్వ పథకాల స్టాళ్ల ద్వారా ప్రజలకు విస్తృత అవగాహన కల్పించారు. "వోకల్ ఫర్ లోకల్" నినాదాన్ని నిజం చేస్తూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి, చేనేత కార్మికుల సాధికారతకు ఈ సంతలు గొప్ప వేదికలయ్యాయి.

## సంజీవిని స్వరం

సమాజంలో నాదస్వరం, ఆయుర్వేదం, ఆలయ సంప్రదాయాలను పరిరక్షిస్తున్న నాయీ బ్రాహ్మణుల సేవలను గౌరవిస్తూ "సంజీవిని స్వరం" కార్యక్రమం చేపట్టారు. ధన్వంతరి జయంతి సందర్భంగా తిరుపతిలో అక్టోబరు 18న జరిగిన ఈ ఆత్మీయ సభకు నాయీ బ్రాహ్మణ వర్గ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. శ్రీ పి.వి.ఎన్. మాధవ్, గాయని శ్రీమతి ఎం.ఎం. శ్రీలేఖ, ప్రజాప్రతినిధులు ఈ సభలో పాల్గొని వారి సాంస్కృతిక, ఆధ్యాత్మిక సేవలను కొనియాడారు. శతాబ్దాలుగా సమాజ ఆరోగ్యానికి, సంస్కృతికి నాయీ బ్రాహ్మణులు చేస్తున్న కృషికి గుర్తింపుగా పలువురు ప్రముఖులను ఘనంగా సత్కరించారు. అణగారిన వర్గాల సామాజిక గౌరవం, సాధికారత, సంక్షేమం పట్ల బీజేపీకి ఉన్న ప్రగాఢమైన చిత్తశుద్ధిని ఈ కార్యక్రమం స్పష్టంగా చాటింది.

## వందేమాతరం 150 ఏళ్లు

జాతీయ గేయం 'వందేమాతరం' రచించి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా కాకినాడలో 2025 నవంబరు 7న "వందేమాతరం 150" మహాసభను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించారు. స్వాతంత్ర్యోద్యమంలో లక్షలాది మందిలో స్ఫూర్తి రగిలించిన ఈ గేయం ప్రాముఖ్యతను ఈ వేదిక ద్వారా భావితరాలకు చాటిచెప్పారు. 1923లో కాకినాడలో వందేమాతరం గానాన్ని అడ్డుకునే ప్రయత్నం జరిగిన నేపథ్యాన్ని గుర్తుచేస్తూ, ఆ రహదారికి "వందేమాతరం మార్గ్" అని నామకరణం చేశారు. రాష్ట్ర అధ్యక్షులు శ్రీ మాధవ్, జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ రాధా మోహన్ దాస్ తదితరులు హాజరైన ఈ సభలో వేలాది మంది గొంతెత్తి గేయాలాపన చేశారు. జాతీయ గౌరవం, ఐక్యత, దేశభక్తి భావాలను ప్రజల హృదయాల్లో శాశ్వతంగా నిలిచిపోయేలా చేయడంలో ఈ కార్యక్రమం చారిత్రక ఘట్టంగా నిలిచింది.

## జనజాతీయ గౌరవ దివస్

దేశ సంస్కృతి, ప్రకృతి సంపదల పరిరక్షణలో గిరిజనుల విశేష సేవలకు గుర్తింపుగా 'జనజాతీయ గౌరవ దివస్'ను అత్యంత గౌరవప్రదంగా నిర్వహించారు. పాడేరులో జరిగిన కార్యక్రమంలో భగవాన్ బిర్సా ముండా 150వ జయంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహాన్ని ఒడిశా సీఎం శ్రీ మోహన్ చరణ్ మాంఝీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు శ్రీ మాధవ్‌తో పాటు పలువురు రాష్ట్ర మంత్రు లు, గిరిజన నాయకులు, పెద్ద సంఖ్యలో ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. గిరిజనుల విద్య, ఆరోగ్యం, అటవీ హక్కుల పరిరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను నాయకులు ప్రజలకు వివరించారు. గిరిజన



మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి సమగ్ర అభి వృద్ధిపట్ల బిజెపికి ఉన్న కట్టుబాటును ఈ వేడుకలు చాటిచెప్పాయి.



## ఏకాత్మ మానవదర్శన పునఃస్మరణ

పండిట్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ ప్రతిపాదించిన 'ఏకాత్మ మానవ దర్శనం' సిద్ధాంతానికి 60 ఏళ్లు పూర్తయిన సందర్భంగా విజయవాడలో జాతీయ సదస్సు నిర్వహించారు. ప్రస్తుత పాలన, దేశాభివృద్ధిలో ఈ సిద్ధాంతానికి ఉన్న ప్రాముఖ్యతను విశ్లేషించేందుకు సుమారు 900 మంది ప్రతినిధులతో ఈ మేధోమథనం సాగింది. కేంద్ర మంత్రులు, మేధావులు పాల్గొని భారతీయ సాంస్కృతిక విలువలు, సుపరిపాలనలో ఈ సిద్ధాంతం ఆవశ్యకతపై లోతైన చర్చలు జరిపారు. దీన్‌దయాల్ ఏ ప్రాంతంలోనైతే ఈ సిద్ధాంతాన్ని మొదట ప్రతిపాదించారో అక్కడే ఈ సదస్సును నిర్వహించడం దీనికి ప్రత్యేక చారిత్రక ప్రాధాన్యం తెచ్చింది. విలువలతో కూడిన, ప్రజా కేంద్రిత సమగ్ర అభివృద్ధిని సాధించేందుకు ఈ తత్వాన్ని క్షేత్రస్థాయికి తీసుకెళ్లాలన్న సంకల్పంతో ఈ సదస్సు విజయవంతమైంది.

## జ్యేష్ఠ కార్యకర్తల ఆత్మీయ సమావేశం

భారతీయ జనసంఘ్ కాలం నుండి బిజెపి ఆవిర్భావం వరకు పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన సీనియర్ కార్యకర్తలతో కంకిపాడులో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. పార్టీ పునాది వేసిన నాటి వారి కఠోర శ్రమ, ధైర్యం, నిబద్ధత నేటి యువ కార్యకర్తలకు ఎంతో స్ఫూర్తిదాయకమని ఈ సందర్భంగా కొనియాడారు. శ్రీ పి.వి.ఎన్. మాధవ్ అధ్యక్షతన జరిగిన ఈ సభకు మాజీ ఉపరాష్ట్రపతి శ్రీ ముప్పవరపు వెంకయ్యనాయుడు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్సీలు పాల్గొని జ్యేష్ఠ కార్యకర్తల రాజకీయ అనుభవాలను గౌరవించారు. "వారి అనుభవం – మనకు ఆదర్శం, వారి సేవ – మనకు శక్తి" అనే నినాదంతో సాగిన ఈ కార్యక్రమం కార్యకర్తల్లో నూతన ఉత్తేజాన్ని నింపింది.

## సహజ రైతు సదస్సు

పర్యావరణ హితమైన, రైతుల ఆదాయాన్ని పెంచే సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో కిసాన్ మోర్చా 'సహజ రైతు సదస్సు'ను నిర్వహించింది. ఈ సదస్సులో రైతులు, వ్యవసాయ నిపుణులు, విధాన నిర్ణేతలు పాల్గొని సేంద్రియ వ్యవసాయంలో ఉన్న అవకాశాలు, సవాళ్లపై విస్తృతంగా చర్చించారు. సహజ ఎరువుల లభ్యత, రుణ సదుపాయాలు, పంటల బీమా, ఆర్గానిక్ ఉత్పత్తుల మార్కెటింగ్ వంటి కీలక అంశాలపై ఆచరణాత్మక పరిష్కారాలు వెతికారు. నేల సారాన్ని కాపాడుతూ ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులను అందించే ఈవిధానం ద్వారా వ్యవసాయాన్ని సుస్థిరం చేయవచ్చని వక్తలు అభిప్రాయపడ్డారు. రైతుల సంక్షేమం, ఆహార భద్రత కోసం ప్రభుత్వ అనుకూల విధానాల రూపకల్పనకు మద్దతు పలుకుతూ ఈ సదస్సు వేదికగా నిలిచింది.



## అటల్-మోడి సుపరిపాలన యాత్ర

మాజీ ప్రధాని శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని రాష్ట్రవ్యాప్తంగా "అటల్–మోడి సుపరిపాలన యాత్ర"ను ఘనంగా నిర్వహించారు. అటల్ జీ పాలనలోని సంస్కరణలను, ప్రస్తుత మోదీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడమే లక్ష్యంగా ఈ బస్సు యాత్ర సాగింది. శ్రీ పి.వి.ఎన్. మాధవ్ నేతృత్వంలో డిసెంబరు 11న ధర్మవరంలో మొదలైన ఈ యాత్ర రాష్ట్రంలోని అన్ని జిల్లాల మీదుగా సాగి వాజ్‌పేయి జన్మదినం డిసెంబరు 25న అమరావతిలో భారీ సభతో ముగిసింది. బిజెపి నాయకులతో పాటు టీడీపీ, జనసేన కూటమి నేతలు, మంత్రులు పాల్గొని కూటమి




ఐక్యతను చాటిచెప్పారు. జాతీయ చైత న్యం, అభివృద్ధి, సుపరిపాలన పట్ల బిజెపికి ఉన్న నిబద్ధతను ఈ యాత్ర ద్వారా మారుమూల ప్రజలకు కూడా విజయవంతంగా చేరవేశారు.

## యూత్ మారథాన్

యువతకు ఆదర్శప్రాయుడైన స్వామి వివేకానంద జయంతి సందర్భంగా యువతను జాగృతం చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా "యూత్ మారథాన్" నిర్వహించారు. విశాఖ, రాజమండ్రి, విజయవాడ, తిరుపతి తదితర ప్రధాన నగరాల్లో జరిగిన ఈ పరుగులో వేలాది మంది యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. యువతలో ఆరోగ్యకరమైన జీవనశైలి, దేశభక్తి, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ పెంపొందించడం ఈ మారథాన్ యొక్క ప్రధాన ఉద్దేశ్యం. వివేకానందుని సేవా భావం, జాతీయ చైతన్యం నేటికీ ఆదర్శప్రాయమని, దేశ నిర్మాణంలో యువతదే కీలకపాత్ర అని నాయకులు దిశానిర్దేశం చేశారు. వికసిత్ భారత్ సంకల్పంలో యువతను క్రియాశీలక భాగస్వాములను చేయడంలో బిజెవైఎం చేస్తున్న కృషికి ఈ కార్యక్రమం ఒక గొప్ప ఉదాహరణ.

## సాంస్కృతిక వైభవం

కుమ్మరి సామాజిక వర్గపు చారిత్రక వారసత్వాన్ని గౌరవిస్తూ బిజెపి ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో "శాలివాహన చక్రవర్తి – కవయిత్రి మొల్ల" సాంస్కృతిక కార్యక్రమాన్ని నిర్వహించారు. విజయవాడలో మార్చి 22న జరిగిన ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన శ్రీ పి.వి.ఎన్. మాధవ్ కవయిత్రి మొల్ల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మానవ నాగరికత వికాసంలో మట్టి కళలకు ఉన్న ప్రాధాన్యతను, ఆ వృత్తికి చెందిన శాలివాహన చక్రవర్తి గొప్పతనాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. సంప్రదాయ వృత్తుల పరిరక్షణతో పాటే వెనుకబడిన వర్గాల సాధికారత, సంక్షేమానికి బిజెపి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. సాంస్కృతిక విలువల పరిరక్షణకు, సామాజిక సామరస్య సాధనకు పార్టీ చేస్తున్న కృషికి ఈ విశిష్ట కార్యక్రమం అద్దం పట్టింది.

## అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

భారతరత్న డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం జయంతిని బిజెపి మైనారిటీ మోర్చా ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలల్లో ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, శాస్త్రీయ దృక్పథం పెంపొందించేలా వ్యాసరచన, క్విజ్ పోటీలు, స్ఫూర్తిదాయక ప్రసంగాలు ఏర్పాటు చేశారు. ఒక సామాన్య కుటుంబం నుంచి రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన కలాం గారి అంకితభావం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని నాయకులు వివరించారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని నమ్మిన ఆయన సిద్ధాంతాలపై, "వింగ్స్ ఆఫ్ ఫైర్" వంటి ఆయన రచనలపై ప్రత్యేక చర్చలు జరిపారు. జాతీయ ఐక్యత, విద్యా ప్రగతి సాధనకు కృషి చేయడమే కలాం గారికి మనం అర్పించే నిజమైన నివాళి అని ఈ వేడుకల ద్వారా చాటిచెప్పారు.

## అంబేద్కర్ జయంతి వేడుకలు

ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో 135వ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను రాష్ట్ర వ్యాప్తంగా నెల రోజుల పాటు ఘనంగా నిర్వహించారు. డాక్టర్ అంబేద్కర్ ప్రబోధించిన సామాజిక న్యాయం, సమానత్వం, సాధికారత సందేశాలను అన్ని వర్గాల ప్రజలకు విస్తృతంగా చేరవేశారు. ఇందులో భాగంగా యువత, అణగారిన వర్గాల కోసం క్రీడా, సాంస్కృతిక పోటీలు, ఆరోగ్య శిబిరాలు, సామాజిక సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రధాని మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పించారు. సామాజిక సామరస్యం, స్వయం



సమృద్ధ భారత నిర్మాణం పట్ల బిజెపికి ఉన్న అంకితభావాన్ని ఈ వేడుకలు ప్రతిబింబించాయి.

### అంతర్జాతీయ మహిళా దినోత్సవం

"ఆరోగ్యకరమైన మహిళ – సాధికార కుటుంబం" అనే ప్రధాన ఇతివృత్తంతో బిజెపి మహిళా మోర్చా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించింది. మహిళలు ఆరోగ్యంగా, ఆర్థికంగా స్థిరపడినప్పుడే కుటుంబాలు బలోపేతమై తద్వారా పటిష్టమైన దేశ నిర్మాణం జరుగుతుందని వక్తలు వివరించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గర్భధారణ సంరక్షణ, పోషకాహార పంపిణీ, ఉపాధి అవకాశాలు వంటి అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. సురక్షిత మాతృత్వం, చట్టపరమైన రక్షణ, మానసిక శ్రేయస్సు, సామాజిక స్వావలంబన అనే ఐదు కీలక అంశాలపై సదస్సులో ప్రత్యేకంగా చర్చించారు. మహిళల ఆరోగ్యం, సాధికారత కేవలం వారి వ్యక్తిగత విషయం మాత్రమే కాదని, అది దేశ ప్రగతికి మూలస్తంభమని ఈ కార్యక్రమం ద్వారా ఉద్ఘాటించారు.

### మన్ కీ బాత్

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ జాతిని ఉద్దేశించి ప్రసంగించే అత్యంత ప్రజాదరణ పొందిన ప్రజా సంభాషణ కార్యక్రమమే 'మన్ కీ బాత్'. దీని ద్వారా దేశంలోని మారుమూల ప్రాంతాల్లో అజ్ఞాతంగా సేవలందిస్తున్న ఎంతో మంది స్ఫూర్తిదాయక వ్యక్తులను దేశానికి పరిచయం



చేస్తున్నారు. వినూత్న ఆలోచనలు, సామాజిక సేవా కార్యక్రమాలను ప్రోత్సహిస్తూ ప్రజల్లో జాతీయ అభివృద్ధిపట్ల బాధ్యతను మోదీ పెంపొందిస్తున్నారు. రాష్ట్ర పార్టీ శ్రేణులు ప్రతి నెలా ఈ కార్యక్రమాన్ని సామూహికంగా వీక్షిస్తూ, అందులోని స్ఫూర్తిదాయక అంశాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్తున్నారు. ఈ కార్యక్రమం పౌరులలో నూతన ఉత్తేజాన్ని, జ్ఞానాన్ని నింపుతూ వికసిత్ భారత్ నిర్మాణంలో వారిని ప్రత్యక్ష భాగస్వాములను చేస్తోంది.

### అల్లూరి స్ఫూర్తి యాత్ర

యువతలో జాతీయవాద స్ఫూర్తిని, దేశభక్తిని రగిలించేలక్ష్యంతో బిజెవైఎం ఆధ్వర్యంలో 'అల్లూరి స్ఫూర్తి యాత్ర'ను ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పి.వి.ఎన్. మాధవ్ గారి నాయకత్వంలో నర్సీపట్నం నుండి ప్రారంభమైన ఈ భారీ బైక్ ర్యాలీ 80 కిలోమీటర్లకు పైగా ఉత్సాహంగా సాగింది. ఈ యాత్రలో భాగంగా అల్లూరి సీతారామరాజు చరిత్రతో ముడిపడిన అనేక చారిత్రక ప్రదేశాలను సందర్శించి ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. పార్టీ కార్యకర్తలతో పాటు గిరిజన యువత పెద్ద సంఖ్యలో పాల్గొని, గిరిజన వర్గాల సాధికారత పట్ల తమ నిబద్ధతను చాటిచెప్పారు. అల్లూరి త్యాగాలు భావితరాలకు ఆదర్శంగా నిలవాలని, చారిత్రక ప్రదేశాలను సంరక్షించుకోవాలని ఈ సందర్భంగా మాధవ్ పిలుపునిచ్చారు.



### జనతా వారధి

ప్రజలకు, ప్రభుత్వ యంత్రాంగానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యంగా 'జనతా వారధి' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్లు, పోలీసు, రెవెన్యూ కార్యాలయాల్లో ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులు స్వీకరించేలా ఈ కార్యక్రమం అమలవుతోంది. ప్రజలు తమ సమస్యలను సులభంగా నమోదు చేసుకోవడానికి కియోస్క్ కేంద్రాలను ఏర్పాటు చేసి, వాట్సాప్ ద్వారా పురోగతిని తెలుసుకునే అవకాశం కల్పించారు.

పారదర్శకతతో పాటు, నిర్దిష్ట కాలపరిమితిలో సమస్యలను పరిష్కరించడంపై ఈ విధానంలో ప్రత్యేక దృష్టి సారించారు. ఈ ప్రత్యక్ష అనుసంధానం ద్వారా ప్రభుత్వ పాలనపై ప్రజల సంతృప్తి మెరుగుపడటంతో పాటు పాలనా సామర్థ్యం




కూడా గణనీయంగా పెరిగింది.

## మన ఊరు - మన జెండా

బిజెపి 47వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్రవ్యాప్తంగా "మన ఊరు – మన జెండా" కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించారు. రాష్ట్రంలోని 26 జిల్లాల్లోని 944 మండలాల్లో పార్టీ కార్యాలయాల వద్ద, కార్యకర్తల ఇళ్లపై బిజెపి జెండాలను ఎగురవేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ప్రతి గ్రామంలో జెండా స్తంభాలను ఏర్పాటు చేసి, వాటిపై క్యూఆర్ కోడ్‌లను ముద్రించడం ఈ కార్యక్రమం యొక్క ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా స్థానిక కార్యకర్తల వివరాలతో పాటు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల సమాచారాన్ని ప్రజలు సులభంగా తెలుసుకోవచ్చు. శ్రీ పి.వి.ఎన్. మాధవ్ చేతుల మీదుగా ప్రారంభమైన ఈ వినూత్న కార్యక్రమం గ్రామ స్థాయిలో పార్టీని ప్రజలకు మరింత చేరువ చేసింది.

## ఇన్‌ఫ్లుయెన్సర్స్ సమావేశాలు

కేంద్ర బడ్జెట్ లక్ష్యాలను యువతకు వివరించేందుకు రాష్ట్ర సోషల్ మీడియా విభాగం ఆధ్వర్యంలో ఇన్‌ఫ్లుయెన్సర్స్ సమావేశాలు ఘనంగా నిర్వహించారు. విశాఖ, విజయవాడ, తిరుపతి, రాజమండ్రి నగరాల్లో జరిగిన ఈ సభల్లో డిజిటల్ క్రియేటర్లు, జెన్–జీ యువత అత్యుత్సాహంగా పాల్గొన్నారు. శ్రీ పి.వి.ఎన్. మాధవ్‌తో పాటు కేంద్ర మంత్రి శ్రీ జితేంద్ర సింగ్, ఎంపీ శ్రీమతి పురందేశ్వరి తదితరులు పాల్గొని డిజిటల్ మాధ్యమాల ప్రాముఖ్యతను వివరించారు. వికసిత్ భారత్ 2047 లక్ష్యాలు, బడ్జెట్ ద్వారా యువత, మహిళలకు లభించే ఉపాధి అవకాశాలపై ఈ సమావేశాల్లో విస్తృతంగా చర్చించారు. ప్రభుత్వ పథకాలను సానుకూల దృక్పథంతో ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఈ డిజిటల్ సమావేశాలు అత్యంత సమర్థవంతమైన వేదికలుగా నిలిచాయి.

## సంత్ గాడ్గే బాబా జయంతి

సామాజిక సంస్కర్త, మానవతావాది అయిన సంత్ గాడ్గే బాబా 150వ జయంతిని బిజెపి ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించారు. పరిశుభ్రత, సామాజిక సమానత్వం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా ప్రజలకు వివరించారు. వేడుకల్లో భాగంగా పలు ప్రాంతాల్లో స్వచ్ఛంద పరిశుభ్రత కార్యక్రమాలు, సామాజిక సాధికారతపై ప్రత్యేక చర్చావేదికలు ఏర్పాటు చేశారు. పేద, వెనుకబడిన వర్గాల సాధికారత కోసం ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని వక్తలు పిలుపునిచ్చారు. గాడ్గే బాబా ఆదర్శాలను ప్రచారం చేస్తూ, సమగ్ర సమాజ నిర్మాణానికి కృషి చేస్తామని ఓబీసీ మోర్చా నాయకులు ఈ వేదికగా ఉద్ఘాటించారు.

## ప్రశిక్షణ మహా అభియాన్

పోలింగ్ బూత్ స్థాయి నుండి కార్యకర్తలను సమర్థవంతమైన నాయకులుగా తీర్చిదిద్దేందుకు ఈ శిక్షణా మహా అభియాన్‌ను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించారు. రాష్ట్రంలోని 26 జిల్లాల్లో సుమారు 206 సెషన్ల ద్వారా 4,400 మందికి పైగా కార్యకర్తలకు పార్టీ సిద్ధాంతాలు, నాయకత్వ లక్షణాలపై లోతైన శిక్షణ ఇచ్చారు. సైద్ధాంతిక అంశాలతో పాటు సోషల్ మీడియా వినియోగం, ప్రజా సంబంధాలు, సంస్థాగత నైపుణ్యాలపై ప్రాక్టికల్ వర్క్‌షాపులు జరిపారు. మహిళా కార్యకర్తలు సైతం విశేషంగా పాల్గొన్న ఈ శిక్షణా శిబిరాల చివరలో అవగాహనను అంచనా వేసేందుకు ప్రత్యేక పరీక్షలు కూడా నిర్వహించారు. క్షేత్రస్థాయిలో పార్టీ సంస్థాగత సామర్థ్యాన్ని పటిష్టం చేయడంలో ఈ క్రమబద్ధమైన శిక్షణా విధానం అత్యంత కీలక పాత్ర పోషించింది.



# జిల్లా ఇన్‌ఛార్జిల నియామకం

భాజపా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పీవీఎన్ మాధవ్ రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు ఇన్‌ఛార్జిలను నియమించారు. పార్టీ సిద్ధాంతాలను క్షేత్రసా-థయికి తీసుకెళ్లడం, బూత్ కమిటీల బలోపేతం, సంస్థాగత విస్తరణ, సభ్యత్వ నమోదు, ప్రజా సమస్యలపై ఉద్యమాలు, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రచారం, పార్టీ కార్యక్రమాల సమన్వయం వంటి బాధ్యతలను జిల్లా ఇన్‌ఛార్జిలు నిర్వహించనున్నారు. జిల్లా ఇన్‌ఛార్జులు జిల్లా అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర నాయకులు, వివిధ మోర్చాల నాయకులతో సమన్వయం చేసుకుంటూ పార్టీని మరింత బలోపేతం చేస్తారు.

జిల్లా ఇన్‌ఛార్జిల నియామకం

పార్వతీపురం మన్యం: పోలిమేర శ్రీనివాసరావు

అల్లూరి సీతారామరాజు: పుట్ట గంగయ్య

పోలవరం: గాదె శ్రీనివాసరావు

శ్రీకాకుళం: రవీందర్ రెడ్డి మేడపాటి



విజయనగరం: ఎన్. విజయానంద రెడ్డి

విశాఖపట్నం: రెడ్డి పావని

అనకాపల్లి: ఏపీఆర్ చౌదరి

కాకినాడ: ఆకుల శ్రీధర్

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ: కరంకి శ్రీనివాస్

తూర్పు గోదావరి: బుద్ధా లక్ష్మీనారాయణ

పశ్చిమ గోదావరి: శ్రీదేవి రేలంగి

ఏలూరు: రామ్ కుమార్ చిలుకూరి

కృష్ణా: భోగిరెడ్డి ఆదిలక్ష్మి

ఎన్‌టీఆర్: వెంకట సుబ్బారావు నార్ని (తాతాజీ)

గుంటూరు: వైవీఆర్ మోహన్ (దొరబాబు)

పల్నాడు: తొగంటి శ్రీనివాస్ (జిల్లా ఇన్‌ఛార్జి), ఆవుల నాగేంద్ర కుమార్ యాదవ్ (జిల్లా కో-ఇన్‌ఛార్జి)

బాపట్ల: గాజుల వెంకయ్య నాయుడు

ప్రకాశం: జి. భరత్ కుమార్

మార్కాపురం: కొక్కెర శ్రీనివాస్ యాదవ్

ఎస్‌పీఎస్‌ఆర్ నెల్లూరు: చంద్రశేఖర్ భీమినేని

తిరుపతి: పీవీ కృష్ణారెడ్డి

చిత్తూరు: కేవీ లక్ష్మీనారాయణ రెడ్డి

అన్నమయ్య: టీడీ వరప్రసాద్

కడప: కొల్లా చిట్టిబాబు

శ్రీ సత్యసాయి: కునిగిరి నీలకంఠ

అనంతపురం: బెస్త చంద్రప్ప

కర్నూలు: సందిరెడ్డి శ్రీనివాసులు

నంద్యాల: పీడీ పార్థసారథి (జిల్లా ఇన్‌ఛార్జి), అంబిలి కాశీ విశ్వనాథ్ (జిల్లా కో-ఇన్‌ఛార్జి)

## మరో 175 ఎంబీబీఎస్ సీట్లకు అనుమతి..

ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ వైద్య కళాశాలలకు అదనంగా 175 ఎంబీబీఎస్ సీట్లను కేటాయించినట్లు వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి శ్రీసత్యకుమార్ యాదవ్ తెలిపారు. ఈ మేరకు నేషనల్ మెడికల్ కమిషన్ లెటర్ ఆఫ్ పర్మిషన్ జారీ చేసినట్లు వెల్లడించారు. పిడుగురాళ్ల ప్రభుత్వ వైద్య కళాశాలకు 100 ఎంబీబీఎస్ సీట్లు, విజయవాడ ప్రభుత్వ సిద్ధార్థ వైద్య కళాశాలకు అదనంగా 75 సీట్లు మంజూరయ్యాయని తెలిపారు.

దీంతో ఏపీలో వైద్య విద్య అవకాశాలు మరింత పెరగనున్నాయని మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు. ఈ విద్యా సంవత్సరంలోనే రాష్ట్రంలోని నాలుగు ప్రభుత్వ వైద్య కళాశాలల్లో కలిపి 325 అదనపు ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులోకి



వచ్చినట్లు మంత్రి తెలిపారు. అలాగే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ వైద్య కళాశాలల్లో మొత్తం 505 అదనపు సీట్లు పెరిగినట్లు పేర్కొన్నారు. ప్రైవేట్ వైద్య కళాశాలల్లో కూడా 550 అదనపు ఎంబీబీఎస్ సీట్లు మంజూరయ్యాయని చెప్పారు. దీంతో కూటమి ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలు కలిపి మొత్తం 1,055 అదనపు సీట్లు అందుబాటులోకి వచ్చాయని వెల్లడించారు. ఈ నిర్ణయం వల్ల నీట్ మెరిట్ విద్యార్థులకు భారీ ఊరట లభించనుందని మంత్రి సత్యకుమార్ వ్యాఖ్యానించారు. ముఖ్యంగా ప్రైవేట్ వైద్య కళాశాలల్లో పేద, మధ్యతరగతి విద్యార్థులకు ప్రయోజనం చేకూరేలా కన్వీనర్ కోటాలో 50 శాతం సీట్లు అందుబాటులో ఉండటం మరింత ఉపయుక్తంగా మారనుందని తెలిపారు. ఏపీలో వైద్య విద్యా అవకాశాలను విస్తరించడంతో పాటు, భవిష్యత్తులో వైద్యుల కొరతను తగ్గించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని వెల్లడించారు. ఈ అదనపు సీట్లతో మరి కొంతమంది విద్యార్థులు తమ వైద్య విద్య కలను సాకారం చేసుకునే అవకాశం పొందనున్నారని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

# శ్యామ ప్రసాద్ ముఖర్జీ నివాళి - బెంగాల్ లో బిజెపి గెలుపు






**ఎన్. మధుకర్ జీ,**
**బీజేపీ రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి**

దేశ స్వాతంత్ర్యం తరువాత బెంగాల్ ప్రజలు మళ్లీ అమితానందంతో సంబరాలు చేసుకుంటున్న సంవత్సరమిది. దేశ స్వాతంత్ర్య సమరానికి దిక్సూచిగా నిలిచిన మహనీయులు, జాతీయవాదులు, సామాజిక సంస్కర్తలు, వారి త్యాగం, వారి భావజాలం, వారి మార్గదర్శకత్వాన్ని విదేశీ అరువు భావజాల ఆధారిత ప్రభుత్వాలు కాలక్రమేణా మరుగునపరిచాయి. వారి నిరంకుశ పాలనలను చూసి విసిగివేసారిపోయిన బెంగాల్ ప్రజలు తమ వారసత్వం ఎంత గొప్పదో, దేశ సరిహద్దుల విషయంలో, దేశ సమైక్యతలో తమ బాధ్యత ఎంత కీలకమో గ్రహించారు. గతంలో జరిగిన రాజకీయ పొరపాట్లను సరిదిద్దుకుంటూ జాతీయవాద ప్రధాన స్రవంతిలో కలవాలన్న ఆలోచనను ఓటు రూపంలో ప్రదర్శించిన బెంగాల్ ప్రజల ఆకాంక్షకు ప్రతిరూపమే 2026 బెంగాల్ ఎన్నికల ఫలితం.

1977లో బెంగాల్ ప్రజలు విదేశీ భావజాల ప్రభావంలో కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారు. దాదాపు 34 వత్సరాల తర్వాత, 2011లో ఆ పాలన నుంచి బయటపడినా, ప్రత్యామ్నాయంగా ఎంచుకున్న రాజకీయ శక్తులు కూడా భారత జాతీయ ప్రయోజనాలకు విరుద్ధంగా, విదేశీ ప్రభావాలకు అనుకూలంగా, దేశ వ్యతిరేక శక్తులకు అండగా నిలుస్తున్నాయనే వాస్తవం ప్రజలకు క్రమంగా అర్థమైంది. ఈ అవగాహన 2026 నాటికి మరింత స్పష్టమైంది. ఫలితంగా, నిద్రాణంగా ఉన్న జాతీయ భావం మేల్కొని, భావజాల మార్పు పట్ల ఆకాంక్ష పెరిగి, భారతీయ జనతా పార్టీ విజయానికి బాట వేసింది.

2026లో పశ్చిమ బెంగాల్‌లో సువేందు అధికారి నాయకత్వంలో ఏర్పడిన భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం కేవలం ఒక ఎన్నికల విజయంగా మాత్రమే కాకుండా, భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీ గారి 125వ జయంతి సందర్భంగా ఆయనకు ప్రజలు సమర్పించే గొప్ప నివాళిగా భావించవచ్చు. ఇది కేవలం ఒక ప్రభుత్వ మార్పుగా మాత్రమేకాక డా. శ్యామ ప్రసాద్ జీ జీవితాంతం ప్రతిపాదించిన జాతీయవాద భావజాలానికి లభించిన ప్రజా మద్దతుగా చూడవచ్చు.

భారతదేశ చరిత్రలో అధికార పదవులను దేశసేవకు సాధనంగా భావించిన మహనీయులు కొద్దిమందే ఉన్నారు. అలాంటి మహనీయుల్లో డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ పేరు శాశ్వతంగా నిలిచిపోతుంది. ఆయనకు రాజకీయాలు అధికారాన్ని అనుభవించడానికి కాదు, దేశాన్ని బలపరచడానికి, భారతీయ సంస్కృతిని కాపాడడానికి, జాతీయ సమైక్యతను నిలబెట్టడానికి ఒక సాధనంగా కనిపించాయి.

డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీ 1901 జూలై 6న కలకత్తాలో ఒక విద్యావంతుల కుటుంబంలో జన్మించారు. తండ్రి "బెంగాల్ టైగర్"గా ప్రసిద్ధి పొందిన కలకత్తా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆశుతోష్ ముఖర్జీ. తల్లి జోగమాయా దేవి. కలకత్తాలోని ప్రముఖ విద్యాసంస్థల్లో ప్రాథమిక, ఉన్నత విద్యను పూర్తి చేసిన ఆయన, అనంతరం కలకత్తా విశ్వవిద్యాలయంలో ఆంగ్ల సాహిత్యంలో పట్టభద్రుడయ్యారు. అనంతరం న్యాయశాస్త్రంలో పట్టా పొంది న్యాయవాద వృత్తిలో ప్రవేశించారు. ఉన్నత విద్య కోసం ఆయన ఇంగ్లండ్ వెళ్లి న్యాయశాస్త్రంలో శిక్షణ పొంది బారిస్టర్‌గా అర్హత సాధించారు. కేవలం 33 సంవత్సరాల వయస్సు లోనే కలకత్తా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్‌గా బాధ్యతలు చేపట్టారు.

1947 ఆగస్టు 15న దేశం స్వాతంత్ర్యం పొందిన అనంతరం పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ నేతృత్వంలో ఏర్పడిన కేంద్ర మంత్రివర్గంలో హిందూ మహాసభ ప్రతినిధిగా శ్యామ ప్రసాద్ ముఖర్జీ పరిశ్రమలు, పౌర సరఫరాల మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. కొంతకాలం పాటు ప్రభుత్వంలో మంత్రిగా పని చేసిన శ్యామ ప్రసాద్ ముఖర్జీ, క్రమంగా జవహర్‌లాల్ నెహ్రూ దేశ సమగ్రతకు వ్యతిరేకంగా తీసుకుంటున్న విధానాలపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ముఖ్యంగా నెహ్రూ హిందుత్వం పట్ల వ్యతిరేకత, జమ్మూ-కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పిస్తూ దొంగదారిలో ఆర్టికల్ 370ని రాజ్యాంగంలో చొప్పించడంపై ఆయనకు తీవ్రమైన విభేదాలు ఏర్పడ్డాయి. దేశం అంతా ఒకటే అయినప్పుడు ఒక రాష్ట్రానికి ప్రత్యేక రాజ్యాంగం, ప్రత్యేక జెండా, ప్రత్యేక నిబంధనలు ఉండటం భారత సమైక్యతకు భంగం కలిగిస్తుందని ఆయన భావించారు.

ఆయన దృష్టిలో బెంగాల్ రాజకీయంగా మాత్ర మే కాదు, దేశ భద్రత పరంగా కూడా అత్యంత కీలకమైన రాష్ట్రం. సరిహద్దు భద్రత, అక్రమ చొరబాట్లు, జనాభా సమతుల్యత, జాతీయ సమై క్యత వంటి అంశాలపై ఆయన పలుమార్లు హెచ్చరికలు చేశారు. అదే సమయంలో తూర్పు పాకిస్థాన్ (నేటి బంగ్లాదేశ్)లో హిందువులపై జరుగుతున్న దాడులు, వారి భద్రతపై కేంద్ర ప్రభుత్వం అవలంబించిన విధానంపై కూడా ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ అంశాలన్నింటి నేపథ్యంలో తన పదవి కంటే దేశ ప్రయోజనాలే ముఖ్యమని భావించిన శ్యామ ప్రసాద్ ముఖర్జీ అధికారాన్ని వదులుకోవడం వ్యక్తిగతంగా తనకు నష్టం అయినా, దేశ ప్రయో జనం ముందు తన పదవికి విలువ లేదనే ఆలో చనతో 1950లో కేంద్ర మంత్రివర్గానికి రాజీనా మా చేసి ప్రజా ఉద్యమ మార్గాన్ని ఎంచుకున్నా రు. అది ఆయనలోని మహోన్నత వ్యక్తిత్వానికి నిదర్శనం.

రాజీనామా తరువాత దేశవ్యాప్తంగా "ఒకే దేశం లో రెండు రాజ్యాంగాలు, రెండు జెండాలు, రెం డు ప్రధానులు ఉండరాదు" అనే ఆయన నినా దం కేవలం రాజకీయ నినాదం మాత్రమే కాదు. భారత సమైక్యతపై ఆయనకు ఉన్న అచంచల విశ్వాసానికి ప్రతీక. దేశం భౌగోళికంగా మాత్ర మే కాదు, భావజాలపరంగా కూడా ఏకంగా ఉ ండాలని ఆయన విశ్వసించారు. ప్రాంతాలు వేరైనా, భాషలు వేరైనా, సంప్రదాయాలు వేరైనా, భారతీయత ఒక్కటే హిందుత్వమే మన అందరినీ కలిపే బంధమని ఆయన ప్రకటించారు.

జాతీయవాద భావజాలాన్ని రాజకీయంగా సంఘ టితం చేయాల్సిన అవసరాన్ని ఆయన గుర్తించి, భారతదేశం కేవలం భౌగోళిక సరిహద్దులతో ఏర్పడిన దేశంకాదని, వేల సంవత్సరాల సాంస్కృ తిక వారసత్వంతో నిర్మితమైన నాగరికత అని ఆయన విశ్వసించారు.

ఈ భావజాలానికి రాజకీయ వేదికగా 1951లో భారతీయ జనసంఘ్‌ను స్థాపించారు. భారతీయ జనసంఘ్ స్థాపనతో భారత రాజకీయాల్లో ఒక కొత్త అధ్యాయం ప్రారంభమైంది. దేశభక్తి, జాతీ య సమైక్యత, సాంస్కృతిక జాతీయవాదం, స్వదే శీ ఆర్థిక దృక్పథం వంటి అంశాలను ప్రధాన సిద్ధాంతాలుగా ఆ పార్టీ ప్రకటించింది. అప్పటి రాజకీయ వాతావరణంలో ఈ భావజాలం పెద్ద గా ఆదరణ పొందకపోయినా, శ్యామ ప్రసాద్ ముఖర్జీ తన సిద్ధాంతాలపై విశ్వాసం కోల్పోలేదు. ఆ కాలంలో కాంగ్రెస్ పార్టీ అత్యంత బలమైన రాజకీయ శక్తిగా ఉంది. జనసంఘ్ వంటి కొత్త పార్టీకి పెద్దగా అవకాశాలు లేవని అనేక మంది భావించారు. అయినప్పటికీ, దేశంలో బలమైన జాతీయవాద ప్రత్యామ్నాయం తప్పనిసరిగా ఎదుగుతుందని శ్యామ ప్రసాద్ ముఖర్జీ విశ్వసించారు.

జనసంఘ్ ఆవిర్భావాన్ని విమర్శిస్తూ, ఎదుగుద లను అప్పటి కాంగ్రెస్ నాయకత్వం అనేక వ్యాఖ్య లు చేసింది. ముఖ్యంగా అప్పటి ప్రధాని నెహ్రూ "దేశంలో జనసంఘ్ ని అనగదొక్కుతాను" అని అసహనాన్ని ప్రకటించినప్పటికీ, వ్యక్తిగత విమర్శ లకు స్పందించకుండా శ్యామ ప్రసాద్ ముఖర్జీ తన రాజకీయ పోరాటాన్ని కొనసాగించారు. తనకు వ్యతిరేకంగా ఎన్ని విమర్శలు వచ్చినా, దేశ సమైక్యత, భారతీయ సంస్కృతి, జాతీయ భద్రత వంటి అంశాలపై రాజీ పడకూడదనే దృఢ సంకల్పంతో ముందుకు సాగారు. "కాశ్మీర్ భారతదేశానికి అంతర్భాగం" అనే సందేశాన్ని ప్రజల్లో బలంగా నాటేందుకు ఆయన అహర్ని శలు కృషి చేశారు.

1953లో కాశ్మీర్ ప్రవేశానికి అనుమతి పత్రం (Permit) తీసుకోవాలని నెహ్రూ ప్రభుత్వం నిబంధన విధించింది. భారతదేశ పౌరుడిగా భారతదేశంలోని ఏ ప్రాంతానికైనా వెళ్లడానికి తనకు అనుమతి అవసరం లేదని డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీ ప్రకటించారు. ఆ నమ్మకంతోనే ఆయన అనుమతి పత్రం లేకుండా జమ్మూ-కాశ్మీర్‌లో ప్రవేశించారు. ఆ వెంటనే ఆయనను అరెస్టు చేసి శ్రీనగర్‌లో నిర్బంధించారు. నిర్బంధంలో ఉన్న సమయంలో ఆయన ఆరో గ్యం క్షీణించింది. 1953 జూన్ 23న, తన 52వ జన్మదినానికి కొద్ది రోజుల ముందే అను మానాస్పద స్థితిలో శ్రీనగర్‌లో ఆయన మరణిం చారు. తల్లి జోగమాయా దేవి, కుటుంబ సభ్యు లు, అనుచరులు, పలు రాజకీయ నాయకులు కూడా డా. ముఖర్జీ మరణంపై సమగ్ర స్వతంత్ర విచారణ జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆయన మరణంపై అప్పటి నుంచి ఇప్పటికీ అనేక ప్రశ్నలు సమాధానం లేకుండానే మిగిలిపోయాయి.

1953 జూన్ 23న డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీ భౌతికంగా ఈ లోకాన్ని విడిచిపోయినా, ఆయన ప్రతిపాదించిన జాతీయవాద భావజాలం అంత రించిపోలేదు. ఒక నాయకుడిని కోల్పోయిన బాధ దేశభక్తులలో ఉన్నప్పటికీ, ఆయన చూపిన మార్గాన్ని కొనసాగించాలనే సంకల్పం మరింత బలపడింది. వ్యక్తి కన్నా సిద్ధాంతం గొప్పదని, పదవి కన్నా దేశం గొప్పదని ఆయన జీవితమే భారతీయ జనసంఘ్ కార్యకర్తలకు శాశ్వత సందేశంగా నిలిచింది.

డా. ముఖర్జీ స్థాపించిన భారతీయ జనసంఘ్ ప్రారంభంలో పరిమిత రాజకీయ శక్తిగానే కని పించింది. కానీ దాని పునాదిలో ఉన్న జాతీయ వాదం, సాంస్కృతిక చైతన్యం, అఖండ భారత భావన, స్వదేశీ ఆర్థిక దృక్పథం వంటి అంశాలు క్రమంగా ప్రజల్లో ఆదరణ పొందసాగాయి. ఆయన తరువాత పండిట్ దీనదయాళ్ ఉపాధ్యా య, అటల్ బిహారీ వాజ్‌పేయి, లాల్‌కృష్ణ అద్వా నీ వంటి నాయకులు ఆ భావజాలాన్ని దేశమం తటా విస్తరించారు. డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఒకసారి "ఈ దేశ భవిష్యత్తు భారతీయ సంస్కృతి ని ఆధారంగా చేసుకున్న జాతీయ చైతన్యంపైనే ఆధారపడి ఉంటుంది" అనే భావాన్ని పలుమార్లు వ్యక్తంచేశారు. రాజకీయ అధికారం మారవచ్చు, ప్రభుత్వాలు రావచ్చు, వెళ్లిపోవచ్చు; కానీ దేశ ఆత్మ అయిన భారతీయతను కాపాడే రాజకీయ శక్తి అవసరమని ఆయన విశ్వసించారు.

1977లో అత్యవసర పరిస్థితి అనంతరం జనసంఘ్ ఇతర పార్టీలతో కలిసి జనతా పార్టీలో విలీనమైంది. అయితే భావజాల భేదాల

# శ్యామా ప్రసాద్ ముఖర్జీకి నితిన్ నబిన్ నివాళి




భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు శ్రీ నితిన్ నబిన్ న్యూఢిల్లీలోని బీజేపీ కేంద్ర కార్యాలయంలో డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ 'బలిదాన్ దివస్' సందర్భంగా ఆయనకు ఘన నివాళులర్పించారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో ఆర్టికల్ 370 రద్దు చేయడం అనేది శ్యామా ప్రసాద్ ముఖర్జీ కలలను సాకారం చేయడంలో ఒక ప్రధాన అడుగు అని ఆయన పేర్కొన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో బీజేపీ జాతీయతా భావజాలాన్ని ముందుకు తీసుకెళ్తూ, డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను నెరవేరుస్తోందని ఆయన స్పష్టం చేశారు. ఈ చారిత్రాత్మక కార్యక్రమంలో పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు, రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి శ్రీమతి వసుంధర రాజే సింధియా, జాతీయ నిర్వాహకులు శ్రీ నాగేంద్ర నాథ్ త్రిపాఠి, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి (సంస్థాగత) శ్రీ బి.ఎల్. సంతోష్, జాతీయ ప్రధాన కార్యదర్శులు శ్రీ అరుణ్ సింగ్, శ్రీ దుష్యంత్ గౌతమ్, లోక్‌సభ ఎంపీ, పార్టీ జాతీయ మీడియా అధిపతి శ్రీ అనిల్ బలూనీ సహా పలువురు సీనియర్ నేతలు పాల్గొన్నారు.

డాక్టర్ ముఖర్జీ గారి 73వ బలిదాన్ దివస్ సందర్భంగా తాము ఆయనకు పుష్పాంజలి ఘటిస్తున్నట్లు శ్రీ నబిన్ తెలిపారు. ఆయన నిబద్ధత కలిగిన గొప్ప జాతీయవాది, అద్భుతమైన ఆలోచనాపరుడు, దేశపు మొట్టమొదటి పరిశ్రమల మంత్రి అని కొనియాడారు. ఆయన ఊహించిన కలలు, దేశం కోసం ఆయన చేసిన ప్రాణత్యాగాల ఆశయాలు నేడు నిజమైన అర్థంలో సాకారమవుతున్నాయని చెప్పారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో కాశ్మీర్ నుండి ఆర్టికల్ 370ని రద్దు చేయడం డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీకి అందించిన నిజమైన నివాళి అని పేర్కొన్నారు.

పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన తీరును ప్రస్తావిస్తూ, పశ్చిమ బెంగాల్, అస్సాం, పంజాబ్ వంటి సరిహద్దు ప్రాంతాల రక్షణ కోసం, అక్కడి జనాభా సమతుల్యతను కాపాడటం కోసం డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ చేసిన పోరాటం, త్యాగం నేటికీ ఎంతగానో సందర్భోచితమని బీజేపీ జాతీయ అధ్యక్షుడు పేర్కొన్నారు. డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జన్మస్థలమైన పశ్చిమ బెంగాల్ నేడు బీజేపీ కమలం వైపు దృఢంగా నిలిచిందని చెప్పారు.

1951లో డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జాతీయతా భావజాలానికి నాయకత్వం వహించా లనే దార్శనికతతో, సంకల్పంతో జనసంఘ్‌ను స్థాపించారని శ్రీ నబిన్ గుర్తుచేశారు. నేడు 14 కోట్లకు పైగా ఉన్న బీజేపీ కార్యకర్తలు గౌరవ నీయులైన ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ నాయక త్వంలో అదే జాతీయ వాద ఆలోచనతో భారత దేశాన్ని ముందుకు తీసుకెళ్లడంలో నిమగ్నమై ఉన్నారని చెప్పారు. డాక్టర్ ముఖర్జీ భారతదేశం గురించి కన్న కలలను నేడు ప్రధాని మోదీ సాకారం చేస్తున్నారని, ఆయన ఆశయాలను నెరవేర్చడంలో బీజేపీ కార్యకర్తలు, ప్రధాని మోదీ చేస్తున్న కృషి ఆయనకు లభించే నిజమైన నివాళి అని బీజేపీ జాతీయ అధ్యక్షుడు పేర్కొన్నారు.







# శ్యామాప్రసాద్ ముఖర్జీ జీవితం స్ఫూర్తిదాయకం : మోడీ

డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఆయనకు నివాళులు అర్పించారు. దేశ నిర్మాణానికి డాక్టర్ ముఖర్జీ అందించిన అపార సేవలను ప్రధాని స్మరించుకున్నారు. డాక్టర్ ముఖర్జీ గొప్ప దేశభక్తుడు, పండితుడు, భారత్ అభివృద్ధికి జీవితాన్ని అంకితం చేసిన రాజనీతిజ్ఞుడు అని ప్రధానమంత్రి ప్రశంసించారు. డాక్టర్ ముఖర్జీ చాటిన తిరుగులేని దృఢవిశ్వాసం, ప్రజాజీవితం పట్ల కనబరిచిన ధైర్య సాహసాలు, దేశ హితం పట్ల ఆయన చాటిన నిబద్ధత తరాల తరబడి స్ఫూర్తిని అందిస్తుంటాయని శ్రీ మోదీ అన్నారు. దేశ ప్రజలు డాక్టర్ ముఖర్జీ త్యాగాన్ని ఎప్పటికీ గుర్తుపెట్టుకుంటారని ప్రధాని అన్నారు. డాక్టర్ ముఖర్జీకి గౌరవపూర్వక నివాళులను ప్రధానమంత్రి అర్పిస్తూ దేశానికి, సమాజానికి నిస్వార్థంగా సేవ చేయడానికే డాక్టర్ ముఖర్జీ యావజ్జీవితాన్నీ అంకితం చేశారన్నారు. ఆయన ఆలోచనలు, ఆదర్శాలు మాతృభూమికి సేవ చేయడానికి దేశంలో ప్రతిఒక్క తరానికీ స్ఫూర్తిని అందిస్తున్నాయని శ్రీ మోదీ అన్నారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి "న కర్మణా న ప్రజయా ధనేన త్యాగేనైకే అమృతత్వమానశుః పరేణ నాకం నిహితం గుహాయాం విభ్రాజతే యద్యతయో విశన్తి" అన్న ఓ సంస్కృత సుభాషితాన్ని ప్రజలతో పంచుకున్నారు. పనులు, సంపద, లేదా వంశ పరంపర.. ఇవేవీ శాశ్వతత్వాన్ని సాధించి పెట్ట లేవు. త్యాగం, ఉత్తమ ఆదర్శాల పట్ల పూర్తి అంకితభావాన్ని కలిగి ఉండడం ద్వారానే అమృతత్వాన్ని సాధించగలం. దేశం కోసం, సమాజం కోసం, సత్యం కోసం స్వప్రయోజనాలను కాదనుకొనే మహానుభావులు కాలం గీచిన గీతను కూడా దాటి జన హృదయంలో కొలువై ఉంటారని ఈ సుభాషితం మనకు చెబుతోంది.

సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఒక సందేశాన్ని ప్రధానమంత్రి పొందుపరుస్తూ:

"డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన దినోత్సవం సందర్భంగా ఆయనకు నివాళులు అర్పిస్తున్నాను. డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ గొప్ప దేశ భక్తుడు, పండితుడు, భారత్ ప్రగతికి జీవితాన్ని అంకితం చేసిన రాజనీతిజ్ఞుడు. ఆయన చాటిన తిరుగులేని దృఢవిశ్వాసం, ప్రజాజీవితం పట్ల కనబరిచిన ధైర్య సాహసాలు, దేశ హితం విషయంలో చాటిన నిబద్ధత తరాల తరబడి స్ఫూర్తిదాయకాలు. దేశ ప్రజలు డాక్టర్ ముఖర్జీ త్యాగాన్ని ఎప్పటికీ స్మరించుకుంటారు. ఆయన మనసులో నిలుపుకొని, తుది శ్వాస వరకూ విడనాడని విలువల అడుగుజాడలను అనుసరిస్తూ దృఢమైన, అభివృద్ధి చెందిన భారత్‌ను ఆవిష్కరించాలన్న నిబద్ధతను మేం పునరుద్ఘాటిస్తున్నాం.

"నిస్వార్థ భావంతో దేశసేవలో, సమాజ సేవలో జీవన పర్యంతం అంకితభావాన్ని చాటుకున్న దేశ మహా మనీషి డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ గారికి ఆయన బలిదాన దినోత్సవం సందర్భంగా ఆదరపూర్వక శ్రద్ధాంజలి సమర్పిస్తున్నాను. ఆయన లోతైన ఆలోచనలూ, ఆదర్శాలూ మాతృభూమికి సేవ చేయాలన్న స్ఫూర్తిని దేశంలో ప్రతి తరానికీ అందిస్తూనే ఉంటాయి.

## బెంగాల్ లో బిజెపి గెలుపు

కారణంగా 1980లో భారతీయ జనతా పార్టీ ఏర్పడింది. ఆ పార్టీ తన సిద్ధాంత మూలాలను భారతీయ జనసంఘ్ నుంచే స్వీకరించింది. అందువల్ల డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీని భారతీయ జనతా పార్టీ తన భావజాల పితామహుడిగా గౌరవిస్తుంది. ప్రారంభ సంవత్సరాల్లో బీజేపీకి పెద్దగా రాజకీయ విజయాలు లభించలేదు. అయినప్పటికీ, కార్యకర్తలు సిద్ధాంతాన్ని వదలకుండా ప్రజల్లో పనిచేశారు. గ్రామస్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేశారు. "అధికారం కోసం కాదు -- దేశం కోసం" అనే భావనతో పార్టీ విస్తరణ కొనసాగింది. 1998లో అటల్ బిహారీ వాజ్‌పేయి నాయకత్వంలో తొలిసారిగా బీజేపీ కేంద్రంలో స్థిరమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. జాతీయ రహదారుల నిర్మాణం, పోఖ్రాన్ అణు పరీక్షలు, మౌలిక వసతుల అభివృద్ధి వంటి చర్యలతో భారతదేశాన్ని కొత్త దిశలో నడిపించే ప్రయత్నం చేసింది. 2014లో నరేంద్ర మోదీ నాయకత్వంలో బీజేపీకి సంపూర్ణ మెజారిటీ లభించింది. అనంతరం 2019 లో మరింత భారీ ప్రజామద్దతుతో రెండోసారి అధికారంలోకి వచ్చింది.

# క్రీడలలో యువత సృష్టిస్తున్న కొత్త చరిత్ర

### 2026 వ సంవత్సరం జూన్ 28 వ తేదీ న జరిగిన 'మన్ కీ బాత్' (మనసు లో మాట) కార్యక్రమం యొక్క 135 వ భాగంలో ప్రధాన మంత్రి ప్రసంగం




జూన్ నెలలో కూడా దేశం కొన్ని మైలురాళ్లను సాధించింది. అవి ప్రతి పౌరుడికి గర్వకారణాలు. ఈ విజయాలు దేశ భద్రత, స్వావలంబనకు సంబంధించినవి.

ఇటీవల కోల్‌కతాలో జరిగిన నావికాదళ కార్యక్రమంలో ఐఎన్ఎస్ దూనాగిరి, ఐఎన్ఎస్ సంశోధక్, ఐఎన్ఎస్ అగ్రయ్ నౌకలను భారత నావికాదళంలోకి చేర్చడం జరిగింది. ఈ నౌకల రూపకల్పన నుండి తయారీ వరకు ప్రతి ఘట్టం పూర్తిగా స్వదేశీ సాంకేతికతతోనే సాగడం విశేషం.

వైమానిక రంగంలోనూ దేశం ఒక మైలురాయిని అధిగమించింది. స్వదేశీ తయారీ రవాణా విమానం సి-295 తన తొలి ప్రయాణాన్ని విజయవంతంగా పూర్తి చేసుకుంది. ఇటువంటి 40 విమానాలను భారతదేశంలోనే తయారు చేస్తుండడం వల్ల ఎంఎస్ఎంఈ, ఏరోస్పేస్ రంగాలకు సరికొత్త ఊతం లభిస్తోంది. ఇది పెద్దఎత్తున ఉపాధి అవకాశాలను పెంచుతూ ఆత్మనిర్భర భారత్ సంకల్పాన్ని బలోపేతం చేస్తోంది. అదేవిధంగా డి.ఆర్.డి.ఓ. స్వదేశీ 'లాంగ్ రేంజ్ ల్యాండ్ అటాక్ క్రూయిజ్ మిస్సైల్'ను విజయవంతంగా పరీక్షించింది. ఈ ప్రయోగాలు సముద్రం నుండి ఆకాశం వరకు భారతదేశాన్ని మరింత సురక్షితమైన దేశంగా మారు స్తున్నాయి.

## అంతర్జాతీయ యోగా దినోత్సవం - క్రీడా రికార్డులు

భారతదేశ సాంస్కృతిక వారసత్వమైన 'అంతర్జాతీయ యోగా దినోత్సవం' ఈసారి ప్రపంచ వ్యాప్తంగా 2500కు పైగా ప్రదేశాలలో వైభవంగా జరిగింది. దేశవ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలు ఈ ఉత్సవాల్లో భాగస్వాములయ్యారు. అహ్మదాబాద్‌లో జరిగిన 'ప్రపంచ యోగాసన ఛాంపియన్ షిప్'లో భారతదేశం 102 స్వర్ణ పతకాలతో కలిపి మొత్తం 114 పతకాలను సాధించి, పతకాల పట్టికలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. ఈ విజయం సాధించిన క్రీడాకారులందరూ దేశ కీర్తిని అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టారు.

## సంక్షోభ సమయాల్లో సామాజిక బాధ్యత

పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ వాతావరణం నేపథ్యంలో దేశ ఆర్థిక వ్యవస్థను, వనరులను కాపాడుకోవడానికి ప్రజలు చూపిన చొరవ అసాధారణమైనది. వీలైనంత వరకు బంగారం కొనడం తగ్గించాలనే విజ్ఞప్తికి దేశవ్యాప్తంగా సాకూల స్పందన వచ్చింది. ఎన్నో కుటుంబాలు పెళ్లిళ్లలో కొత్త బంగారం కొనకుండా, పాత నగలనే పునర్వినియోగం చేస్తున్నాయి. విదేశీ విహారయాత్రలను వాయిదా వేసుకుని ఆ వివరాలను సామాజిక మాధ్యమాల్లో పంచుకుంటున్నారు.

ఇంధన పొదుపుకోసం ప్రజలు కార్ పూలింగ్ పద్ధతిని పాటిస్తూ, బస్సులు, మెట్రోలను ఆశ్రయిస్తున్నారు. వ్యవసాయ రంగంలోనూ మార్పులు వస్తున్నాయి. రైతులు రసాయన రహిత సాగు వైపు మొగ్గు చూపుతూ, సహజ ఎరువుల వినియోగాన్ని పెంచుతున్నారు. ఈ రకమైన ప్రజా భాగస్వామ్య శక్తి అంతర్జాతీయ సంక్షోభాలను కలిసికట్టుగా ఎదుర్కోవడానికి దేశానికి కొండంత అండగా నిలుస్తోంది.

## సామాజిక భద్రత - ప్రభుత్వ బీమా పథకాలు

మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా బహదూర్‌పురా గ్రామానికి చెందిన పేరకర్ కుటుంబం తమ ఇంట్లో జరిగిన వివాహ వేడుకను పురస్కరించుకుని సమాజ హితం కోసం ఒక అద్భుతమైన నిర్ణయం తీసుకుంది. గ్రామంలోని సుమారు మూడున్నర వేల మందికి తలా ఒక లక్ష రూపాయల ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించింది. ప్రమాదాల బారిన పడి ఆర్థికంగా కుదేలయ్యే కుటుంబాలకు ఇటువంటి చొరవలు ఎంతో ఆసరాగా నిలుస్తాయి.

ఈ క్రమంలోనే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సామాజిక భద్రతా పథకాలు దేశవ్యాప్తంగా కోట్లాది కుటుంబాలకు రక్షణ కవచంగా నిలుస్తున్నాయి. ప్రధాన మంత్రి సురక్షా బీమా యోజన కేవలం 20 రూపాయల వార్షిక ప్రీమియంతో 2 లక్షల రూపాయల ప్రమాద బీమా లభిస్తుంది. ఈ పథకంలో ఇప్పటివరకు 58 కోట్లకు పైగా ప్రజలు చేరగా, అందులో 28 కోట్ల మంది మహిళలు ఉన్నారు. లబ్ధి పొందిన కుటుంబాలు 3,700 కోట్ల రూపాయలకు పైగా క్లెయిమ్ సహాయాన్ని పొందాయి.

ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన : సంవత్సరానికి కేవలం 436 రూపాయల (రోజుకు సుమారు ఒకటిన్నర రూపాయి) ప్రీమియంతో 2 లక్షల రూపాయల జీవిత బీమా లభిస్తుంది. ఇప్పటివరకు 27 కోట్ల మందికి పైగా

ఇందులో నమోదు చేసుకోగా, దాదాపు 11 లక్షల కుటుంబాలు 22,000 కోట్ల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందుకున్నాయి. ఇవి కేవలం గణాంకాలు కావు, ఎన్నో కుటుంబాల జీవితాలను నిలబెట్టిన నిజమైన ఆసరా.

**మూఢనమ్మకాలపై విజయం**

మానవ సమాజంలో తరతరాలుగా పాతుకుపోయిన మూఢనమ్మకాలు భయాన్ని సృష్టించి, తార్కిక ఆలోచనను దెబ్బతీస్తాయి. అస్సాంలో ప్రకృతిని శుభ్రపరిచే అరుదైన 'హర్గిలా' పక్షిని ఒకప్పుడు అశుభంగా భావించి వేధించేవారు. జీవశాస్త్రవేత్త పూర్ణిమా దేవి బర్మన్ ఈ అపోహలను తొలగించడానికి నడుం బిగించారు. ఆమె గ్రామీణ మహిళలకు శాస్త్రీయంగా అవగాహన కల్పించడంతో ఒక గొప్ప సామాజిక ఉద్యమం మొదలైంది. ఈనాడు వేలాది మంది మహిళలతో ఏర్పాటైన "హర్గిలా సైన్యం" ఆ పక్షులను సంరక్షిస్తూ, మూఢనమ్మకాలపై విజయం సాధించి సమాజంలో ఆదర్శంగా నిలిచింది. సరైన సమాచారం వ్యాప్తి చెందినప్పుడు తరతరాల ఆలోచనా విధానం కూడా మారుతుందని వీరు నిరూపించారు.

నేడు దేశంలో క్రీడలను వృత్తిగా ఎంచుకునే యువత సంఖ్య వేగంగా పెరుగుతోంది. నాగాలాండ్‌లో క్రీడల అభివృద్ధి కోసం రెండు ఆసక్తికరమైన లీగ్‌లు నడుస్తున్నాయి:

నాగాలాండ్ బేబీ లీగ్: 5 నుండి 12 సంవత్సరాల వయసున్న చిన్నారుల్లో ఫుట్‌బాల్ ప్రతిభను ప్రోత్సహించడానికి ఈ లీగ్ ప్రారంభమైంది. గత మూడేళ్లుగా ఇది పిల్లల్లో ఎంతో సానుకూల మార్పును తెచ్చింది.

నాగాలాండ్ ఉమెన్ ఫుట్సల్ లీగ్: ఐదుగురు ఆటగాళ్లతో చిన్న మైదానంలో ఆడే ఇండోర్ ఫుట్‌బాల్ (ఫుట్సల్) ద్వారా బాలికలు తమ త్వరిత నిర్ణయాధికారాన్ని, సాంకేతిక నైపుణ్యాలను ప్రదర్శిస్తూ రాణిస్తున్నారు.

**నూతన సాంకేతికతల సమ్మేళనం**

నూతన సాంకేతిక యుగంలో మన మూలాలను కాపాడుకుంటూ ముందుకు సాగడానికి నలంద విశ్వవిద్యాలయం ఒకచక్కని మార్గాన్ని చూపింది.



తన స్నాతకోత్సవంలో భాగంగా నలంద విశ్వవిద్యాలయం ప్రాచీన 'శాస్త్రార్థ' సంప్రదాయాన్ని పునరుద్ధరించింది. తర్కం, వాస్తవాలతో కూడిన చర్చా విధానమే శాస్త్రార్థం. ఇది ఇతరుల అభిప్రాయాలను ఓపికగా వినడాన్ని నేర్పుతుంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులలో సగం మంది విదేశీయులు కావడం విశేషం.

అదేవిధంగా, ఢిల్లీలోని కేంద్రీయ సంస్కృత విశ్వవిద్యాలయం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్ విభాగాలలో బి.టెక్. కోర్సును ప్రారంభిస్తోంది. ఆధునిక సాంకేతికతను భారతీయ సంప్రదాయ జ్ఞానంతో అనుసంధానించడం ద్వారా, భారతీయ భాషల కోసం కొత్త ఏఐ సాధనాలను రూపొందించడానికి, ప్రాచీన తాళపత్ర గ్రంథాలను డిజిటలైజ్ చేయడానికి ఈ కోర్సు ఎంతో దోహదపడుతుంది.

**వికసిస్తున్న భారతీయ సంస్కృతి**

భారతీయ సంస్కృతి, ఆధ్యాత్మికత ప్రపంచవ్యాప్తంగా విస్తరిస్తున్నాయి. కరీబియన్ సముద్రంలోని 'డొమినికన్ రిపబ్లిక్' దేశంలో నివసించే భారతీయుల సంఖ్య వంద కంటే తక్కువగా ఉన్నప్పటికీ, అక్కడ స్పానిష్ మాట్లాడే స్థానికులు 'బ్రహ్మ కమల్ డొమినికానా' అనే బృందాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఎలాంటి అధికారిక శిక్షణ లేకుండా కేవలం ఆడియో రికార్డింగుల ద్వారా పురుష సూక్తం, శ్రీ సూక్తం, శ్రీ రుద్రం, దుర్గా సూక్తం, దేవీ మాహాత్మ్యం వంటి వేద మంత్రాలను అత్యంత స్పష్టమైన ఉచ్చారణతో జపిస్తూ భారతీయ వారసత్వాన్ని ప్రపంచానికి చాటుతున్నారు.

**పర్యావరణ పరిరక్షణ - వారసత్వ సంపద**

మేఘాలయలోని 'లివింగ్ బ్రిడ్జ్' (చెట్ల వేర్లతో నిర్మితమైన సజీవ వంతెనలు) ప్రకృతితో మానవుడి సహజీవనానికి అద్భుత నిదర్శనం. రబ్బరు చెట్ల వేర్లతో దశాబ్దాల పాటు ఓపికతో పెంచే ఈ వంతెనలు కాలక్రమేణా మరింత బలపడతాయి. వీటిని యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశాల జాబితాలో చేర్చడానికి భారతదేశం దరఖాస్తు చేసింది. స్థానిక ప్రజలు కమిటీలుగా ఏర్పడి 120కి పైగా ఇటువంటి వంతెనలను కాపాడుకుంటున్నారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత హైలీ వార్ గార్ గత 50 ఏళ్లుగా ఈ వంతెనల సంరక్షణకు జీవితాన్ని అంకితం చేశారు.

మరోవైపు మధ్యప్రదేశ్‌లోని రాజ్‌గఢ్ జిల్లా బ్యావరా గ్రామానికి చెందిన మహిళలు నగరం నలుమూలల నుండి ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి, వాటిని 'ఎకో-బ్రిక్స్'గా మారుస్తున్నారు. ఈ ఎకో-బ్రిక్స్‌ను బహిరంగ ప్రదేశాల సుందరీకరణకు ఉపయోగిస్తూ, ప్లాస్టిక్ కాలుష్యాన్ని తగ్గించడంలో అద్భుత పాత్ర పోషిస్తున్నారు.

**పర్యావరణ హిత పండుగలు –**

రాబోయే వినాయక చవితి ఉత్సవాల నేపథ్యంలో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలను పూర్తిగా నివారించి, స్థానిక కళాకారులు మట్టితో తయారు చేసిన విగ్రహాలనే కొనుగోలు చేయాలి. ఇది నదులను, చెరువులను కాలుష్యం నుండి రక్షించడమే కాకుండా, స్థానిక కుమ్మరులకు జీవనోపాధిని అందిస్తూ 'స్థానిక ఉత్పత్తులకు ప్రాధాన్యత' (వోకల్ ఫర్ లోకల్) అనే జాతీయ సంకల్పాన్ని బలోపేతం చేస్తుంది.

చివరగా, వర్షాకాలం ప్రారంభమైనందున నీటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. 'క్యాచ్ ద రెయిన్' (వర్షాన్ని పట్టుకోండి) ప్రచారంలో భాగంగా వర్షపు నీటి ప్రతి చుక్కను పొదుపు చేయాలి. మనసులో దృఢ సంకల్పం, సమాజ సహకారం ఉన్నప్పుడు ఎలాంటి పెద్ద మార్పునైనా తీసుకురావచ్చని ఈ ప్రయత్నాలు రుజువు చేస్తున్నాయి.

# చలపతిరావు జీవితం.. యువతకు స్ఫూర్తిదాయకం



## పి.వి. చలపతిరావు 92వ జయంతి - నాలుగో స్మారక ఉపన్యాస కార్యక్రమం

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, దివంగత నేత పి.వి. చలపతిరావు 92వ జయంతి సందర్భంగా నిర్వహించిన నాలుగో స్మారక ఉపన్యాస కార్యక్రమం విశాఖపట్నంలోని సాగరమాల ఆడిటోరియంలో ఘనంగా జరిగింది. భాజపా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పి.వి. చలపతిరావు తనయుడు పివిఎన్ మాధవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డా. బొమ్మరాజు సారంగిపాణి, ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి హాజరయ్యారు. ప్రజాప్రతినిధులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మేధావులు, కళాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, దివంగత పి.వి. చలపతిరావు విద్యా, సామాజిక, సాంస్కృతిక రంగాల్లో అందించిన విశిష్ట సేవలను స్మరించుకున్నారు. సమాజాభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి నేటి తరానికి ఆదర్శప్రాయమని, ఆయన జీవితం యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా శ్రీమాధవ్ మాట్లాడుతూ.. తన తండ్రి పి.వి. చలపతిరావే తనకు స్ఫూర్తిగా పేర్కొన్నారు. "పి.వి. చలపతిరావుకు వీర సావర్కర్తో ఉన్న సంబంధం ఏమిటని కొందరు ప్రశ్నించవచ్చునని.. వీర సావర్కర్ జాతీయవాద స్ఫూర్తిని, దేశభక్తిని ఆదర్శంగా తీసుకుని చలపతిరావు ప్రజా జీవితాన్ని కొనసాగించారు" అన్నారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ.. వీర సావర్కర్ వంటి విప్లవయో ధుల స్ఫూర్తితోనే పి.వి. చలపతిరావు ప్రజా జీవితంలో సేవ లందించారని కొనియాడారు. డా. బొమ్మరాజు సారంగిపాణి మాట్లాడుతూ, దివంగత పి.వి. చలపతిరావు చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో బీజేపీ శాసనసభాపక్ష నేత, ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, రాష్ట్ర సహసంఘటన ప్రధాన కార్యదర్శి మధుకర్‌జీ,



సత్యకుమార్ మాస్టారు, సంస్కార భారతి రాష్ట్ర అధ్యక్షుడు పివియన్ కృష్ణ విశాఖ, అనకాపల్లి జిల్లాల అధ్యక్షులు పరశురాంరాజు, ద్వారంపూడి పరమేశ్వరరావు, రాష్ట్ర కోశాధికారి ఎం.నాగేంద్ర, రాష్ట్ర కార్యదర్శి కె. సురేంద్ర మోహన్, సోషల్ మీడియా ఇన్చార్జ్ కేశవాకాంత్ తదితరులు పాల్గొన్నారు.




ఉపాధి హామీ పథకంలో
దేశంలోనే
ఆంధ్రప్రదేశ్ నంబర్ 1
గత 12 ఏళ్లలో సుమారు
₹90 వేల కోట్లు
ఉపాధి నిధుల వినియోగం
BANK
₹55 వేల కోట్లకుపైగా
శ్రామికుల ఖాతాల్లో
వేతనాల జమ
₹31 వేల కోట్లకుపైగా
మెటీరియల్ నిధులతో
గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన
నంబర్ 1
ఉపాధి హామీ ఉన్న
ప్రతి కుటుంబానికి
ఉపాధి భరోసా
apbjp.org | BJP4Andhra
ఉపాధి కల్పన... గ్రామాభివృద్ధికి పునాది

Declaration : Rc.(A11)A9/150-11/2023 RNI.NO.70770I1999.




Published and Printed by NOOKALA MADHUKAR on behalf of Bharateeya Janata Party and Printed at Kala Jyothi Process Pvt Ltd, Nidumukkula Village, Guntur -522016, Andhra Pradesh , A.P. Editor : VAMARAJU SREE SATYA MURTHY Phone: 0866-2441135, 9494949059. Email.kamalavani2017@gmail.com